Volume VI
No. 2

26th July, 1961
(Wednesday)
4th Seravan, 1883 S. E.

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

# OFFICIAL REPORT

**Part II—Proceedings other than Questions and Answers.**

---

## Contents.

Presentation of a petition to the Assembly re:

Report of the Public Service Commission for the year 1957-58. [57— ]

Adjournment Motion re:

Closure of Educational Institutions in the City — Disallowed. [58—93]

Papers laid on the Table of the House. [93—96]

Report of the Andhra Pradesh Public Service Commission for the period from 1st April, 1958 to 31st March, 1959.

Amendments to the Madras Public Service Commission Regulations, 1950.

(1) G. O. Ms. No. 457, General Administration (Services A) dated 12-4-1961.

(2) G. O. Ms. No. 461, General Administration (Services A) dated 13-4-1961.

(3) G. O. Ms. No. 462, General Administration (Services A) dated 13-4-1961.

(4) G. O. Ms. No 515, General Administration (Services A) dated 22-4-1961.

Draft Amendment to Rule 8-A of Schedule IV o the Madras District Municipalities Act, 1920.

Andhra Pradesh Ceiling on Agricultural Holdings Rules, 1961.

Motion re: Extension of time for the presentation of the Report of the Joint Select Committee on the Andhra Pradesh Tenancy Bill, 1960. [96—105]
— Adopted

Business of the House [105— ]

Motion on Address by the Governor 106—113]

Announcement re:

Calling off the strike by the Student's Union [114— ]

Motion on Address by the Governor [114—128]

Note :—at the commencement of the Speech denotes confirmation not received in time from the Members.

PRINTED BY B. V. R. BALREDDY & Co., SECUNDERABAD,
FOR THE DIRECTOR, GOVT. PRINTING PRESS, HYDERABAD-A.P.

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

*(Part II-Proceedings other than Questions and Answers)*

## OFFICIAL REPORT

---

Second day of the Twelfth Session of the Andhra Pradesh Legislative Assembly

---

### ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

*Wednesday, the 26th July, 1961.*

The House met at Half Past Eight of the Clock.

*(Mr. Speaker in the Chair)*

### *QUESTIONS AND ANSWERS*

(See Part I.)

### *PRESENTATION OF A PETITION TO THE ASSEMBLY.*

*re: Report of the Public Service Commission for the year 1957–58*

**Sri V. Ramachandra Rao (Asifnagar)*.: Sir, I beg to present a petition to the Assembly. The original report of the Public Service Commission pertaining to 1957-58 was not submitted to the Legislative Assembly as required under Clause 2, Article 323 of the Indian Constitution. A document to substantiate my statement is sent herewith which proves that substantial matter has been deleted from it.

*Mr. Speaker*: It will be sent to the Petitions Committee.

## *ADJOURNMENT MOTION.*

### *re: Closure of Educational Institutions in the City.*

*శ్రీ ఆర్. నారాయణరెడ్డి (భోన్‌గిరి) : అధ్యక్షా, ఈ ఎడ్‌జర్న్‌మెంట్ మోషన్‌పై కాలేజీ విద్యార్థుల తండ్రిగా నేను సంతకం పెట్టానని మనవి చేస్తున్నాను. నాకుకూడ ఇద్దరు కాలేజీ స్టూడెంట్స్ ఉన్నారు. ఈనాడు పిల్లలను కాలేజీ చదివించటం ఒక దుర్భరమైన పరిస్థితిగా పరిణమించింది. ఈనాడు ప్రజలయొక్క కాస్ట్ ఆఫ్ లివింగ్ పెరిగింది. దానికి తోడు యూనివర్సిటీ అథారిటీస్ ప్రతి సంవత్సరం కాలేజీస్టూడెంట్స్ ట్యూషన్ ఫీజు పెంచుతున్నారు. ప్రతి సంవత్సరం ట్యూషన్ ఫీజు పెంచటమే యూనివర్సిటీ అథారిటీస్ యొక్క విధానంగా అగుపడుతున్నది. నిన్ననే పేరెంట్స్ అందరికీ కాలేజి ప్రిన్సిపాల్‌గారు ఒక లెటర్ సర్క్యులేట్ చేశారు. నాకు కూడ ఒక లెటర్ వచ్చింది. వారు దాంట్లో బెదరించటం కూడ జరిగింది. ఆ లెటర్‌లో "Unless you give us an assurance that your ward would conduct himself properly, his name is liable to be struck off the rolls." అని వ్రాసి బెదరించటం జరిగింది. విద్యార్థులు సమ్మె చేయటం ఒక పెద్ద తప్పు అని మేము భావించటం లేదు. పేరెంట్స్‌యొక్క, ప్రజలయొక్క సానుభూతి లేకుండా విద్యార్థులు ఇంత పెద్ద సమ్మె చేస్తున్నారని నేను అనుకోవటం లేదు. యూనివర్సిటీ అథారిటీస్, ప్రభుత్వం, సెనేట్, సిండికేట్ విద్యార్థుల ఎడల సక్రమంగా ప్రవర్తించాలని మాత్రమే నేను మనవి చేస్తున్నాను. ప్రిన్సిపాల్ ఆ లెటర్‌లోనే మొత్తం పది నుండి 25 పర్సెంట్ వరకు మాత్రమే ఫీజు పెంచామని చెబుతున్నారు. అది యదార్థమైన విషయం కాదు. నూటికి 50 వంతుల వరకు ఫీజు పెంచటం జరిగింది. యల్. యల్. బి. స్టూడెంట్స్‌కు 1958లో 38 రూపాయలు ట్యూషన్ ఫీజు ఉండగా, 59 లో దానిని 45 రూపాయల వరకు పెంచారు. 1961లో దానిని 60 రూపాయల వరకు పెంచారు. ప్రతి రెండు సంవత్సరాలకు పది, పదిహేను రూపాయల చొప్పున ట్యూషన్ ఫీజు పెంచటమేనా యూనివర్సిటీయొక్క విధానమని అడుగుతున్నాను. 1958వ సంవత్సరమునుండీ యీ జీతాలు పెరుగుతూనే ఉన్నవి. అందుకే ఈనాడు విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. కాలేజి విద్య అందరికీ అందుబాటులో ఉండాలని, పేదవారు కూడ ఉన్నత విద్య చదువుకొనే అవకాశాలుండాలని పేదవారికి ఇబ్బందికరంగా చేయటం మంచిది కాదని, పేదవారికి ఉరికే కళాశాల చదువుకూడ చెప్పాలని, కొన్ని దేశాలలో ఆవిధంగా ఉన్నదని నిన్న సుందరయ్యగారు చెప్పారు. రోజురోజుకు కాస్ట్ ఆఫ్ లివింగ్ పెరిగిపోతున్న ఈ సందర్భంలో నాబోటివానికే ఇద్దరు పిల్లలను కాలేజీలో చదివించటం కష్టతరమై పోతున్నది. నెలకు 300, 400 రూపాయలు తెచ్చుకొనే సామాన్య పౌరుడు కూడ తన పిల్లలను కాలేజీలో చదివించుకొవలె నటువంటి పరిస్థితులు ఏర్పడుతున్నవి.

ఇక లోయర్ మిడిల్ క్లాస్, పేద ప్రజల బిడ్డలను కాలేజీ చదువులకు ఎలా పంపేపరిస్థితులుంటాయని అడుగుతున్నాను. ఇతర యూనివర్శిటీలలో ట్యూషన్ ఫీస్ ఎక్కువగా ఉన్నది గనుక, ఇక్కడ కూడ పెంచుతున్నామంటున్నారు. అది ఒక కారణంగా చెబుతున్నారు. ఇక్కడ ఉస్మానియా యూనివర్శిటీకి ఒక ప్రత్యేకమైన ట్రెడిషన్ ఏర్పాటు అయినది. మిగతా యూనివర్శిటీలలో కూడ ట్యూషన్ ఫీజు తగ్గించాలి గాని, అక్కడ ఉన్నదని చెప్పి, ఇక్కడ పెంచటం ఏమాత్రం సక్రమమైనది, న్యాయమైనది కాదని మనవి చేస్తున్నాను. ఆంధ్ర, తిరుపతి యూనివర్శిటీలలో ట్యూషన్ ఫీ అధికంగా ఉండటంవల్ల అక్కడి విద్యార్థుల తల్లిదండ్రులు ఎంత బాధపడుతున్నారో విద్యా మంత్రిగారు, ప్రభుత్వము అక్కడి వైస్ చాన్సలర్స్ పరిశీలిస్తే అర్థం అవుతుంది. ఈనాడు కాలేజీ ట్యూషన్ ఫీజు పెంచటంవల్ల కేవలం ధనవంతుల పిల్లలు మాత్రమే చదువుకొనే అవకాశం ఉంటుంది. బాగా మార్కులు వచ్చిన పేదవారి బిడ్డలు ఉన్నత చదువులు చదువుకోటానికి అవకాశం లేకుండా పోతుంది. ఈ ఫీజు పెంచటంవల్ల యూనివర్శిటీకి వచ్చే ఆదాయం కేవలం 80 వేల రూపాయలు మాత్రమే ఈ ఆదాయం కోసం, ట్యూషన్ ఫీజులు పెంచటం, విద్యార్థులలో ఆందోళన కలిగించటం, ఆ సమస్యను పరిశీలించి పెంచిన ట్యూషన్ ఫీజు తగ్గించటానికి బదులు, యూనివర్శిటీ ఇన్స్టిట్యూషన్స్ మూయటం ఏమాత్రం సక్రమమైన విధానం అనిపించుకోదు. దీనిని ఒక్క పెద్ద సమస్యగా తీసుకువచ్చి, యూనివర్శిటీ ఇన్స్టిట్యూషన్స్, ప్రభుత్వ స్కూల్స్ మూయటం ఎందుకో మాకు అర్థం కావటంలేదు.

"Unless you give us an assurance that your ward would conduct himself properly, his name is liable to be struck off the rolls."

ఆ 80 వేలో, లక్ష రూపాయలో సంవత్సరానికి పెంపుదల ఏదో విధంగా University expenditure లో తగ్గించుకొని అయినా మిగిలించుకోవచ్చు. లేకపోతే ప్రభుత్వం వారు grant గా యివ్వవచ్చు. అది పెద్ద సమస్యకాదు. 10 సంవత్సరాలు కావలసివస్తే తెలంగాణాకు surplus amounts ఉన్నాయి. రీజినల్ కమిటీకూడ అంగీకరిస్తుంది. 10 సంవత్సరాలదాకా 10 లక్షల రూపాయలు school fees క్రింద యిచ్చేయమనండి. రీజినల్ కమిటీ కూడ యిదివరకు అంగీకరించింది. 3 కోట్లు రూపాయలు ఉస్మానియా విశ్వ విద్యాలయానికి foundation grant గా యివ్వాలని యిదివరకే అంగీకరించింది. సంవత్సరానికి 80 వేలు, లక్ష రూపాయల కోసం మీ విద్యార్థుల నందరినీ కాలేజీనుంచి తీసిపారేస్తాం అని మమ్మల్ని బెదరించుతున్నారు. యిటువంటి విషమ పరిస్థితిని కల్పించటానికి బాధ్యత పూర్తిగా ప్రభుత్వంపైన University authorities పైన ఉన్నది. కనుకనే మేము adjournment motion యిచ్చాము. మీరు దానిని allow చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను మీరు

allow చేసినట్లయితే చర్చకు అవకాశం యిచ్చినట్లయితే యింకా చెప్పవలసిన విషయాలు ఉంటే అప్పుడు మనవి చేస్తాను.

*శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) : విద్యావిధానంలో రోజు రోజుకు సామాన్యులు చదువుకోడానికి అవధులు ఏర్పరస్తున్నారు. ఆ సందర్భంగా యిక్కడ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో fees పెంచాము అనిచెప్పారు. విద్యార్థులు వాళ్ళయొక్క protest తెలియజేస్తే పాఠశాలలు మొత్తం close చేశాము అన్నారు. నిన్న ఒకపిల్లవాడు బడికి వెళ్ళకపోతే అడిగారు. నీవు kindergarten school లో చదువుకుంటున్నావుగదా ఇక్కడ ఉన్నావే అంటే మమ్మల్ని వెళ్ళగొట్టేసి పోలీసులను చదువుకోమన్నారుటండీ. వాళ్ళు అక్కడ ఉన్నారు. అంతకన్న ఇంకేమి లేదు అని చెప్పాడు. అందువల్ల పోలీసులకు యిచ్చేటటువంటి పరిస్థితి వచ్చి....

మిస్టర్ స్పీకర్ : పిల్లల గార్డ్‌కోసం ప్రతి school దగ్గర పోలీసువారిని పెట్టారు.

శ్రీ ఆర్. నారాయణరెడ్డి : విద్యార్థులు ఏమైన దాడిచేస్తారేమోనని అసెంబ్లీ చుట్టూ పోలీసులు ఉన్నారు.

మిస్టర్ స్పీకర్ : మన దగ్గర ఉండవచ్చు, మన మీదకు ఎవరూ రావద్దు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : Kindergarten school వరకు అన్నిటినీ close చేయడం అనేది విద్యావిధానంలో చాల దురదృష్టకరమైన సంఘటన. యూనివర్శిటీకి డబ్బు తక్కువైనది fees ఎక్కువ చేశాము అని చెప్పారు. దానికి statement విశ్వవిద్యాలయంగాని, గవర్నమెంటుగాని యిచ్చినదానిలో scholarships వగైరా యిస్తున్నాం గనుక చదువుకోండి. అభ్యంతరం లేదు అని చెప్పారు. దానిలో ఒక ప్రధానమైన కీలకం ఉన్నది. ఏవరైతే మొహమాటస్థులుగాఉండి పలుకుబడి గలిగినవారు ఉంటారో వాళ్ళు scholarships సంపాదించుకోగలరు, వాళ్ళకు మాత్రమే concession ఉంటుంది. తక్కిన వాళ్ళంతా tax వేసినట్లుగా ఖచ్చితంగా కట్టి తీరవలసిందే. దీనివల్ల అందరికి equal distribution of justice జరగడం లేదు. concession పొందేవాళ్లు పలుకుబడి గలిగినవాళ్లు అయినారు. సామాన్యుడు మాత్రం విధిగా డబ్బు కట్టుకోవలసి వచ్చినది. ఎప్పుడైతే concession యివ్వడానికి ఆలోచిస్తున్నాం. Scholarships యిస్తున్నాం అన్నారో, అప్పుడే అందరికి scholarships యివ్వడం భారంఅయిందని ప్రభుత్వం ఒప్పుకున్నట్లు తెలిపోతున్నది, కొందరికి యిచ్చి కొందరికి యివ్వకపోవడంవల్ల లాభం లేదు. ఊళ్ళో చాల తీవ్రమైన పరిస్థితులు వచ్చినాయి. ఇన్ని పాఠశాలలు ఒక్కసారి మూసివేస్తే మనం సోషలిజానికి వెడు

తున్నామో Welfare State కు వెడుతున్నామో అర్థం కాదు 20 వేల మంది students బడిలోకి వెళ్ళకుండా ఊళ్ళో ఉండి ఏమి చేస్తారు.

మిస్టర్ స్పీకర్: Strike ప్రారంభమై ఎన్నాళ్ళయినది ?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: 15 రోజులైనది. Policeకు hand over చేసి దాదాపు 8 రోజులు 10 రోజులు అయిపోయింది. ఈ మాదిరిగా Police State కు తీసుకురావడం అనేది ప్రధానమైన సిద్ధాంతానికే వ్యతిరేకం. తమరు ఆలోచించి adjournment motion కు అవకాశం యివ్వాలని కోరుతున్నాను.

శ్రీ పి. రాజగోపాలనాయుడు (తవనంపల్లి) : కాంగ్రెసువారు సామ్య వాదాన్ని ఈవిధంగా extend చేస్తున్నారు. ఉన్నవాళ్ళ పిల్లలుమాత్రమే చదవాలి. లేనివాళ్ళు చదువుకోడానికి వీలులేకుండా చేయాలనేది క్రొత్త సామ్యవాదం. ఇలాంటి సామ్యవాదమే యితర రంగాలలో కూడ extend చేసేటట్లయితే దేశంలో..

మిస్టర్ స్పీకర్ : మీరు సామ్యవాదం అసలే వద్దు అంటారుగదా?

శ్రీ డి. కొండయ్య చౌదరి (కందుకూరు): ఇటువంటి సామ్యవాదం వద్దు అంటాము.

* శ్రీ పి. రాజగోపాలనాయుడు : యింత ఆదాయం రావాలని మన మంత్రిగారు రైల్వే మంత్రిగారితో పోటీ పడుతున్నారు. యూనివర్శిటీ వారికి మంత్రిగారు యిచ్చిన సలహా ఏమిటో పరిశీలన చేద్దాము. రెవెన్యూ హెచ్చించుకోవాలని చెప్పారుగాని ఖర్చులు తగ్గించుకోమని మాత్రం చెప్పలేదు.

* విద్యాశాఖమంత్రి (శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు) : తెలుసుకో కుండా చాల పొరపాటుగా మాట్లాడుతున్నారు. ప్రభుత్వం ఏమి చెప్పలేదు.

మిస్టర్ స్పీకర్ : అది యూనివర్శిటీ వారు చేసినది. మంచో చెడో శ్రీ ఎక్స్ప్రెస్‌గారు explain చేయాలి.

శ్రీ పి. రాజగోపాలనాయుడు : ఇప్పుడు చాల తీవ్రమైన పరిస్థితి ఏర్పడ్డది. ప్రైమరీ స్కూలులో చదువుకునే బిడ్డలనుకూడ "మీరు స్కూలుకు వచ్చినా మేము చేర్చుకోము" అనడం చాల విచారకరంగా ఉన్నది. Primary school లో ఉండే చిన్న బిడ్డలు ఈ ప్రభుత్వాన్ని అంతా ఏమి తలక్రిందులు చేస్తారో తెలియకుండా ఉన్నది. సమ్మె ప్రారంభమై 15 దినాలు అయింది. ఇప్పటికైనా దీనిని పరిష్కారం

చేయకపోవడం విచారకరం. ఈ వాయిదా తీర్మానాన్ని బలపరుస్తూ దీనిని admit చేయాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : Fees ఎక్కువ చేయడం అనేదంతా University Act లో ఉన్నది, అంతవరకు నిశ్చయమే. అయితే యిప్పుడు దానిమీద తగాదా తీసుకువచ్చారు. గవర్నమెంటు యొక్క సహాయం కోరాల్సి వచ్చినది. పోలీసులను పెట్టాల్సి వచ్చినది. గవర్నరుగారు ఖండన చేయాల్సి వచ్చినది. చిన్నపిల్లలంతా బజారులలో బైలుదేరారు. దీనికంతా మీరే కారకులు కనుక శ్రీ ఎక్బోటేగారూ మీరు ఏమైన చెప్పండి. Syndicate member ముఖ్యులు మీరు.

శ్రీ పి. సుందరయ్య (గన్నవరం) : అధ్యక్షా; adjournment motion allow చేసేదానికి ప్రభుత్వానికి ఏదైన objection ఉన్నదేమో చెప్పాలి. Adjournment motion allow చేసినతరువాత అందరుసభ్యులు పాల్గొంటారు. Adjournment motion అవసరం వచ్చిందని adjournment motion యిచ్చిన ముగ్గురిని మాట్లాడించటం సరైనదే. Adjournment motion allow చేయకూడదనేది ప్రభుత్వ బాధ్యతగాని Syndicate member యొక్క బాధ్యత కాదు. Allow చేసిన తరువాత చర్చలో పాల్గొనవచ్చు. Adjournment motion చర్చించే దానికి ప్రభుత్వానికి ఏమైన అభ్యంతరం ఉన్నదేమో ప్రభుత్వం చెప్పాలి. ఇది అందరికీ ఉపయోగకరమైనది కాబట్టి అభ్యంతరం ఉండకూడదు.

మిస్టర్ స్పీకర్ : ప్రభుత్వానికి ఆక్షేపణ లేకపోతే చిక్కులేదు. ఉన్నది అన్న తరువాత నేను ఇంకా వినాలి. వినకుండా నేను ఏమీ తీర్పుచెప్పలేను. ఇది university కి సంబంధించినది. Act లో university వారు చేయాలని ఉన్నది. ఇది వారు తెచ్చిపెట్టారు. తరువాత గవర్నమెంటుకు extend అయింది. శాసనసభకు వచ్చినది. అదంతా యింకా వినాల్సి ఉన్నది. గవర్నమెంటువారు adjournment motion ఒప్పుకుంటారా?

విద్య, మోటారు రవాణాశాఖలమంత్రి (శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు) : Adjournment motion కు ఒప్పుకోవడం లేదు.

*Mr. Speaker :* Hon. Sri Gopal Rao Ekbote may please explain the situation, because the University Syndicate of which he is a member has brought about all this agitation.

* *Sri Gopalrao Ekbote (High Court)*: Mr. Speaker, Sir. At the outset I must submit that I am speaking here as a M.L.A. and not claiming to represent the University.

*Mr. Speaker:* No, you have to speak on behalf of the Syndicate also. The Government has, on account of the Syndicate, become unpopular. Otherwise, why should they care? Because the Syndicate has done all this, you must explain and come to the rescue of the Government (Laughter). Government have come into trouble. I call upon you to talk as a Syndicate Member.

*Sri Gopalrao Ekbote*: I do not deny, Sir. Before I....

శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు : అధ్యక్షా, తమరు చెప్పినదానిలో అర్థం వుంది. ఏ పరిస్థితులలో వారావిధంగా చేయవలసివచ్చింది చెపితే విషయం అందరికీ అర్థం అవుతుంది.

మిస్టర్ స్పీకర్ : అవును.

శ్రీ యం. పళ్లంరాజు : వారు యీ హౌస్‌లో వుండగా, ఎం. ఎల్. ఎ. గా మాట్లాడవలయునుగాని, సిండికేట్ తరఫున, సిండికేట్ మెంబరుగా ఎలా మాట్లాడవచ్చును?

He cannot speak on behalf of the Syndicate in the House. వారు యిక్కడ సిండికేట్‌లో వున్నట్లుగా మాట్లాడడానికి వీలులేదు. This is not the Syndicate.

*Mr. Speaker :* Even then, he has to explain.

*Sri Gopalrao Ekbote*: Well, Sir, accidentally I happen to be on both sides. I will certainly explain.

**Sri K. Subba Rao (Hindupur-General) :* On a point of order, Sir. Can he speak here as a Syndicate member?

*Mr. Speaker*: He can speak. Unless I know the whole thing, how can I say whether the adjournment

motion is to be allowed or not? Therefore, as a Member of this House as well as the member of the University Syndicate, he can speak. దానికి సంబంధించి నాలెడ్జి వున్నవారు గనుక వారు చెబుతారు. Otherwise I shall allow the Adjournment Motion. ఏమీ వినకుండా నేను ఏమి చెప్పగలను. He must explain. That is necessary even for the Government and for the other side also.

**Sri N.P. Changalraya Naidu(Palmaner)*: On a point of order, Sir. అడ్జర్నమెంటు మోషన్ మూవ్ చేస్తారు. దానిపై కొంత చెబుతారు. దానికి ప్రభుత్వం రిప్లయ్ యిస్తుంది. తమరు అనుమతిస్తే యింకెవరైనా మాట్లాడతారు. ఆవిధంగా కాకుండా, అడ్మిట్ చేయకుండానే ఎవరైనా మాట్లాడవచ్చునా?

మిస్టర్ స్పీకర్ : అడ్మిట్ చేయవలయునా, లేదా అనేది నేను యిరువైపుల విన్నతరువాత నిశ్చయించవలసి వుంటుంది. I must be satisfied whether there is reason for my admission or rejection of the Motion.

శ్రీ ఎస్. పి. చెంగలరాయనాయుడు : అధ్యక్షా, రూల్సులో అడ్మిట్ చేస్తే మాట్లాడవచ్చునని వుంది. అందువలన అడ్మిట్ చేసినది, లేనిది ముందు మీరు తెలియ చేయాలి. ఈ విషయం మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : రూల్సులో ముందు వినకూడదని ఏమీ లేదు కాబట్టి ముందు వింటున్నాను.

* *Sri Gopalrao Ekbote :* Mr. Speaker, Sir. In whatever capacity I speak, I have no two different versions to give to the House. Whether I speak as a member of the University Syndicate or as a member of this August body I have only one version to give to this House. Therefore, it is absolutely immaterial whether I am speaking as a Member of this House or of the Syndicate.

The University Syndicate, to my knowledge, took this decision most reluctantly, and after a great deal of

not only consideration but hesitation. Therefore, when we look at this question, we should not mix politics with it. Even the students have been repeatedly telling through the Press that no politician should associate himself or no political body as such should associate itself with their demand for reduction of the fees. Therefore, this House also should look at this question absolutely free from any political considerations, although the general elections may be at the corner. I view it only as a person interested in Education—particularly higher education–which, we all agree gives leadership in every walk of life. It is an ostensible demand for reduction of fees. But subsequent events took a very unpleasant turn and the Government and the University had to close down their institutions. Sometimes, I get disturbed to see that some of our friends who claim to talk on behalf of the students do not see the damages suffered by various educational institutions-including private institutions-during the course of last one week. What an enormous damage has been caused to high schools which are almost living hand to mouth! I do not blame anybody for it. As an educationist, I certainly blame the entire surrounding atmosphere existing in the society today.

I would try to be objective, with your permission, Sir, in taking stock of the situation free from political considerations and absolutely as a person interested in higher education. Apart from the enormous damage which has been caused to the public or national property, what grieves me to see is that irreparable damage is caused to the students themselves. To our knowledge, a large majority of the students want to be peaceful in prosecuting their studies without being interfered by anybody. Our experience throughout these strike days was

that every college used to start very peacefully till about 11 or 11–30 a.m. and some crowd claiming to be students used to go to every institution at about 11–30 a.m. and force strike on the educational institutions. Evidently, what happened we all know. I do not wish to repeat because the atmosphere even here, I find, is already surcharged. What I would request the hon. members is to look at this question from a constructive angle and not from a sentimental or emotional angle. Therefore, I do not attach any importance to the damage caused to the property, although it symbolises a grave malady, which exists in the inflationary system today; and I would be the first person to see that some radical methods are adopted to eradicate it. What pains me to see is that such a drastic step was required to be taken by the Government and the University almost simultaneously as to close down the gates of knowledge to the students, even though temporarily. This has provided us a calm atmosphere, because the moment these colleges were closed, I find there was absolutely no incident thereafter. Now we can take an objective view of the whole thing, and come to certain conclusions.

As you very rightly put it, Sir, the question of all the questions is whether this increase in the fees–big or small is immaterial from my point of view–affects some of the genuine poor students who although capable of continuing higher studies are compelled to forego their studies on account of this increase ? That is the crux of the whole strike, whole demand, and every sober person naturally is interested in that. In order to solve this question or tackle this question, not only violation is brought to the assistance, but some unrelated and unconcerned matters are also being talked of every day in the Press and outside the Press. One such thing that is

talked of, is that the University is indulging in wasteful expenditure and that they can easily arrest that expenditure, find some money that way, and instead of increasing the fees, utilise that money saved, for the expansion of the University. Thereby, it is impliedly appreciated that the University is a body which must grow and which must expand because the boys are coming from below in large numbers. The growth of the University is accepted on all sides. That is the natural process which must continue. And the natural corollary of it is that it must be financed. It must be financed, I admit by efficient administration, by economic administration, but inspite of that if the growth of University has to keep pace with the growing requirements of the society, it must find out finances. It is also a known fact that University is not an industry which can make profit. It is an educational institution which receives some grants either from the University Grants Commission, or the Government of India or the State Government, and the only source on which it can lay its own hands is the 'fees', because all these grants are conditioned by some consideration or other and no discriminatory treatment to a single University can be given either by the State Government or the Central Government or by the U.G.C. They function in the larger frame work of the second and third five year plans and of the educational policies.

As far as the Osmania University is concerned, they had already appointed an economy committee about a year and a half ago, under the Chairmanship of the Finance Secretary to find out what economy they can effect. I have no hesitation in conceding one point. The University right from the beginning – I am associated with the University for the last fifteen years–has been treated by and large as a department of the Government and

practically every expenditure on that University was subsidised by the State Government; and because of this outlook, the expenditure was in the beginning on the high side. But, after the revised Charter was brought into force in 1949, the situation changed. The University not only became autonomous but also evolved its own pay structure, its own expenditure structure, its own fee-scale structure and its own facilities provided to the students. From 1949 to 1961 if you go through the financial development of the University, I do not think anybody would feel that the financial development of the University has been on proper lines. It is not disputed that the economy must be effected. The University appointed a committee to that effect and as a result of the report of that committee, the Syndicate took decision to cut down some expenditure amounting to Rs. 5 lakhs per year. And for the last one year inspite of this economy, the University has been assuring not only the students but anybody who is concerned with higher education that wherever wasteful expenditure is pointed out that wasteful expenditure will certainly be got rid of. During the last Convocation Address, Mr. C. D. Deshmukh who delivered that Address was to make an observation stating that the University is spending about Rs. 5 lakhs on the maintenance of the University Landscape gardens. That Address was printed, but before it was delivered, it was brought to the notice of Mr. Deshmukh that this statement is not correct and he was good enough to delete it. Those who were present at the Convocation will agree with me that he did not read that portion or he did not make that observation. But, because some of the copies were printed and circulated that particular portion, as is usual with us, was given some importance and it spread as a wild fire. But I want to tell the House that any-

body who can see the budget not only for this year but for the last few years, would find that on the University gardens the amount spent is Rs. 30,492 and this amount mostly consists of salaries and wages paid to 'Malies' and 'Malans'; and on the actual maintenance i.e. on manure, plants and other items, very small amount is utilised. After all, the University is an autonomous body working on democratic principles. This August Body is also represented there by six M.L.As. Graduates' constituencies are also given representation and various persons from the districts also have got representation. The budgets are presented to the University Senate. This year also it was presented to the University Senate and this question of increase of fees also was presented to the Senate where about 150 members exist and it was passed.

*Mr. Speaker*: Was it unanimously passed ?

*Sri Gopal Rao Ekbote :* Yes, it was passed unanimously. Not only the Finance Committee of the Syndicate, but the Senate also considered this question. Therefore, as far as wasteful expenditure is concerned, I can assure you, Sir, and through you to every hon. Member that if it is pointed out that the University is indulging in enormous wasteful expenditure, we will certainly see that it is arrested. In fact when some of the students came to me I told them I have got budget copies and asked them to show any single item of wasteful expenditure in that. Merely vague statements that wasteful expenditure is being indulged in by the University will not help to reduce the expenditure.

Another thing which I would like to bring to your notice is only this, Sir. As you very correctly put it the

question is that this small increase should not affect the record of poor students. The University entirely agrees with this and in fact has taken a decision very carefully considering this very problem. One thing which always is missed is this. I do not say it is intentional. It is obvious that these students who are already taking instruction in the University i. e. those who have been admitted till the last year, will not be affected by this increase in fees till they complete their final education—whether it takes four years or five years. Not a single naya paisa will be charged to them extra on account of this increase. They will have smooth education on the basis of the scales of fees which existed last year. So, the new scales cf fees is only made applicable to new entrants. And who are those new entrants? They are from P. U. C. and P. P. C. i. e. those who come for the first time into the University.

My hon. friend, Sri R. Narayana Reddy pointed out about law college students. Law College students, we all know, mostly consist of people who work the whole day and seek entrance in the evening college. If we compare the day college students with the evening college students, particularly in the law college, we find that there are about one thousand students in the evening college while there are hardly three hundred students in the day college; and day college consists of not only LL.B. course but also LL. M. course. Therefore, simply because there has been some increase in the fees, there should not be so much agitation. I can assure the House that the fees here when compared to any law college or University in India, is still less and the increase will not be very considerable. In other sectors also the increase is very small. But inspite of that the University has taken a decision. I very sincere-

ly appeal to the students that instead of going on strike, let them approach the principals through their University students' unions and bring to their notice the genuine cases of new entrants or students who are really poor and who cannot pay the difference between the existing fee and the increased fees. I can take the liberty of assuring everybody that no student will be required to forego any education on account of this increase in the fees.

We have told this in so many words to every student who approached anyone of us and that takes out the whole case from the strike. After all they are not fighting for those who can afford to pay. Why should they claim to fight on my behalf when I can afford to pay the increased fee of my son or of my own daughter? They are fighting the case on behalf of such students, as you rightly put it, Sir, who cannot pay and when the University has taken a decision and communicated it to the students and the Vice-Chancellor in unequivocal terms, made it known to everybody through press interviews that any student who is affected by this increase will be helped and his education will be subsidized entirely by the University, then, where is the reason for the strike, I fail to understand. If they are fighting for those who can afford to pay they have no case. If they are fighting for those who cannot afford to pay, an assurance has already been given. Not only that, Sir, I can even claim that this University is the only University in the South which gives scholarships, bursaries and freeships to the extent of 10 per cent of the total number of students and that freeship and scholarship and bursary is not an inconsiderable amount. On the top of that we will certainly strain our finances to see that no student goes without education. With that assurance we thought that the atmosphere will be quiet, the problem

will be viewed through the right perspective and unnecessary heat will not be brought in. It is not difficult to find out which student requires the necessary help and which student does not require help.

*Mr. Speaker:* There is no objection to the University ? It has been unanimously passed ?

*Sri Gopalrao Ekbote*: There is no objection to the University. They are unanimous. Personally, I went a step further and told the students "We will certainly associate you with the work of finding out genuine cases in each college who would really deserve the help and on account of this increase, not one single student will be allowed to be affected. With that assurance I do not think that there was any reason for the strike.

The third thing which had been raised unnecessarily when we talked of the fees is that the Government should give the grant and hush up the whole unpleasant thing which is hawking round us and it is also said that even the Chairman of the Regional Committee said-it is at least reported in the press and I did not hear–that the grant which is given to the University is sufficient. To that extent I beg to disagree, Sir. No grant to any University is ever adequate particularly when the University is growing and I do not think it is the intention of the Government or even the Education Minister who himself is the Pro-Chancellor of the two Universities, who knows how the University works and what are the requirements. I do not think he means that the grant will remain stagnant and will never be increased. I have not taken the statements in that light at all. What he wanted to convey was only this–that "it is only during the Second Plan that we have increased the block grant to Rs. 20 lakhs and to that

extent we have been accommodating the University". Proportionately the Government has increased the grant to the other Universities. But in my personal view or even from the University point of view these are not adequate and it is unnecessary and in fact irrelevant also to compare the three Universities of the State because the situations existing in the three Universities from any educationist point of view are different. I may just bring one or two facts to your notice, Sir, in order to remove this impression that the Osmania University is getting more than enough grants and that therefore there is no question of giving any more grant at all. Well, I would not say that the question of grant should be connected with the increase of fees because the Government cannot go on connecting every issue with finance and increase the grants likewise. But in general our feeling in the University has been that the Central Government and particularly the University Grants Commission has been showing discrimination in the matter of treating the Universities. While they subsidize the four National Universities to the extent of 100 per cent, when the same question of grant comes to the State Universities, this matching grant business is brought in which means "You find 20 per cent and we will give 80 per cent". Now when the question of 20 per cent comes no University can find out unless either it taps the resources of fees or approaches the State Government with a begging bowl. The State Government on the whole is spending a crore of rupees on University education in the whole State, but in spite of that my submission is that this grant is not adequate although it should not be and it need not be connected with the present issue at all. It will not be in the interests of education itself if we tack on the question of grant to every demand either by the Class IV employees or by the students or by any

body else. The question of grant absolutely relates to the growth and expansion of the University, ultimately resulting in providing more facilities to the students. I may point out to you, Sir, to-day we are faced with a lot of difficulties in the Osmania University. This is the only University which is a teaching University and takes the load of teaching to a very enormous extent. While there are only two colleges in Sri Venkateswara University with a student population of 607, while also there are only 4 colleges in Andhra University directly managed by the University with a student population of 2,329, the Osmania University directly manages 16 colleges with a student population of 12,623. It is a teaching-cum-residential University, not an examining University. The expenditure incurred on an examining University is obviously less than in the case of a University which runs its own colleges. Therefore this material difference is lost sight of when we compare these 3 Universities. Apart from this while SriVenkateswara University has only one professional college, Andhra two, we have in Osmania University five professional colleges. Now the student population roughly comes to 20,000 in all the colleges. Even in the case of Government colleges, there are 10 Government-managed colleges in Andhra University area, 5 in Sri Venkateswara University area while we have 11 in the Osmania University area. Therefore the difference between the Andhra University and Osmania University regarding the Government colleges is almost nil. But the main substantial difference is that whereas we manage 16 plus 5i.e.21 colleges with a student population of 20,000 the SriVenkateswara University has less than 1,000 students and the Andhra University has less than 3,000 students in all.

Now if the per capita expenditure on the student in all the 3 Universities is worked out, I have no hesitation

in pointing out that per capita expenditure on the Osmania University student is very much less than Sri Venkateswara or Andhra University for the simple reason that the amount provided is Rs. 68 lakhs (taking the 20 lakhs increase) and this amount divided by 20,000 students and 16 or 17 lakhs divided by about 600 students would mean that the per capita expenditure would be certainly less and the nature of the three Universities is entirely different.

Not only this; but in the teaching personnel also you will find very substantial difference and it is only from that point of view the standard of education is suffering at the hands of he Osmania University. Sri Venkateswara University has 18 Professors, 26 Readers, and 101 Lecturers to manage about 1,000 boys–I do not mean to suggest that their growth has been perfected, what I find is they have to gradually develop themselves into a teaching-cum-residential University because that is the ideal which is now kept by the educationists. These two universities also slowly will have to take over the colleges in the University and manage themselves as teaching-cum-residential Universities, no matter what you spend on higher education because we have put all our faith in higher education from where we get all the leaders in every walk of our national life. It is only from that point of view Andhra University has 36 Professors, 63 Readers, 157 Lecturers while the Osmania University has only 43 Professors, 150 Readers and 518 Lecturers. So whether it is looked at from the point of view of students, whether it is looked at from the number of colleges and whether it is looked at from the number of teachers in the University, we find that the University expenditure which is claimed to be Rs. 68 lakhs

is not much. And one thing must be constantly kept in view. Till 1952 the education at the primary or the secondary level in the former State of Hyderabad was practically stagnant and it is only after 1952 that all the doors of education through mother tongue have been opened and after that the boys and girls who were admitted in 1948 or 1952 are coming up to higher education and we are finding it difficult to accommodate them. With the Hyderabad city becoming capital of the State about a lakh of people have come and permanently settled here. No University worth the name can deny the equal opportunities of education simply because some people have come from outside. There are Central offices where hundreds of people have come from outside. No University that believes in the doctrine of equality of educational opportunity at every stage would deny equal opportunity to them. If this ideal is to be achieved, may I submit that the grant which is being given to the University of Rs. 68 lakhs is neither proportionate nor adequate. Therefore the question of grant, although not connected with this, has to be tackled on its own consideration and all these bottlenecks which we are feeling at the post-graduate level, particularly at the technical and the professional education level will have to be removed by sitting round the table and making a constructive approach to this. But I would certainly request, before I conclude, that the students would be doing a great service to their own community if they immediately call off the strike and allow the present peaceful atmosphere to continue. I can certainly as a Member of the Syndicate, as a Member of the Senate or even as a Member of this House, assure the students that we will sit round....

మిస్టర్ స్పీకర్ : మన తరఫున వెళ్ళినవారున్నారు. వారు మాట్లాడితే మనకు పరిస్థితి తెలుస్తుందని వారిని మాట్లాడవలసినదని అడిగాను. We have to get their explanations. Why did we send our men to the Syndicate ?– so that we may get the correct information and we are paying to the University and therefore we must have some sort of general control and also understand their difficulties and the situation.

*Sri Gopal Rao Ekbote* : Yes, Sir. Therefore I would request the students with all my sincerity at my command to call off the strike because this movement had, although they did not know and also desire it, taken an unhappy turn over which they themselves could not have control. Therefore they should withdraw. Gandhiji also did it on many occasions when the non-violent movement took a turn into a violent movement. Even though it was a national movement and results of success were in sight, Gandhiji withdrew that movement. There is nothing wrong or degrading in that. They should therefore withdraw and sit peacefully with us or with the Vice-Chancellor or the Registrar and whatever their grievances are we can certainly assure that by negotiation most of them will be solved. Thank you, Sir, for giving me the time.

మిస్టర్ స్పీకర్: డాక్టర్ చెన్నారెడ్డిగారు కూడా రెండుమాటలు చెబుతారా?

డాక్టర్ యం. చెన్నారెడ్డి (వికారాబాద్-జనరల్) : నేను add చేయవలసినది యేమీ లేదు.

మిస్టర్ స్పీకర్ : ప్రభుత్వంవారు ఎందుకు interfere కావలసి వచ్చిందో దానికి సంబంధించి మాత్రమే explain చేయండి.

శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు ఎక్బోటే గారు విశ్వవిద్యాలయం తరఫున విషయం అంతా చెప్పారు. నేను రెండే విషయాలను

తమకు మనవి చేస్తాను. ఎందుకు గవర్నమెంటు interfere కావలసి వచ్చిందో, స్కూల్సు అన్నీ ఎందుకు close చేయవలసి వచ్చిందో తెలియజేస్తాను. కాలేజీలు ఎందుకు close చేశారో వారు చెప్పారు. స్కూల్సు విషయం నాకు వచ్చిన రిపోర్టును బట్టి చెబుతాను. Strike స్టూడెంట్సు గత్తర మొత్తంమీద 10 వ తారీఖున మొదలు పెట్టుకుని వచ్చారు. ఎక్కువ successful కాలేదు. స్కూల్సులోకి ఎక్కువమంది వచ్చారు. కాలేజీలలోకి తక్కువమంది వచ్చారు. హైస్కూల్సు వరకు రాలేదు. 19వ తారీఖున చూస్తే హైస్కూల్సువారు, చిన్న స్కూల్సువారు కూడా బయటకు వచ్చేసి strike లో partake చేసి emotion లో పడ్డారు. ఆవేళ జరిగింది యేమిటి? 19 వ తారీఖున హెడ్ కాన్‌స్టబుల్‌కి, సబ్ ఇనస్పెక్టరుకి దెబ్బలు తగిలాయి. పోలీసు వారు అంతవరకు ఏమిచేస్తున్నారంటే ఏమీ clashes లేకుండా, చిన్నబిడ్డలకు దెబ్బలు తగలకుండా, ఏమీ అల్లరిలేకుండా సాధ్యమైనంతవరకు తప్పిద్దామని ప్రయత్నం చేశారు. కాని పోలీసు జులుం ఉపయోగించిగాని పోలీసువారి యొక్క అధికారం ఉపయోగించి గాని యేమీచేసే ప్రయత్నంలో వారులేరు. అది ఎందుకంటే అంతా చిన్నబిడ్డలు, తెలిసీ తెలియనివయస్సులో ఉన్నవారు, ఎందుకని చాలా, ఎంతో discreet గా ఉన్నారు. అయినప్పటికి హెడ్ కాన్‌స్టబుల్, సబ్ ఇనస్పెక్టర్, వారిద్దరికి దెబ్బలు తగిలాయి. రాళ్ళు వేయడం వాటితో, ఒక చేతిబండిలో groundnuts తీసుకు వెళ్ళుతూంటే loot చేసి రోడ్డు మధ్యగా stones వేసి కొట్టారు. మల్లేపల్లిలో ఇండస్ట్రియల్ ట్రెయినింగు ఇన్‌స్టిట్యూట్ ఉంటే అక్కడికి వెళ్లి కొంతమంది టూరి ట్రెయినింగు ఇన్‌స్టిట్యూట్‌లో స్టూడెంట్సు అల్లరిచేయడమే కాకుండా అక్కడవున్న గ్లాసులు పగలగొట్టి పారేశారు. తరువాత కొన్ని హైస్కూల్సులోకి వెళ్లి కొన్ని గవర్నమెంటు స్కూల్సులోకి వెళ్లి slogans, shouts చేశారు. కాచిగూడా మొదలైన చోట హైస్కూళ్ళలో కొంత గత్తరచేశారు. స్టూడెంట్సులో clash కూడా వచ్చింది. అంతేకాకుండా ఇంకొక విషయం తమ దృష్టికి తెస్తూ, ఎందుకు గవర్నమెంటు interfere కావలసి వచ్చిందో మనవి చేస్తాను, Deaf and dumb అంటే మూగవారు చెమిటివారు ఉన్నటువంటి స్కూలు మలకపేట స్కూలులోకి వెళ్లి—అక్కడ వారు, వాళ్ళేమీ తెలియనివారు—వారిని కూడా బాది furniture break చేసి violence కు దిగారు. పిల్లలకు మాటలేదు. వారు చెప్పుకోడానికి కూడా లేని పరిస్థితిలో ఆ స్కూలు పడింది. ఈ విధంగా ఒక చోటనుంచి ఒక చోటికి అల్లరి చేసుకుంటూ ఏదో ఒక emotion లో వెళ్లిపోయి దౌర్జన్యం చేస్తుంటే మేము అనుకున్నది యేమంటే—The least that the Government could do was to close the schools and not to give an opportunity... ...

[illegible] : స్టూడెంట్సుమీద లాఠీచార్జి చేయలేదుకదా?

శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు : లాఠీచార్జి అంటేచెబుతాను. "లేదండి" అంతవరకు వెళ్లితే యింకా ఎక్కువ ఉపద్రకరమైన పరిస్థితి వస్తుంది.

శ్రీ జి. యల్లమందారెడ్డి : కిండర్ గార్డెన్‌లో ఉన్న పిల్లలను కూడా పోలీసులు కొట్టారు. చెట్టుమీదనుంచి కూడా పడ్డారండి. మంత్రిగారికి తెలియదేమో ఆ సమాచారం.

శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు : వారు చెప్పింది తీసుకుంటే తెలుస్తుంది. చెట్టుమీద నుంచి పడ్డారట. అంటే చెట్టుమీదికి ఎందుకు ఎక్కారో చెప్పమనండి. ఇక నేను ఏమి చెప్పను, ఆ పరిస్థితికి వెళ్ళారంటే నేను blame చేయను. ఆ బిడ్డలంతా మన బిడ్డలక్రిందే లెక్క. ఆ బిడ్డలంతా మనబిడ్డలే కదా. వారేం చేస్తారు ? Emotion లో వెళ్లిపోతున్నారు. Public property ని break చేసి deaf and dumb schools లోకి కూడా వెళ్లి అవిధముగా చేస్తుంటే ప్రభుత్వం చూస్తూ ఊరుకుంటే law and order maintain చేయకుండా ఉంది అంటే గౌరవసభ్యులు ప్రతిపక్షం నుండి "ఇంతమందికి దెబ్బలు తగిలాయి, యీ విధముగా property పోయింది, ప్రభుత్వం ఎందుకు చూస్తూ ఊరుకుంది" అని అడగరా? అందుకని ఎవరికి నష్టంలేకుండా కాలేజీలు వారు close చేశారు కనుక అదేవిధముగా హైస్కూల్సు కూడా close చేసి చిన్న చిన్న బిడ్డలయొక్క ప్రాణరక్షణ చేయాలనే అభిప్రాయంతో ఒక decision తీసుకున్నాము. అల్లరి తగ్గితేతప్ప మన బిడ్డలను అనవసరంగా ఇందులో వారికి యేమీ సంబంధం లేకపోయినా వారిని యిందులో పెట్టి అల్లరి చేయడం మంచిదికాదని ప్రభుత్వం నిర్ణయం తీసుకుని స్కూల్సు క్లోజుచేశామని మనవి చేస్తున్నాను. ఇంకొక విషయం. గ్రాంట్సు విషయంలో ఎక్బోటేగారు చెప్పారు. నిజమే, Various Universities కి యివ్వవలసిన గ్రాంట్సు student population ఎంత, ఇవన్నీ explain చేశారు. అయితే ప్రభుత్వం కూడా ఏమీ ఏమరిలేదు. వారు అడిగినంత గ్రాంటు యిచ్చాము. వారు అడిగినది 68 లక్షల రూపాయలు.

మిస్టర్ స్పీకర్ : ఇస్తారు. మీరు ఎంత యిచ్చినా చాలదు వారికి.

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు : ఉన్న difficulties ను వారు explain చేశారు. అన్ని యూనివర్శిటీలు improve అవుతున్నాయి. ఉస్మానియా యూనివర్శిటీలో constituent colleges వుండడంవల్ల burdensome. అయితే ప్రభుత్వం ధనం జాగ్రత్తగా సర్దాలికనుక లేనిది తెచ్చిపెట్టడానికి సాధ్యంకాదు. అందుకోసం 1958–59 లో ఉస్మానియా యూనివర్శిటీకి రు. 48.72 లక్షలు

యిచ్చాము. ఆంధ్రా యూనివర్సిటీకి రు. 5.16 లక్షలు, శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీకి 5 లక్షలు యిచ్చాము. 1959 సంవత్సరంలో same. 1960 సంవత్సరంలో రు. 52 72 లక్షలు ఉస్మానియా యూనివర్సిటీకి, రు. 7.16 లక్షలు ఆంధ్రా యూనివర్సిటీకి యిచ్చాము. రు. 8.50 లక్షలు శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీకి యిచ్చాము. 1961–62 సంవత్సరంలో అంటే III ప్లాను period లో వారు రు. 20 లక్షలు మాకు block grant ఎక్కువ కావాలి." అని అడిగారు, అంతకుముందు సంవత్సరం దానిపైన ఆవిధముగా చేస్తూ 68 88 లక్షలు వరకు యిచ్చాము. 15.30 లక్షలు ఆంధ్రకు రు 16.50 లక్షలు శ్రీ వెంకటేశ్వరకి యిచ్చాము. అయితే యూనివర్సిటీస్ అన్నిటిలో కూడా తమకు తెలుసును certain courses of study చదువుకోవాలి. Improve చేయాలి. తక్కిన విషయాలు శ్రీ ఎక్స్పెటీగారు చెప్పారు కనుక తమ కాలం, సభయొక్క కాలం వినియోగించదలచలేదు. ప్రభుత్వం వారికి యింత వరకే యివ్వడానికి సాధ్యమవుతుంది. Higher education కొరకు ధనం యిస్తూనే వచ్చింది. మరి ఇంతకంటె నేను చెప్పేది ఏమీలేదు.

శ్రీ పి. సుందరయ్య :— ఈ ఎడ్జరన్‌మెంట్ మోషన్‌ను ప్రతిపాదిస్తూ శ్రీ రావి నారాయణరెడ్డిగారు, శ్రీ రాజగోపాలనాయుడుగారు, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు చెప్పిన విషయాలకు మంత్రిగారు సమాధానం చెబుతూ అనేక ఉదాహరణలిచ్చారు. అవి సరైనవా? కావా, వాస్తవమా, కాదా అనే విషయాలకు నేను పోవటం లేదు.

మిస్టర్ స్పీకర్ :— యూనివర్శిటి పొజిషన్ తెలుసుకొన్న తరువాత ఎడ్జరన్‌మెంట్ మోషన్ allow చేయాలా, లేదా అనేది చెబుతాను.

శ్రీ పి. సుందరయ్య :— నేనొక మాట మీకు చెప్పదలచుకొన్నాను. తరువాత మీరు ఏ ruling ఇస్తే దాని ప్రకారం నడవటానికి సిద్ధంగా వున్నాము. ఎడ్జరన్‌మెంట్ మోషన్ యొక్క అవసరాన్ని గురించి క్లుప్తంగా చెబుతాను. "నా వరకూ నేను allow చేస్తున్నానని" మీరు అన్నారు. కనుక....

మిస్టర్ స్పీకర్ :— Form order లో వుందన్నాను కాని అంతకంటె ఏమీ లేదు. Allow చేయటమా లేదా అన్నది వేరు. Merits గురించి చూసుకోకుండా నిర్ణయించడం I must satisfy for myself by hearing both sides. మేము ఎందుకు చేశామనే దాని గురించి ఇక్కడనుండి మెంబర్లుగా వెళ్ళిన వారు చెప్పారు, గవర్నమెంట్ ఏ స్టేజిలో ఇంటర్‌ఫియర్ అయింది మంత్రిగారు

చెప్పారు, ఆ రెండూ విన్నాను. తప్పేమిటో మీరు చెబితే తరువాత ఎడ్జరన్ మెంట్ మోషన్ allow చేయటమో, లేదో చెబుతాను.

శ్రీ పి. సుందరయ్య :— దీనిపై దాదాపు గంటంప్పావునుండి చర్చ జరుగుతోంది. నేనుకూడా మంత్రిగారు చెప్పినదానికి, ఎక్నోటిగారు చెప్పినదానికి సమాధానం చెప్పాలి; దానికి కావలసిన అవకాశం మీరు ఇస్తారనటంలో నాకు సందేహం లేదు.

మిస్టర్ స్పీకర్ :— ఇస్తాను.

శ్రీ పి. సుందరయ్య :— ఎడ్జరన్ మెంట్ మోషన్‌కు పట్టే time దీనికి పడుతుందేమో !

మిస్టర్ స్పీకర్ :— అయితే కానివ్వండి. ప్రిలిమినరి స్టేజ్‌లోనే close అవుతుంది, మనం న్యాయం చేసుకొందాము. తప్పేముంది ? This is a better method.

శ్రీ పి. సుందరయ్య : నాకు అభ్యంతరం లేదు. ఎక్నోటిగారు యూనివర్శిటీవారు ఎంతో డోలాయమానసులై, ఆందోళనయుతంగా, చాలా బాధపడుతూ, విచారపడుతూ ఏ యే పరిస్థితులలో ఇది తీసుకువచ్చింది చాలా వివరంగా చెప్పారు. వారు చెప్పిన విషయాలను ఒక్కొక్కటి తీసుకొని చెప్పటానికి ప్రయత్నిస్తాను,

మిస్టర్ స్పీకర్: యూనివర్శిటీవారు, సెనేట్ సిండికేట్‌వారు ఏకగ్రీవంగా fees పెంచే విషయంలో ఒక నిర్ణయం చేసుకొంటే మనం ఇక్కడ చర్చించటానికి అవకాశం వున్నదా లేదా అనే విషయంకూడా చెప్పండి.

శ్రీ పి. సుందరయ్య : దీనికి వైస్ ఛాన్సలర్‌గారే ఒక ప్రకటన చేశారు. గవర్నమెంట్ ఇచ్చే 68 లక్షల రూపాయల బ్లాక్ గ్రాంటు కాకుండా విద్యార్థుల జీతాలకు సంబంధించి ఏమాత్రం గ్రాంటు ఇచ్చినా ఈ దుస్థితికి వచ్చేవారం కాము. జీతాలు పెంచే దుస్థితి మాకు పట్టేది కాదని వైస్ ఛాన్సలర్ గారిచ్చిన statement లో వుంది. కాదని వారు కాంట్రడిక్ట్ చేయలేదు.

ముఖ్యమంత్రి (శ్రీ డి. సంజీవయ్య) : నేను వైస్ ఛాన్సలర్‌తో మాట్లాడాను, "నేను ఆ రకంగా చెప్పలేదు. ప్రెస్‌లో తప్పుగా పడింది. Contradiction ఇచ్చాను. అది వేశారో లేదో నాకు తెలియదు" అని వారు నాతో స్వయంగా చెప్పారు.

శ్రీ పి. సుందరయ్య: నేను "ఆంధ్రపత్రిక", "డక్కన్ క్రానికల్", "ఇండియన్ ఎక్స్‌ప్రెస్", "హిందు", టైమ్స్ ఆఫ్ ఇండియా", "గోల్కొండ పత్రిక" మొదలైన ఏ డెనిమిది పేపర్లను ప్రతిరోజూ చూస్తూ వుంటాను. ఆ పేపర్లలో ఎక్కడా రాలేదు. ఉర్దూ పేపర్లో వచ్చిందేమో, నాకు ఉర్దూ రాదు. ఏమైనా విద్యామంత్రిగారు ఒక స్టేట్ మెంట్ ఇచ్చారు. 68 లక్షల రూపాయలను బ్లాక్ గ్రాంటుగా ఇచ్చాము. ఎగ్రికల్చరల్ కు, ఇంజనీరింగుకు, టెక్నికల్ కోర్సులకు 5 లక్షలు ఇచ్చాము. ఈ రెండు గ్రాంటులకు మించి ఈ సమస్యా పరిష్కారం కోసం ఒక దమ్మిడీ కూడా ఇవ్వలేమని ఆ స్టేట్ మెంట్ లో చెప్పారు. అది పేపర్లలో వచ్చింది.

శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావు: ప్రెస్ లో ఒక ఇంప్రెషన్ క్రియేట్ అయింది. ప్రభుత్వం పట్ల niggardly గా వున్నట్లు, sufficient money ఇవ్వనట్లు. మూడు విశ్వవిద్యాలయాలకు ఏ విధంగా ఇచ్చిందీ చెప్పాము. వాటికి ఇచ్చే బ్లాక్ గ్రాంట్సులోనే సర్దుకోవాలి కాని తగువు వచ్చినప్పుడల్లా ఇవ్వము అని చెప్పాము.

శ్రీ పి. సుందరయ్య: వారేదో సందర్భంలో చెప్పవచ్చు. కాని వారి స్టేట్ మెంట్ లో చెప్పింది మేము ఇదివరకే 68 లక్షలను ఇచ్చాము. ఎగ్రికల్చరల్, ఇంజనీరింగులకు 5 లక్షలు ఇస్తున్నాము. ఈ విశ్వవిద్యాలయానికి చాలా ఉదారంగా ఇస్తున్నాము. అందులోనే సర్దుకోవాలి. ఏదో పిసినారితనంగా వ్యవహరించాలనే ఉద్దేశం లేదన్నట్టుగా వెల్లడించారు. కాని యూనివర్శిటి అథారిటీవారు జీతాలు పెంచకుండా వుండాలన్నప్పుడు ప్రభుత్వంవైపు గాక మరెవరివైపు చూస్తారు? 80 వేల రూపాయలకోసం విద్యార్థుల జీతాలు పెంచటంకన్నా ప్రభుత్వమే ఆ 80 వేల రూపాయలు ఇస్తే సరిపోతుందని ఆశించటం న్యాయం.

విశ్వవిద్యాలయం వాళ్లు, వాళ్ళకు ఇచ్చేటటువంటి block grant లో సర్దుకోలేకపోతే, ఆ సర్దుకోనేదానికి సలహాలు, కావలసిన సూచనలు ప్రభుత్వము చెప్పలేకపోతే, అప్పుడు ఈ 60 వేలు ఇవ్వడమా లేదా అనే సమస్య వస్తుంది. కాబట్టి ఆ 80 వేలు రూపాయలుకూడా పూర్తిచేసేదానికికూడా బాధ్యత తీసుకోకుండా నిరాకరిస్తూ రావడంవల్ల ఈ సమస్య ఈ రూపము తీసుకోనేదానికి కారణం ఏర్పడింది. అందుచేత, అధ్యక్షా, ఈ సందర్భంలో ఇంకొకటి మనవిచేయ దలచినాను. ఉస్మానియా యూనివర్సిటీ economy committee ని వేసింది. దాంట్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము యొక్క Finance Secretary, అధ్యక్షుడుగానో, సెక్రటరీగానో వుంటున్నారు. ఆ యూనివర్శిటీ Syndicate లో కూడా Finance Secretary of the Government ను ఒక మెంబరుగా పెట్టడం జరిగిందనుకోండి.

ఆ విధముగా ఉన్నప్పుడు, Finance Secretary యాజమాన్యముక్రిందనే ఒక కమిటీ వేసి, ఆ కమిటీవారు 1 1/2 సంవత్సరం కృషిచేసి అయిదులక్షలు రూపాయలను economy measure గా చూపించారు. దాని ప్రకారం ఈ నాడు కూడా అయిదులక్షల రూపాయలు ఖర్చులలో తగ్గించారు. వారు ఇచ్చినటువంటి statement ప్రకారం Finance Secretary వచ్చి, అక్కడ Syndicate లో తాను ఒక individual గా లేరు. Finance Secretary గానే అక్కడ ఉంటున్నారు. As an individual he is not there. అంటే గవర్నరు Chancellor గా ఏ విధంగా ఉన్నారో ఆ విధంగా అన్నమాట. ఆ Finance Secretary కూడా చాలా scrutinise చేసి, ఇంతకన్నా economise చేసేదానికి వీలులేదు. అన్నపుడు ఇక యూనివర్సిటీ ఏమిచేయాలి. అందుచేత యూనివర్సిటీ జీతాలు పెంచడమా ? ఈ విషయంలో ప్రభుత్వం మాకేమీ సంబంధంలేదని తప్పుకొనేదానికి ఏమాత్రం ఆస్కారం లేదు. మన శాసనసభకుగాని, ప్రభుత్వమునకుగాని, మన ప్రజలకుగాని ఏమీ సంబంధం లేకుండా యూనివర్సిటీ ఏదో ఏమో చేసుకొంటున్నది. దానిని గురించి మనం చర్చించేదానికికూడా అవకాశం లేదు అని వాదించడంలో ఏమి ఉపయోగంలేదు. అందులో ముఖ్యంగా ప్రభుత్వము డబ్బుఇస్తూ, ప్రభుత్వంయొక్క Finance Secretary దాంట్లో Finance Secretary గా బాధ్యత తీసుకొంటున్నప్పుడు, వారు ఏదో కొంత economy చూపించి ఇంతకంటె సాధ్యం కాదు అని చెప్పుతున్నప్పుడు, గవర్నమెంటు తప్పకుండా Finance Secretaryని పిలిచి అక్కడ అనవసరమైన ఖర్చులు జరగకుండా వాటిని check up చేసి మా దృష్టికి తీసుకొని వచ్చేదానికి నిన్ను అక్కడ పెట్టినప్పుడు, ఇంతకన్నా జాస్తి economy ఎందుకు చూపలేకపోయినావు, నీకు వున్న ఇబ్బందులు ఏమిటి అని అతనిని అడిగి తప్పకుండా ఆ ఇబ్బందులు తెలుసుకొని, ఆ ఇబ్బందులకు తగినట్లు ఇంకెక్కడైనా economise చేయడానికి, తగిన మార్పులు చేయడానికి వీలు ఉంటుందేమో అది చెప్పాలి. అది చెప్పనైనా చెప్పాలి. లేకపోతే నిజంగా విద్యార్థి వృద్ధి కావాలనుకొన్నప్పుడు ప్రభుత్వము grant అయినా ఇవ్వవలసిన పరిస్థితివస్తుంది. ఆ దృష్టితోనె ఈ యూనివర్సిటీ ఈ రోజున జీతాలు పెంచడం సరిఅయినదా కాదా అనేది చర్చనీయాంశముగా వస్తుంది. యూనివర్సిటీ ఏమిటంటే ప్రభుత్వముడబ్బు ఇస్తాము అన్నప్పటికి కూడాను, మీ డబ్బు మాకు వద్దు, మీ డబ్బు మాకు చేదు, అది విషతుల్యం, మీ వద్ద డబ్బు తీసుకొంటె, తరువాత మీరు చెప్పినట్లు చేయవలసి యుంటుంది. కనుక మీ డబ్బు అక్కరలేదు. మా స్వంత కాళ్ళమీద మేము నిలబడుతాము అనే attitude తీసుకొన్నట్లయితే అది ఈ Act ప్రకారం ప్రభుత్వానికి మన శాసనసభలో చర్చించేదానికి వీలులేదు డబ్బు

అక్కరలేదని అన్నారు కాబట్టి వాళ్ళ తంటాలు వాళ్ళుపడతారు అని మనం అన వచ్చును. కాని, ఈ రకంగా ముడిపడి ఉన్నప్పుడు, వారు జీతాలు పెంచడం సరిఅయి నదా లేదా అని చర్చించడం అనేది మన scope లో ఉన్నదని చెప్పుతున్నాను. ఇంత కన్నా economise చేయడానికి సాధ్యంకాదని Syndicate చెప్పినప్పుడు, Finance Secretary చెప్పినప్పుడు, ఈ రోజు శాసనసభ నుంచి ఒక independent committee ని వేసి ఇంకా ఎక్కడెక్కడ economy సాధ్యం అవు తుందో చెప్పాలంటే, అది సరిఅయిన పద్ధతి కాదనికూడా నేను అంగీకరిస్తున్నాను. Syndicate సరిగా లేకపోతే తీసివేయండి. Syndicate ఇట్లా ఉండకూడదు, శాసనసభ క్రిందనే పెడదాము, ఇక్కడనే పెడదాము అనుకుంటె అది వేరే విషయం. అంతేగాని, Syndicate కు కొన్ని అధికారాలు ఇచ్చేసి, వారు ఇంతకన్న economy సాధ్యం కాదని చెప్పిన తరువాత మరల ఇది సాధ్యం అవుతుందా లేదా ఏ డిపార్టుమెంటులో ఏది తగ్గించవచ్చు, ఎక్కడ ఎంతమంది ఉద్యోగస్తులను తగ్గించవచ్చు, ఎంతమందివిద్యార్థులు ఉన్నారు, ఎంతమంది Professorsఉన్నారు, ఎంతమంది విద్యార్థు లకు ఒక professor ఉండవలెను. ఈ రకంగా పరిశీలించేదానికోసం, ఇక్కడ వేరే కమిటీ వేయాలన్నట్లయితే, అది ఈ రోజున ఉన్న యూనివర్సిటీ చట్టమునకు పూర్తి వ్యతిరేకంగా పోవడం తప్పితే వేరే కాదు. ఎప్పుడైతే syndicate మేము చేయవల సిన reasonable economy అంతాచేసివేసినాము, ఇంక ఇంతకంటె హెచ్చుగా చేయడానికి వీలులేదు. ఈ యూనివర్సిటీని అభ్యర్థి చేసుకొనే దానికి, ఇంకా దీనిని ముందుకు తీసుకొని పోయేదానికి ప్రభుత్వము తప్పకుండా grant ఇవ్వవలెనని కోరుతూ ఉన్నప్పుడు మాకు ఏమీ సంబంధం లేదు మేము ఇవ్వము అనడమా? ఈ దుస్థితి వచ్చేదానికి బాధ్యత ప్రభుత్వం మీద ఉంటుందని గాని, Syndicate మీదగాని, Vice-Chancellor మీదగాని ఉండడానికి వీలులేని పరిస్థితి వచ్చిందని మాత్రం నేను చెప్పవలసి వస్తుంది. ఎక్బోటేగారు ఇంకొకటి చెప్పారు. మిగిలిన యూనివర్సిటిలకు ఈ యూనివర్సిటీకి ఖర్చులలో చాల తేడా ఉన్నది. మేము చాల జాగ్రత్తగానే ఖర్చు పెడుతున్నాము, ఇక్కడ 11 Colleges ఉన్నాయి. మాకు ప్రభుత్వం ఇచ్చేది చాల తక్కువ. మేము చాలాతక్కువ ఖర్చుపెడుతున్నామని చెప్పారు. ఇక్కడ Regional Committee ఇచ్చిన కొన్ని లెక్కలు ఉన్నాయి. దాని ప్రకారం ఇక్కడ ఉస్మానియాయూనివర్సిటీలో per capita expenditure, exclusive of establishment charges, 439 రూపాయలు అవుతుంది. Inclusive of establishment అయితే 641 రూపాయలు అవుతూఉంది. అదే ఆంధ్ర యూనివర్సిటీలో, inclusive of administration, per capita expenditure, 1095 రూపాయలు అవుతూ ఉన్నది అంటె ఇక్కడికంటె సుమారు రెండు రేట్లు ఆంధ్ర యూనివర్సిటీలో administration కున్నూ, education కు per capita

చూచుకున్నప్పుడు, ఖర్చు అవుతూ ఉన్నదన్నమాట పోనీ administration లో వీళ్ళు చాలా ఎక్కువగా డబ్బు ఖర్చు పెడుతూ ఉన్నారేమో, అందుచేత డబ్బు లేక పోతుందేమో, ఇంత డబ్బు ఇచ్చాము అని చెప్పకొన్న ఆంధ్రలో percapita, administration ఖర్చులో కూడా, 1095 రూపాయలు అయితే, ఇక్కడ 641 రూపాయలు అవుతూ ది. అందుచేత ఆ వాదన తేచ్చేదానికి లేదు. పోనీ కేవలం education కొరకు, student యొక్క needs చూచుకొన్నప్పటికీనీ, establishment charges తీసివేసి, Osmania University లో per capita expenditure 439 అవుతుంది ఆంధ్రలో 722 రూపాయలు అవుతున్నది ఆంధ్ర యూనివర్సిటీ చాలా కాలం క్రిందటి ఏర్పాటు చేసినటువంటిదనుకోండి. దీనికన్న అయి దేళ్ళకి ముందే అది ఏర్పాటు చేసినారు. అంటే 1926 లో ఆంధ్ర యూనివర్సిటీ establish చేస్తే, Osmania University 1921 లో establish చేసినారు. అందుచేత well established university గా ఉండాలంటే, ఆ వాదన కూడా ఇక్కడ పనికిరాదు, పోనీ, కొత్తగా ఏర్పాటు చేసినటువంటి వెంకటేశ్వర యూనివర్సిటీ చూచుకొన్నప్పుడు అక్కడకూడా administrative ఖర్చులతో సహా per capita 996 రూపాయలు అవుతున్నది. అంటె దీనికంటే అక్కడ 50 per cent అదనంగా అక్కడఅవుతుంది. అక్కడ administration ఖర్చులు తీసివేసి, కేవలం education ఖర్చులు చూచినట్లయితే 677 రూపాయలు అవుతుంది. ఇక్కడ 439 రూపాయలు అవుతుంది. కనుక ఈ విధంగా చూచినాకూడా అక్కడ 50 per cent హెచ్చుగాఉన్నది. ఆ పరిస్థితులలో ఇక్కడ ఏదో చాలా దుర్వినియోగం దుర్వయము చేస్తున్నారని చెప్పేటటువంటి వాదన ఇకముందు చేయకుండా ఉంటే చాలా మంచిది. ఇప్పటికే, integration అయినప్పటి నుంచి, తెలంగాణా డబ్బును ఆంధ్రలో ఖర్చు పెడుతున్నారని ఆ సమస్య నుంచి బయటపడలేక తంటాలు పడుతూ ఉంటే, మళ్ళీ ప్రతి సమస్య వచ్చినప్పుడు మీకు మేము ఎక్కువగా ఇస్తున్నాము మిగిలిన యూనివర్సిటీలకన్న అనే వాదన కనీసం మంత్రివర్గం నుంచీ అయినా రాకుండా ఉంటే మంచిది ఇంకెవరైనా వాదనచేస్తే ఏదైనా సమాధానం ఇస్తాముగాని మంత్రివర్గం నుంచి రాకుండా ఉంటే చాలా మంచిది. తరువాత. ఈ ఉస్మానియా విశ్వవిద్యాలయం యొక్క senate ను, syndicate ను, Vice-Chancellor ను దాంట్లో సభ్యులుగా ఉన్నటువంటి ఎక్బోటేగారిని వారందరిని నేను ఒక ప్రశ్న అడుగుతున్నాను. మీకు చాలా డోలాయమానంగా "with great hesitation, with great reluctance, we have taken this decision" అని చెప్పారు. ఎక్బోటేగారు. Educationist, మా Education Minister, 15 ఏళ్ళు 20 ఏళ్ళుగా ఈ ఉస్మానియా యూనివర్సిటీతో సంబంధం కలిగినటువంటివారు, వారిని నేను ఒక ప్రశ్న అడుగుతున్నాను. University education రాను రాను

అందరికి లభ్యమయ్యేటట్లుగా, అనవసరమైతే అందరికి free education ఇవ్వవలెను అనే సూత్రాన్ని మీరు educationist గాను, as an important citizen గాను అంగీకరించినారా ?

ఎడ్యుకేషన్ రోజు రోజుకు burdensome కాకూడదు. ప్రభుత్వం తమకు యివ్వవలసిన గ్రాంటు యివ్వటంలేదు కాబట్టి fees పెంచుతున్నామని చెప్పుట సరైనది కాదు. ఆ బాధ్యత ప్రభుత్వానికి వదిలివేయాలి. అయితే ఎక్స్ ఛేంగారు ఒక ప్రశ్న వేశారు. అది వారినుంచి ఆశించలేదు. వారు చెప్పినది : ఇప్పుడు fees పెంచుట వల్ల ఎవరైనా రు. 18/-లు కట్టవలసినది, రు. 25/- లు కట్టవలసి వచ్చినప్పుడు, అదనంగా రు. 7/- లు కట్టలేక చదువు మానివేయ వలసి వచ్చింది అనే వ్యక్తులు ఎవరైనా ఉంటారా అని వారు అడిగారు. ఆ రకంగా చదువు మానుకోవలసిన పరిస్థితి వస్తే అటు వంటి వారికి బర్సరీస్, స్కాలర్ షిప్స్ యిస్తారని అన్నారు. చాల వినయ పూర్వకంగా నేను ఒక మాట ఎక్స్ ఛేంగారిని అడుగుతున్నాను. విద్యార్థుల తల్లి తండ్రులకు ఎటువంటి యిబ్బందులు వచ్చినప్పటికి, తమకు తిండి లేక పోయినా, కావలసిన గుడ్డలు లేక పోయినా, యితర సౌకర్యాలు లేక పోయినా తమ బిడ్డలను చదువు చెప్పించుకోవాలని 7 రూపాయలే కాదు, 15 రూపాయలైనా యిచ్చుకునేందుకు తయారవుతారు. తమ నిత్యావసరాలను తగ్గించుకొని, ఎన్ని యిబ్బందులయినాపడి తమ బిడ్డలను చదివించు కొంటారు. ఆ కారణంచేత బలవంతంగా fees పెంచుట సరైన విధానంకాదు. నూటికి పదిమంది కట్ట గలిగిన స్తోమత కలవారు ఉంటారుగాని, మిగతావారు తమ నిత్యావస రాలను తగ్గించుకొని కడతారు. అయితే యిటువంటి అభిప్రాయం. విద్యావేత్త, ప్రజా ప్రతినిధి, చెప్పవలసినది కాదు. మిగిలిన అవసరాలు తగ్గించుకొని బాధలు పడమని, మనం చెప్పవలసిన మాట కాదని నేను వారికి చెప్పక తప్పదు. ఇది ఎట్లా ఉన్నదంటే, ఒకడు అనేక యిబ్బందులు పడుతూంటే, అతనివద్ద కోడిగుడ్డంత బంగారమయినా లేక పోయిందా అని అడిగారట. వీరు చెప్పేది ఆ రకంగా ఉన్నది. అయితే ఎక్స్ ఛేంగారు సిండికేటు తరపున శాసన సభలో బాధ్యతగల వ్యక్తిగా హామీ యిస్తున్నారు. ఏ విద్యార్థి అయినా రు. 7/- లు కట్టుకునే శక్తి లేదంటే అతనికి free scholarship యిస్తా రని చెప్పారు. అదే హామీయిచ్చి అమలు చేయదలచు కుంటే, ఆ రకంగా విద్యార్థుల చేత పిటిషన్లు పెట్టిస్తాము. అయితే వారి హామీకి background ఏమిటో, అది ఏ రకంగా నెరవేరుస్తారో నాకు అర్థం కావటంలేదు. ఒక ప్రక్క ఆ విశ్వ విద్యాలయా నికి డబ్బు లేదంటారు. విద్యార్థుల జీతాలు పెంచితేనే గాని రు. 80 వేలుకూడ adjust చేసుకోలేమని చెప్పే సిండికేట్, రు. 1/- లు కట్టలేని విద్యార్థు లెవరైనా యుంటే వారికి free scholarships యివ్వమంటే యిస్తారని అంటున్నారు. ఆ విధంగా నెరవేర్చటానికి వారివద్ద ఆర్థిక స్తోమత ఎక్కడ ఉన్నది. డబ్బు ఎక్కడినుంచి తీసుకు

వస్తారు. ప్రభుత్వంవారు తాము యిచ్చుటకు వీలులేదని చెబుతున్నారు. కనుక ఆ డబ్బును యింకెవరినుంచో తీసుకువచ్చి యివ్వవలసి వచ్చినప్పుడు యిప్పుడే తీసుకువస్తే యిప్పుడు జీతాలు పెంచకుండా ఉంటే సమస్య తీరుతుందికదా! అంతేకాదు వారు ఇంకొకటి చెప్పారు. "ఇప్పుడు చదువుకొంటున్న ఏ స్టూడెంటుమీద ఒక్క దమ్మిడీ అదనం వేయలేదు; మేము ఎక్కువ చేసిన జీతం యీ సంవత్సరం ప్రీ యూనివర్సిటీలో చేరేవారి మీదనే పడుతుంది; అందుచేత ప్రీ యూనివర్సిటీ వారు వచ్చి దెబ్బలాడితే అర్థం ఉన్నది; కాని గత సంవత్సరం, అంతకు ముందు చేరిన వాళ్లు ఎన్నాళ్ళయినా కళాశాలలో ఉండి, పాత కాలపు జీతాలు చెల్లిస్తూ పరీక్షలు ప్యాసయేదాకా చదువుకునే అవకాశం ఉన్నప్పుడు వీరుకూడ ఎందుకు ఆందోళన చేయాలి. క్రొత్తగా చేరబోయే విద్యార్థుల కోసం వీరు ఆందోళన చేయుటలో ఏమి న్యాయం ఉన్నది. ఇది రాజకీయాలు కాకపోతే విద్యా వ్యాసంగమా" అని అడుగుతున్నారు. ఇది చాల బాధకరంగా ఉన్నది. "ఏ విద్యార్థి అయినా, తనకు ఇబ్బంది అయితే చెప్పుకోవాలి గాని, విద్యార్థుల అసోసియేషన్ తరపున వచ్చి మీరు యీ జీతాలు పెంచే సూత్రమే పనికిరాదు అని చెప్పటం ఏమిటి" అని లాజిక్‌గా వాదిస్తూ యింకొక దారికి తీసుకు పోతున్నారు. ఈ రకంగానేనా భావిపౌరులను రూపొందించేది? "నీకు సంబంధించినంత వరకు నీవు మాట్లాడాలిగాని, యితర విద్యార్థులకు సంబంధించిగాని, దేశానికి సంబంధించిగాని, యితర పేద ప్రజలకు సంబంధించిగాని, దేనిని గురించీ నీవు మాట్లాడ కూడదు" అనే పద్ధతిలో విద్యార్థులను తయారు చేయబోతున్నారు-వారు తీసుకున్న steps తప్పు అయితే తప్పు అని చెప్పాలి గాని "రాబోయే ప్రీ యూనివర్సిటీ విద్యార్థులకు ఏదో బాధ జరుగుతుందని వారికి జీతాలు హెచ్చు చేయకూడదని చెప్పే హక్కు వీరికేమి ఉన్నది" అనేరకంగా వాదించటం, అది నేను ఎక్సైజుగారి దగ్గరనుంచి ఆశించలేదు. కేవలం స్వార్థం కోసమే కాదు, మనిషి జీవించేది, న్యాయంకోసం కూడ జీవిస్తాడు. అందుచేత యిది "యితరులకు అన్యాయం జరుగుతుందని మాట్లాడ కూడదు" అనే సిద్ధాంతానికి దిగటం తప్ప యింకొకటికాదు. ఆ సిద్ధాంతానికి నేను ఏ మాత్రం అంగీకరించ జాలను. నేనేకాదు, ఎక్సైజుగారు కూడ జాగ్రత్తగా ఆలోచిస్తే తమ అభిప్రాయాన్ని మార్చుకుంటారని భావిస్తున్నాను. వారు పేరు చెప్పక పోయినా ఏవో కొన్ని పొలిటికల్ పార్టీసు దీని వెనకాల ఉండి రెచ్చగొడుతున్నాయని చెబుతున్నారు. ఇది ఏ పొలిటికల్ పార్టీకి సంబంధంలేకుండ ఎకడమిక్ విషయంగా చూడమని అంటున్నారు. మేము ఆ దృష్టితోనే చూస్తున్నాము. కాని ఏవో కొన్ని పొలిటికల్ పార్టీస్, వెనక ఉన్నవనే insinuation ఎక్సైజుగారు చేస్తున్నారు. అది చేయకుండ మిగిలిన మెరిట్సులోకి పోతే బాగుండేది. అయితే మెజార్టీగల కాంగ్రెసు పార్టీ దీనిలో ఉన్నది. ప్రభుత్వానికి సలహాలు యిస్తూ ఉంటుంది. అటువంటి కాంగ్రెసు పార్టీ రాజకీయ పార్టీ కాదా? అది ఏమి చేసినా రాజకీయాలతో సంబంధంలేదు అంటే, ఆ కొత్త సిద్ధాంతాన్ని

మమ్మల్ని నేర్చుకోమంటే, మళ్లీ యూనివర్సిటీలకు వెళ్ళి వారినుంచి నేర్చుకోవాలి గాని యింకొకటికాదు. అనవసరంగా ఎవరో పార్టీలువచ్చి రెచ్చ గొట్టాయి, కమ్యూనిస్టు పార్టీ వెనకాలఉండి రెచ్చగొడుతోంది అనుకుంటే కమ్యూనిస్టు పార్టీకి యిక్కడ యింత పలుకుబడి ఉన్నది అనే సంగతి మొట్ట మొదటిగా వారు చెబుతుంటే వింటున్నాము. హైదరాబాదు విద్యార్థులను కమ్యూనిస్టు పార్టీ influence చేసే పరిస్థితి ఉన్నదని ఏ మంత్రిగారైనా నమ్ముతున్నారా? లేక వాదనకోసం, విద్యార్థులకుగల న్యాయమైన హక్కును గుర్తించుటకు నిరాకరించి, కమ్యూనిస్టు పార్టీ అనే పెను భూతాన్నే చూపించి "give a mad dog a name and kill it" అనే పద్ధతిలో కమ్యూనిస్టులు వెనకాల ఉండి రెచ్చగొడుతున్నారని విద్యార్థులను అణచి వేయాలనే ఉద్దేశంతో insinuation కు పూనుకుంటే అర్థం ఉన్నది గాని, లేకపోతే ఉస్మానియా విశ్వ విద్యాలయంలో హైదరాబాదు సిటీలో కమ్యూనిస్టు పార్టీకి యింత పలుకుబడి ఉందనేది మా మీద ఆపాదించుటలో ఏమీ ఉపయోగం లేదు.

గార్డెన్స్‌కు ఐదు లక్షల రూపాయలు ఖర్చు పెట్టటం లేదని, 30 వేల రూపాయతే ఖర్చు పెడుతున్నామని ఎక్బోటేగారు అన్నారు. నేను ఎక్బోటేగారిని ఒకటే ప్రశ్న వేస్తున్నాను. ఈనాడు యూనివర్సిటీకి 80 వేల రూపాయలు కావలసి వచ్చి ట్యూషన్ ఫీజు పెంచుతున్నారు. రేపు యూనివర్సిటీకి లక్ష రూపాయలు కావలసి వస్తాయి. తర్వాత సంవత్సరం రెండు లక్షల రూపాయలు కావలసి వస్తాయి. ప్రభుత్వం ఇప్పుడు ఇస్తున్నదానికంటె హెచ్చు గ్రాంట్ ఇవ్వలేమని అంటుంది. అటువంటప్పుడు యూని వర్సిటీవారు ప్రతి సంవత్సరము విద్యార్థుల ట్యూషన్ ఫీజు పెంచుకొంటూ పోతారా? అని అడుగుతున్నాను. దానికి ఎందుకు సమాధానం చెప్పరు? యూనివర్సిటీ ఆదాయం పెంచుకోటానికి విద్యార్థుల ఫీజు పెంచటం తప్ప మరొక మార్గం లేదని యూనివర్సిటీ, సిండికేట్ అనుకుంటే, విద్యా విధానం అభివృద్ధి ఎలా వీలవుతుంది? యూనివర్సిటీ, సిండికేట్ సభ్యులు ఆ సమస్యను శాసన సభ ముందుకు తీసుకువచ్చి, శాసనసభ ద్వారా తమకు హెచ్చు గ్రాంట్ కొరకు ప్రభుత్వంతో దెబ్బలాడవలసి ఉంటుంది. అంతేగాని యూనివర్సిటీ ఆదాయం పెంచుకొనుటకు ట్యూషన్ ఫీజు పెంచి స్టూడెంట్స్ నుంచి డబ్బు రాబట్టుకోవటంతప్ప, తమకేమీ మరొక మార్గం కనబడటంలేదని చెప్పటం ఏ మాత్రం సరైంది కాదు.

శ్రీ ఎక్బోటేగారు విద్యార్థులు యూనివర్సిటీ ఆస్తికి ఎంత నష్టం కలుగ జేసింది, ఎన్ని అద్దాలు బెంచీలు పగులకొట్టింది చెప్పారు. విద్యార్థులు చేసిన దానిని మేము బలపరుస్తున్నామని కాదు. అదంతా విద్యార్థులే చేశారని అంటారా? విద్యార్థులే అదంతా చేశారని మంత్రిగారుగాని, ఎక్బోటేగారుగాని అనగలరా? విద్యార్థి నాయ

కులు అక్కడ ఉండి ఆ పనంతా చేయించారని అనగలరా ? లేదు. కొంతమంది రాళ్లు వేశారని దీపాలు బ్రద్దలు కొట్టారని చెప్పి, వారు చేస్తున్న ఉద్యమం తప్పు అని గాని, వారి ఉద్యమం తప్పుడు మార్గంలో పోతుందని గాని అనటం సరైంది కాదు. విద్యార్థులు దారిన పోతున్న వేరుసెనగ కాయలబండి ఆపి వేరుసెనగ కాయలు తిన్నారట.-అది మంత్రిగారు చెబుతున్న విషయం. అసలు ఉన్న సమస్య ఏమిటి ? ఆ సమస్యకు ఉన్న సొల్యూషన్ ఏమిటి ? అన్నది ఆలోచించకుండా ఏవో చిన్న చిన్న ఘటనలను గోరంతలు కొండంతలుగా చేసి, కళాశాలలను, స్కూల్స్‌ను మూసివేయటం యీ ప్రభుత్వము యొక్క అసమర్థతను, అశక్తిని తెలియ జేస్తుంది తప్ప వేరు కాదు. ఆ సమస్యను పరిష్కరించలేక ప్రభుత్వం విఫలమైనట్లు స్పష్టంగా కనబడుతున్నది. ఇదివరకు కాంగ్రెస్ సాగించిన ఉద్యమాల్లో అటువంటి సంఘటనలు జరగలేదా ? 1921 లో కానీండి, 32 లో కానీండి, 42 లో కానీండి అటువంటి సంఘటనలు జరగలేదా ? అవన్నీ మహాత్మాగాంధీగారి ఆమోదంతోనే చేశారా ? ఆనాడు పోలీసులు వచ్చినప్పుడు ప్రజలు రెచ్చి పోలేదా ? ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా అవి జరుగుతున్నట్లు భావించి, ఆ ఘటనలను గోరంతలు కొండంతలుగా చేసి చూపించటం అసలు సమస్యను ప్రక్కదారికి నెట్టటానికి ప్రయత్నించటమే తప్ప మరొకటి కాదని మనవి చేస్తున్నాను. మంత్రిగారు అసలు సమస్యా పరిష్కారానికి ప్రయత్నమే చేయలేదు.

ఎక్బోటేగారు "మేము ఎంతో బాధతో, రిలక్టెన్స్‌తో ట్యూషన్ ఫీజు పెంచాము. అంతకంటే మాకు వేరే మార్గం లేకపోయింది. మా వద్దకు వచ్చిన విద్యార్థులకు మీకేమైనా ఇబ్బంది ఉంటే చెప్పుకోండి. మీకు సిండికేట్ తో చెప్పి ఫ్రీ స్కాలర్ షిప్స్ ఇప్పిస్తాను-అని హామీ ఇచ్చాను. అంతకన్నా మాకేమీ మార్గం లేకపోయింది అని అన్నారు. వారన్న మాటమీద ఎంతవరకు ఉంటారో తెలియదు. మంత్రిగారు అసలు ఆ సమస్య గురించే చెప్పలేదు. ఎడ్యుకేషన్ మినిస్టర్ గారు "దారిన పోతున్న వేరుసెనగ బండి ఆపి వేరుసెనగ కాయలు పిల్లలు తినేశారు. పిల్లలు చెట్టుమీద ఎక్కారు. అని మాత్రం చెప్పారు. పిల్లలు చెట్టు ఎక్కుతారు. గోడలు ఎక్కుతారు. అదెక్కడా ప్రపంచంలో జరగనట్టు ఒక వింతగా మంత్రిగారు చెప్పటం హాస్యాస్పదమైన విషయం. చిన్నప్పుడు మనం కోతి కొమ్మచ్చి ఆట ఆడుకొనేవారం. పిల్లలు చెట్టు ఎందుకు ఎక్కారని విద్యామంత్రిగారు అనటం అది ఒక బ్రహ్మాండమైన విషయంగా ప్రపంచంలో ఎక్కడా జరగకుండా, ఒక్క హైదరాబాద్ నగరంలో మొన్న 19 వ తారీఖున ఒక ఏకాంక నాటకం జరిగినట్లుగా చిత్రించి చెప్పటం సరైనది కాదు. పిల్లలు చెట్లు ఎక్కితే పోలీసులు లాఠీలతో వారిని బెదరించి క్రింద పడేశారు. చిన్న బిడ్డలను బెదరించటం న్యాయమేనా ? తెల్లదుస్తులతో పోలీసులు చెట్టులెక్కి, నెమ్మదిగా చిన్న పిల్లలకు చెప్పి,

నెమ్మదిగా క్రిందకు దించటానికి బదులు; లాఠీలతో వారిని బెదరించటమా ? నిజాం కాలేజీలు పెద్ద పిల్లలమీదనే పోలీసువారు లాఠీచార్జి చేశారు. చెవుడు మూగ విద్యార్థులను కొట్టేశారని మంత్రిగారు అంటున్నారు. అది ఎవరైనా సమర్థిస్తున్నారా ? దానిని విద్యార్థులెవరైనా సమర్థిస్తున్నారా ? దానిని విద్యార్థులే చేశారని అనగలరా ? కొన్ని విధ్వంసక కార్యక్రమాలు చేయాలనే ఉద్దేశంతోనే యీ ఉద్యమం వచ్చిందని అంటారా? కొన్ని దురదృష్ట ఘటనలు జరిగాయి. అందుకు విచారిస్తున్నాము. విద్యార్థి నాయకులు అక్కడ ఉండి అటువంటి ఘటనలు జరగకుండా ఉండటానికి విశ్వప్రయత్నం చేసినట్లు మంత్రిగారికి తెలుసు. అయినా కొన్ని దురదృష్ట ఘటనలు జరిగాయి. ఉన్నటువంటి సమస్యను పరిష్కరింపకుండా, స్కూల్సును, కళాశాలలను మూసివేయటం ప్రభుత్వం యొక్క అసమర్థతను తెలియజేస్తుంది. అసలు సమస్యను ఏరకంగా పరిష్కరించాలి అన్నది ఆలోచించకుండా యీ ఘటనలు గురించి చెప్పినందువల్ల ప్రయోజనంలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం యీ జీతాల పెంపుదలను ఆపుచేయాలని కోరుతున్నాను. ఇక ముందు ఎప్పుడైనాసరే, ఏ యూనివర్సిటీ అయనాసరే, ఏ కళాశాల అయినాసరే, విద్యార్థుల జీతాలను పెంచవలసిన సమస్య వస్తే, శాసనసభ ఆమోదం పొందకుండా చేయటానికి వీలులేదని ఒక సవరణ చేస్తూ విశ్వ విద్యాలయాల సవరణ బిల్లు ప్రభుత్వం యీ సెషన్‌లోనే ప్రవేశపెట్టి పాస్ చేయాలని కోరుతున్నాను. ప్రభుత్వం ఆ బాధ్యత తీసుకుకోవాలని కోరుతున్నాను.

ఏ విద్యార్థి అయినా వచ్చి నేను ఈ జీతం కట్టలేను అని చెపితె మినహాయింపు చేస్తాము అని చెప్పారు. ఏ షరతుల క్రింద మినహాయింపు చేస్తారో చెప్పలేదు. వారు చెప్పినది అంతాయింతే. ఏ విద్యార్థి అయినా నాదగ్గరకు గాని, Syndicate సభ్యుల దగ్గరకు గాని, Vice-Chancellor దగ్గరకుగాని వచ్చి "నేను ఈజీతం కట్టుకోలేను" అని నోటిమాట ద్వారా గాని లేక application ద్వారాగాని చెపితే వాళ్ళకు మినహాయింపు చేస్తాము అన్నారు. నోటిమాట గాకుండా అప్లికేషనే పెట్టుకుంటారే అనుకోండి. ఈ రాజీకి మాకేమి అభ్యంతరం లేదు. విద్యార్థులు మేము కట్టుకోలేము, మినహాయించండి అని application పెట్టుకుంటే విశ్వవిద్యాలయానికి గౌరవం ఉంటుంది. Application పెట్టుకున్న వాళ్ళకంతా exemption యిస్తాము అనే రీతిగా Syndicate తరఫున వాగ్దానం చేయకుండా మంత్రి వర్గమే చట్టం చేస్తామని చెపితే University చేయగలిగింది ఏమీలేదు. ఆ రెండు పద్ధతులను వారు అంగీకరించినట్లయితే మనం ఎవరము శిలవాల్సిన అవసరం లేదు. రేపటినుంచే విద్యార్థులు school కు పోతారు. ముఖ్య మంత్రిగారు, విద్యామంత్రిగారు Vice-Chancellor కూర్చొని ఈ సమస్యను పరిష్కరించండి అని చెప్పారు. అది పత్రికలలో కూడ పడింది. అవునని వారే అంగీకరించారు.

Syndicate unanimous గా తీర్మానం చేసినది అని వారు చెప్పారు. రీజనల్ కమిటీ కూడ ఏకగ్రీవంగా చేసినది. అందులో మంత్రులు ఉన్నారు. Senate సభ్యులు ఉన్నారు. Syndicate సభ్యులు ఉన్నారు. ఎవరు కూడ దీనిని వ్యతిరేకించిందిలేదు. ఇదికూడ వాస్తవమైన విషయం ఇందాక మీరు ప్రశ్న అడిగారు. Syndicate, Senate ఏకగ్రీవంగా జీతాలు పెంచమని చెపితే దానిని చర్చించేదానికి వీలు ఉంటుందా ? అని. తెలంగాణా రీజనల్ కమిటి ఉస్మానియా యూనివర్శిటీలో ఉంచే Syndicate సభ్యులతో ఉంచిన సభలో దీనిని ఏకగ్రీవంగా ఆమోదించిన తరువాత....

మిస్టర్ స్పీకర్ : డాక్టర్ చెన్నారెడ్డి శ్రీ ఎక్బోటేగారు రీజనల్ కమిటిలో ఉంటిరా ?

శ్రీ రావి నారాయణరెడ్డి : శ్రీ చెన్నారెడ్డిగారు తేనిమాట నిజమే. గాని నేను వెళ్ళి ఆ తీర్మానాన్ని వారితో చర్చిస్తే నాకేమి అభ్యంతరం లేదు అని చెప్పారు,

*Sri Gopala Rao Ekbote* : He did not meet me.

*Sri R. Narayana Reddy* : I met Mr. Chenna Reddy. I am not speaking Mr. Gopalrao Ekbote.

*Mr. Speaker* : Even he is an important Member of the Syndicate.

*Sri D. Sanjivayya* : There is a small annuncement. Mr. Mir Ahmed Ali Khan from the University sends word that an agreement has been reached between the Vice-Chancellor and the students just now and that it is being signed. He is bringing a copy of it. (Cheers).

శ్రీ పి. సుందరయ్య : ఇప్పుడు శ్రీ ఎక్బోటేగారు చేసిన సూచనను Vice-Chancellor, విద్యార్థులు అంగీకరించి ఉంటే మాకేమి ఇబ్బంది లేదు. ప్రభుత్వం తరఫునుంచి వారి సూచన గురించి "ఏ విద్యార్థి అయినా జీతం కట్టుకోలేమని application పెడితే మినహాయింపు చేస్తాము" అని ప్రకటన చేస్తే సరిపోతుంది. అలా చేయాలని ముఖ్య మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : ఇది adjournment motion క్రింద రాదు. Adjournment motion is like a special censure. Govern-

ment must be responsible for the act. It is something like an emergency motion of censure. గవర్నమెంటు తప్పు చేయాలి ఇందులో గవర్నమెంటు తప్పులేదు. రెండు stages ఉన్నాయి. జీతాలు పెంచడం ఆ సంగతి గవర్నమెంటుకు ఏమి సంబంధం లేదు. It is the concern of the University authorities - Senate and Syndicate ఏకగ్రీవంగా తీర్మానం చేసుకున్నారు. అందువల్ల గవర్నమెంటు వద్దు, వద్దు అని చెప్పడానికి ఏమి అధికారం లేదు. ఇకపోతే పిల్లల జీతాలు కట్టగలరా, కట్టలేరా అనే విషయం ఉన్నది అవన్నీ యిప్పుడు నేను adjournment motion అవసరం లేకుండా ఉండేటందుకు discussion కు అవకాశం యిచ్చాను. ఈ విషయములన్నీ Syndicate, Senate, రీజినల్ కమిటివారు ఆలోచించుకోవచ్చు. ఇదివరకు Deputy Chief Minister గారు Statement యిచ్చారు. ఇవన్నీ ఆలోచించి న్యాయం ఏదో అది చేయండి. ఇందులో పార్టీ రాజకీయాలప్రసక్తి లేదు. We all sympathise with the students and their parents, University వారు, వారి కష్టసుఖాలు వారే చూసుకోవాలి. From time to time they change their regulations regarding fees and other things. దానిలో మనం కలుగజేసుకొని అవును, కాదు అని అసెంబ్లీలో చర్చించడం న్యాయం కాదు. వీలు లేదు. రెండవది, Strike has spread to other colleges and high schools. High schools నుంచి lower schools కు వచ్చినది. అట్లా పిల్లలందరిని అల్లరి చిల్లరగా తిరగనివ్వడం కంటే స్కూళ్ళు కొన్నాళ్ళు మూసివేయడం better method గా నాకు కనబడ్డది. పోలీసులను మాత్రం ఎట్లా నమ్మగలాము? పిల్లలపై రాళ్లు వేస్తే వాళ్ల దెబ్బలు తినడం మనకు యిష్టం వుండదు. On the whole, there is nothing to say against the action of the Government. It is only a question with the Senate and Syndicate. Leader of the Opposition is a responsible gentleman. Speeches అన్నీ విన్నాము. Regional Committee వారు విన్నారు. తక్కిన వారంతా విన్నారు. ఒదో ఒకవిధంగా చేయండి. If it is agreed, all the better. I disallow the adjournment motion.

శ్రీ రావి నారాయణరెడ్డి : మాకు కావలసింది అయిపోయింది.

మిస్టర్ స్పీకర్ : నేను అందుకోసమే adjournment motion క్రిందికి తీసుకురాకుండా అన్నీ తెలుసుకుంటే సరిపోతుందని అలా చేశాను.

శ్రీ ఆర్. నారాయణరెడ్డి : విద్యార్థులకు, Vice-Chancellor గారికి ఏదో ఒడంబడిక అయింది అని ముఖ్య మంత్రిగారు చెప్పారు.

మిస్టర్ స్పీకర్ : I request the hon'ble Chief Minister to announce it later. విద్యాశాఖ మంత్రిగారు ఎప్పుడో ఒకప్పుడు announce చేస్తారు. I request the members of the Syndicate to kindly understand the feelings of this House and then do whatever is reasonable and right and proper. We cannot force the University to act in a particular manner. గవర్నమెంటును 80 వేలు, 90 వేలు యివ్వమంటే ఎట్లా. గవర్నమెంటుకూడ యిస్తే యివ్వండి. ఇది particular question కాబట్టి ప్రతిదానికి గవర్నమెంటు యిస్తూ ఉంటే ఎట్లా కుదురుతుంది. It is a question concerning the students. That is why I have given much time for Member to express their feelings. I, therefore, disallow the adjournment motion.

## *PAPERS LAID ON THE TABLE OF THE HOUSE.*

*Report of the Andhra Pradesh Public Service Commission for the period from 1st April 1958 to 31st March 1959.*

*Sri D. Sanjeevayya :* Sir, I beg to lay on the Table a copy of the Report of the Andhra Pradesh Public Service Commission for the period from 1st April, 1958 to 31st March 1959 and also a copy of the Memorandum explaining the reasons for deviation from the Commission's advice in two cases.

(1) Amendments to the Madras Public Service Commission Regulation, 1950. G.O.Ms.No.457, General Administration (Services-A) dated 12—4—1961.

*Sri D. Sanjeevayya :* Sir, I beg to lay on the Table a copy of Notification issued with G. O. Ms. No. 457, General Administration (Services-A) dated 12—4—1961 making an amendment to the Madras Public Service

Commission Regulations, 1950 as adapted in Andhra Pradesh in accordance with Clause (5) of Article 320 of the Constitution.

(2) G. O. Ms. No. 461, General Administration (Services-A) dated 13—4—1961.

*Sri D. Sanjeevayya*: Sir, I also beg to lay on the Table a copy of Notification issued with G. O. Ms. No. 461, General Administration (Services-A) dated 13—4—1961 making an amendment to the Madras Public Service Commission Regulations, 1950 as adapted in Andhra Pradesh in accordance with Clause (5) of Article 320 of the Constitution.

(3) G. O. Ms. No. 462, General Administration (Services-A) dated 3—4—1961.

*Sri D. Sanjeevayya* : Sir, I beg to lay on the Table a copy of Notification issued with G. O. Ms. No. 462, General Administration (Services-A) dated 13—4—1961 making an amendment to the Madras Public Service Commission Regulations, 1950 as adapted in Andhra Pradesh in accordance with Clause (5) of Article 320 of the Constitution.

(4) G. O. Ms. No. 515, General Administration (Services-A) dated 22—4—1961.

*Sri D. Sanjeevayya*: Sir, I further beg to lay on the Table a copy of notification issued with G.O.Ms. No. 515, General Administration (Services-A) dated 22-4-1961 making an amendment to the Madras Public Service Commission Regulations, 1950 as adapted in Andhra Pradesh in accordance with Clause (5) of Article 320 of the Constitution.

Draft Amendment to Rule 8-A of Schedule IV of the Madras District Municipalities Act, 1920.

*Sri D. Sanjeevayya*: Sir, I beg to lay on the Table under Section 305-A of the Madras District Municipalities Act, 1920, the following draft amendment to Rule 8-A of Schedule IV to the Act, proposed to be made in exercise of powers conferred by sub-section (1) of Section 305 of the said Act.

## DRAFT AMENDMENT

1. In the said schedule in Rule 8-A, for the words and figures "Assessment books under rule 8", the words and figures "Assessment books under sub-rule (1) of Rule 8" shall be substituted.

2. This amendment shall be deemed to have come into force from the 20th day of March, 1956.

*Mr. Speaker*: Papers laid on the Table.

(Smt. T. Lakshmikantamma in the Chair)

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య: డిస్కషన్ లేకుండానే ఓటుకు పెడతారా? దీనిపై నేను మాట్లాడవలయుననుకుంటున్నాను.

శ్రీ పి. సుందరయ్య: దీనిని రేపటికి వాయిదా వేయవలసిందిగా నేను కోరుతున్నాను.

శ్రీ డి. సంజీవయ్య: అలాగే చేయవచ్చు. దీనిని నేను వారికి అందజేస్తాను. వారు చదువుకొనివచ్చి, ఉపన్యాసాలు అయిపోయిన తరువాత సమాధానం చెబుతారు.

This may be taken up tomorrow after general discussion.

*Temporary Chairman*: We shall take this up tomorrow.

### *Andhra Pradesh Ceiling on Agricultural Holdings Rules, 1961.*

*The Deputy Chief Minister (Sri K. V. Ranga Reddy)* : I beg to lay on the Table under sub-Section (2) of Section 24 of the Andhra PradeshCeiling on Agricultural Holdings Act, 1961 a copy of the Andhra Pradesh Ceiling on Agricultural Holdings Rules, 1961 published in the Andhra Pradesh Gazette Rules Supplement to Part I dated 19-5-1961.

*Temporary Chairman :* Papers laid in the Table.

### *MOTION RE: EXTENSION OF TIME FOR THE PRESENTATION OF THE REPORT OF THE JOINT SELECT COMMITTEE ON THE ANDHRA PRADESH TENANCY BILL, 1960.*

*Sri K. V. Ranga Reddy* : I beg to move:

"That the time for the presentation of the Report of the Joint Select Committee on the Andhra Pradesh Tenancy Bill, 1960 be further extended upto 30th November, 1961".

*Temporary Chairman* : Motion moved.

*Sri P. Sundarayya* : I beg to move the following amendment to the motion moved by the Deputy Chief Minister. Substitute the following for the motion moved, namely, "That a new Joint Select Committee be appointed on the Andhra Pradesh Tenancy Bill, 1960, and it shall present its report by 30th September, 1961, to this House".

*Temporary Chairman* : Amendment moved.

శ్రీ పి. సుందరయ్య : అధ్యక్షా, ఇక దానికి కారణాలు చెబుతాను. దాదాపు ఒక సంవత్సర కాలముపైగా యిది యీ విధముగా వస్తున్నది. కొంత కాలము సాక్ష్యము తీసుకొనడానికి వెళ్ళడమువలన ఆలస్యమైనది. ప్రధానమైన ఆలస్యానికి మాత్రం అది కారణం కాదు. గత బడ్జెటు సమావేశములోనే దీనిని తీసుకరావలయునని వారు చెప్పారు. అయితే యీ శాసనసభలో ప్రవేశపెట్టిన చెట్ట బిల్లులో వున్న నాలుగు ప్రధానాంశాలను తీసిపారవేసి దానికి ఇంకో రూపం యిచ్చే ప్రతిపాదనలు మంత్రివర్గం తరఫున రూలింగ్ పార్టీ అక్కడ సవరణలు ప్రతిపాదించడం జరిగింది. ఆ సవరణలు ప్రభుత్వం యొక్క సవరణలా ? అని మేము సెలెక్టు కమిటీలో అడిగాము. అందుకు మాత్రం మంత్రిగారేమీ సమాధానం చెప్పరు. ఆ సవరణలన్నీ శ్రీ కృష్ణంరాజ బహదూర్ గారి పేర, రామకృష్ణరాజుగారి పేర ఇవ్వబడ్డాయి. ప్రభుత్వం సవరణలను ప్రతిపాదించవచ్చు, వారికి హక్కు వుంది. కాని అందుకు మంత్రివర్గం ఆమోదించిందా ? లేదా అనే విషయాన్ని చెప్పమంటే ఆ సవరణలు వచ్చినప్పుడు మంత్రివర్గం యొక్క దృక్పథం మీకు తెలుస్తుంది గదా అని అక్కడ అధ్యక్షులుగానున్న మంత్రి రంగారెడ్డి గారు చెప్పారు. మాకు యింకొక మార్గంలేదు. లేకపోయినట్లయితే క్రిందటిసారి జులైలో వాయిదా కోరినప్పుడే నేనీ విషయాన్ని తీసుకువచ్చి వుండేవాడిని. కాని అధ్యక్షులుగావున్న రంగారెడ్డిగారు మాకు ప్రభుత్వం యొక్క దృక్పథం ఏమిటో తెలియజేయలేదు. అందువలన ఆ పరిస్థితిలో మాకేమీ ప్రభుత్వం యొక్క దృక్పథం తెలియలేదు.

(Mr. Speaker in the Chair).

ఆ తరువాత జూన్ సమావేశంలో ఆ సవరణలు వచ్చినప్పుడు ప్రభుత్వం యొక్క వైఖరి ఏమిటో బయటపడింది. బిల్లులో—కౌలు రేటు మాగాణిభూములలో మొత్తం పంటలో నాలుగోవంతు, ఖుష్కి-మోట ఏతంతో నీరుతోడుకొని పండించే భూములలో అయిదవ వంతు అని వుంది.

తెలంగాణాలో మెట్టభూములకు యింకా తక్కువ వున్నది. అసలు దీనిని బిల్లులోనే పెంచడం జరిగింది. కాని రామకృష్ణరాజుగారు, కృష్ణంరాజు బహదూర్ గారు యిచ్చిన సవరణలవల్ల మెరకభూములలోను మామూలు మాగాణి భూములలోను పండిన పంటలో 3వ వంతు భూకామందుకి రావాలని సవరణ తెచ్చారు. దానికి మంత్రిగారు ఓటుచేయలేదనుకోండి, చైర్మనుగా ఓటుచేయరు. కాంగ్రెసుపార్టీ సభ్యులంతా దీనిని ప్రభుత్వ సవరణగా ఓటుచేయడం జరిగింది. మంత్రి రంగారెడ్డిగారు

"యిది ప్రభుత్వ దృక్పథంకాదు; మీరు దీనికి వ్యతిరేకంగా పోతున్నారని ఏమీ చెప్ప లేదు. అందువల్ల అది ప్రభుత్వ నిర్ణయమేనని మేము అనుకోవలసి వచ్చింది. అట్లా కాకపోతే, ప్రభుత్వం తెచ్చిన basic principle కి వ్యతిరేకంగా సెలెక్టు కమిటీలో వారి పార్టీవారు ఓటు చేసినప్పుడు ప్రభుత్వం time extension కోసం కాదు రావలసినది; మేము సెలెక్టు కమిటీలో పొరపాటుగా యీ సభ్యులను వేశాము. వీరు ప్రభుత్వం అభిప్రాయానికి వ్యతిరేకంగా ఓటు చేశారు, అందువల్ల యీ విధంగా సెలక్టు కమిటీలో పాస్ అయిన బిల్లును శాసనసభలో పెట్టడం నిష్ప్రయోజనం, అందువల్ల యీ సెలక్టు కమిటీ రద్దు చేయాలి, వేరే ఒక సెలెక్టు కమిటీని వేస్తాము అనే విధంగా చేవాలి, ఇది అసలు (నేను తెచ్చేది) మంత్రివర్గం వారే తేవలసిన సవరణ. పండిన పంటలో 3వ వంతు మక్తా వుండాలని యిద్దరు కాంగ్రెసు సభ్యులు తెచ్చిన సవరణ ప్రధానంగా కాంగ్రెసు సభ్యుల ఓటుతో పాస్ అయింది. దానిని ప్రభుత్వం కాదన లేదు. ఈ సెలెక్టు కమిటీ మాకు వ్యతిరేకంగా తయారయినది కాబట్టి కొత్త కమిటీని వేస్తామని కాని మొదట పొరబాటు చేశామని కాని మంత్రివర్గం అనుకోకపోతే యిది ప్రభుత్వ సవరణ క్రిందనే మేము భావించాలి. ఇదొకటె కాదు; ఇదే ప్రభుత్వ సవరణ అయితే మిగిలినవి కూడ అదేమాదిరిగా అనుకోవలసి వుంటుంది. 6 ఏండ్లుగా కౌలుకు చేసుకొంటున్నవారికి protected tenancy యిచ్చి resumption అధికారం యిస్తున్నప్పుడు రక్షిత కౌలుదారుకు ఒక basic holding వరకైనా వుంచి మిగిలిన మాత్రం సొంతసేద్యానికి తీసుకోవాలనేది తెలంగాణా బిల్లులో వుంది. ఇక్కడ ప్రతిపాదించిన బిల్లులో కూడ కొంతవరకు వున్నది. దీనిని పూర్తిగా రద్దుచేస్తూ యింకొక సవరణ తెచ్చారు.

"A person shall be deemed to be a protected tenant in respect of any land if he has held any land as a tenant continuously for a period of not less than six years immediately before the first day of April, 1960 under a person owning more than the ceiling area."

మూడు family holdings కంటె ఎక్కువ వున్న వారివద్ద 6 ఏండ్లుగా కౌలుకు చేస్తుంటేనే protected tenancy అవుతుంది. అంతకంటె తక్కువ వున్న వారికి లేదు. ఆంధ్ర సీలింగు చట్టం ప్రకారం ఒకవ్యక్తి 54 ఎకరాల మాగాణి వుంచుకోడానికి లేకపోతే సుమారు 300 ఎకరాలు మెట్ట వుంచుకోడానికి, కుటుంబం అయితే 200 ఎకరాల మామూలు మాగాణి వుంచుకోడానికి అవకాశం వుండదనుకోండి.

అంత భూమికిమించి వున్నప్పుడే రక్షిత కౌలుదారీ వస్తుంది. 4 1/2 family holdings కంటె ఎక్కువ భూమి వుంటే ప్రభుత్వమే తీసేసుకుంటుంది; ఇక కౌలుకు సాగుచేసే సమస్య ఎక్కడిది? అందువల్ల రక్షిత కౌలుదారీ కేవలం మాటలలోనే వుంటున్నది. ఇది ఆచరణలో రక్షిత కౌలుదారీ లేకుండాచేసే సవరణ. ఆంధ్ర ప్రాంతంలో యిప్పుడు లేదుకదా; లేనిహక్కులు ఎందుకు యివ్వాలనుకుంటే అది న్యాయమా అన్యాయమా అనేది వేరే చూసుకోవచ్చు.

తెలంగాణాలో యిప్పుడున్న చట్టాన్ని కూడ మార్చే విధంగా యీ సవరణ ధోరణి కనుపిస్తోంది.

సొంత వ్యవసాయానికి తీసుకుని చేసుకోకపోతే ఆ భూమి తిరిగి టెనెంటుకు రావాలి, అతనికి రక్షిత కౌలుదారీ హక్కు వస్తుంది.

"The tenant from whom the land was resumed may apply to the Tahsildar for an order directing that he shall be restored possession of the land on the same terms and conditions on which he held it immediately before such resumption".

Then the amendment says: "When a landlord who has resumed any land under Section 14 or Section 30 does not within one year from the date of such resumption cultivate such land or having commenced such cultivation discontinues the same within 5 years of the said date, then the land will revert back".

దానిని బట్టి protected tenancy ఎట్లా వస్తుంది? 3 వ వంతో 4 వ వంతో సగమో యిచ్చే షరతుల క్రింద రెండు, మూడేళ్లు కౌలుకు తీసుకునే హక్కు తప్ప యింకొక హక్కు లేకుండా యీ క్లాజు పెట్టడం జరిగింది.
ఇక exemptions కు సంబంధించి వున్నది.

"Lands held by religious, charitable and educational institutions."

ఇది మన బిల్లులో లేదు. ఆంధ్ర ప్రాంతం గాని; తెలంగాణా ప్రాంతంగాని దేవాదాయ, ధర్మాదాయ భూములకు ఎట్టి మినహాయించుట లేకుండా వర్తిస్తుందని బిల్లులో వున్నది. కాని Cabinet mandate ప్రకారం కాంగ్రెసు పార్టీ తరపున యిచ్చిన సవరణల వల్ల దేవాదాయ, ధర్మాదాయ భూములలోని కౌళ్ళకు యిది వర్తించనే వర్తించదు. వారెంత కౌలు అయినా తీసుకోవచ్చు. ఎప్పుడైనా ఎవరినైనా తొలగించవచ్చు. కౌలుదార్లకు హక్కులు లేకుండా చేయడం జరుగుతోంది. ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలలో యీ దేవాదాయ ధర్మాదాయ భూములకు రక్షిత కౌలు దారీ చట్టం వర్తించ విధంగా బిల్లు తెచ్చారు. సవరణలు వచ్చేటప్పటికే వాటిని పూర్తిగా మినహాయించడం జరిగింది. ఈ రీతిగా శాసనసభ ముందు, ప్రజలముందు కొన్ని ముఖ్యమైన క్లాజులతో, ప్రభుత్వం, cabinet లో చర్చించి, ప్రతిపాదించిన నిర్ణయాన్ని సెలక్టు కమిటీలోనికి తెచ్చినప్పుడు యీ సవరణలు తెచ్చి దాని స్వభావాన్నే మార్చడం జరిగింది. అటువంటప్పుడు ప్రభుత్వం పార్లమెంటరీ పద్ధతిని, ప్రజలకు గౌరవించేటట్లయితే ఆ సెలక్టు కమిటీలో నిర్ణయించిన బిల్లుతో రాకుండా, మేము ఆ బిల్లుతో proceed కాదలచుకో లేదు, కొత్త బిల్లును తెస్తాము అని దానిని కూడ యింకొక సెలక్టు కమిటీకి పంపించాలి. అది మంచి సాంప్రదాయం.

కౌలు దార్లకు కొన్ని హక్కులు కల్పించే బిల్లు తెచ్చారు. ఒక బిల్లు తేవడం, circulate చేయడం, 5, 6 నెలలు చర్చించడం, అసెంబ్లీలో చర్చలు జరపడం జరుగుతుంది. Reasonable principles అని అందరం అంగీకరిస్తాము. అటువంటి దానిని select committee లో కొద్దిగా అటో యిటో మార్చగలము కాని పూర్తిగా తలక్రిందలు చేయలేము. అది సరైనది కాదు. ఒక principle ను అంగీకరించిన తరువాత select committee లో దానిని improve చేయాలి కాని అసలు సిద్ధాంతాన్నే మార్చడం పనికిరాదు. ఉన్న హక్కులను విస్తృతం చేయాలి కాని ఊడబెరికే సవరణలు తేవడం సరైనదికాదు. అటువంటి సవరణలు తెస్తే ఆ సెలక్టు కమిటీ శాసనసభ ఉద్దేశాలను నెరవేర్చ లేదన్నమాట, వాటిని ప్రభుత్వం వ్యతిరేకించక పోయినప్పుడు వాటిని ప్రభుత్వం అంగీకరించడం తప్ప యింకొకటి కాదు అనుకోవలసి వుంటుంది. ఈ శాసనసభ వేదికలోకి వచ్చి మనమంతా అంగీకరించిన ప్రిన్సిపల్ లేదు. సెలెక్టు కమిటీలో జరుగుతున్నదిలేదు. అందువల్ల దీనికి time యివ్వడం వృథా కాబట్టి కొత్త సెలెక్టు కమిటీని వేసుకొని సెప్టెంబరు ఆఖరులోగా పూర్తిచేయమని చెప్పవలసి వుంటుంది. ఇందులో 30 నవంబరు వరకు time కావాలని అడిగారు. అప్పుడే ఎన్నికలు వస్తున్నాయి. జనవరినెల నుంచి nominations వేసుకోవాలి. ఇప్పటికే

ఎన్నికలు వాతావరణం వచ్చింది. డిసెంబరు నెలనుంచి ఎన్నికల ప్రచారం ఆరంభించాలి. నవంబరు 30 అంటే యీ బిల్లును మళ్ళా take up చేసే అవకాశం కొత్త శాసనసభకు తప్ప దీనికి వుండదు. కొత్త శాసనసభలో తెచ్చుకునేటప్పుడు మనం అనుకున్న సూత్రాలకు వ్యతిరేకంగా వున్న select committee ని continue చేయడం వల్ల ప్రజల డబ్బు ప్రభుత్వం డబ్బు దండుగ. గౌ॥ శాసన సభ్యుల కాలం వృధా చేయడం తప్పితే యింకొకటి కానేకాదు. ప్రభుత్వం టెనెన్సీరిఫారం చట్టమును యిప్పుడున్న దానికంటె అభివృద్ధి కరంగా చేయాలనే లక్ష్యంతో వున్నట్లయితే యీ సూత్రాలకు అంగీకరించేవారు కూడిన ఒక కొత్త సెలెక్టు కమిటీని వేసి సెప్టెంబరు నెలాఖరులోగా యీ కార్యక్రమం పూర్తిచేసే ఏర్పాటు చేయాలి. మనం అక్టోబరులో స్పెషల్ సెషను వేసుకొని యీ బిల్లును pass చేస్తే ఉపయోగం వుంటుంది.

ప్రభుత్వం ఆరకంగా చేయగలిగితే క్రొత్త సెలక్టు కమిటీని సెప్టెంబరు ఆఖరువరకు time ఇచ్చివేయండి. అక్టోబరు నెలలో స్పెషల్ సెషన్ వేసుకుని చట్టాన్ని పాస్ చేయవచ్చును. నవంబరు నెలనుంచి ఎన్నికలలో దృష్టి కేంద్రీకరించవచ్చును. లేదా, ప్రభుత్వం చేయదలచుకొనకపోతే ఊ బిల్లును తీసుకురాదలచుకోలేదని చెప్పవచ్చును. ఈ శాసనసభ జీవితకాలములో ఈ బిల్లు వచ్చేదికాదు కాబట్టి టెనన్సీ రిఫారమ్ వచ్చే మార్చి వరకు వాయిదా వేస్తున్నామని చెప్పి బిల్లును విత్ డ్రా చేసుకోవడమే తప్ప extension కోరవలసిన అవసరమే లేదు. నిజంగా టెనన్సీ రిఫారమ్ కావాలనే ప్రభుత్వానికుంటే క్రొత్త సెలక్టు కమిటీని వేసి సెప్టెంబరు నెలాఖరకు రిపోర్టు ఇవ్వాలని చెప్పి అక్టోబరులో చట్టం పాస్ చేయవచ్చును. లేదా, బిల్లునే తీసుకురాదలచుకోకపోతే శాసనసభను confidence లోనికి తీసుకుని ఎన్నికలై క్రొత్త శాసనసభ వచ్చేవరకు వాయిదా వేస్తున్నామని బిల్లు విత్ డ్రా చేసుకోవలనె తప్ప నవంబరు నెలాకరవరకు extension కావాలనడంలో అర్థం లేదు. ఇప్పటికైనా మంత్రిగారు ఒక నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: డిసెంబరులో మరల సెషన్ ఉంటుందని ప్రభుత్వం అభిప్రాయమా?

శ్రీ డి. సంజీవయ్య: నార్మల్‌గా అంతేకదా. బడ్జెట్ సెషన్, జూన్ జూలైలలో ఒక సెషన్, నవంబరు డిసెంబరులలో ఒక సెషన, నవంబరు నెలాఖరునో డిసెంబరు మొదటి వారంలోనో పెట్టుకోవచ్చును.

శ్రీ కె. వి. రంగారెడ్డి : సుందరయ్యగారి సవరణ రెండు భాగాలు. క్రొత్త సెలక్టు కమిటీ రావాలని ఒక విషయం ప్రభుత్వం బిల్లునకు వ్యతిరేకంగా ఎకో ఎమెండు మెంట్సు తెచ్చారు కనుక ఆ విషయం ఏ చర్యలు తీసుకున్నారనేది రెండవ విషయము క్రొత్త సెలక్టు కమిటీని ఎందుకు ఏర్పాటు చేయాలనే విషయమై కారణాల ఏమీ చెప్ప లేదు. సభ్యులు తమ ఉద్దేశం ప్రకారం అమెండుమెంట్సును తెస్తే సెలక్టు కమిటీని మార్చ డానికి కారణం కాజాలదు. వారికీ సర్వస్వతంత్రమూ ఉన్నది. వారిఅభిప్రాయం ప్రకారం అమెండుమెంట్సును తీసుకురావచ్చు. మంచివి కాకపోతే త్రోసివేయవచ్చును. అమెండు మెంట్సు వచ్చినపుడు వోటింగు ప్రకారం పరిష్కారం అవుతుంది. తమకు ఇష్టంలేని—

శ్రీ పి. సుందరయ్య : On a point of order, Sir. నేను చెప్పేది ఏమి టంటే–5వ వంతు, 4 వ వంతు కవులు రైతుకు చెల్లించాలనే క్లాజును సవరించి మెరక భూములలోను మాగాణి భూములలోను పండిన పంటలో మూడవవంతు కవులు ఉండా లనే సవరణ ఒప్పుకోడం జరిగింది. కాంగ్రెసు సభ్యులు మెజార్టీగా ఉన్నారు కాబట్టి అనుకూలంగా పాసుచేశారు. మంత్రిగారి casting vote అవసరం లేకపోయింది. అక్కడ వోటింగు జరగలేదని అంటున్నారు. House ను mislead చేసే statement చేస్తున్నారు.

శ్రీ కె. వి. రంగారెడ్డి : ఆ మెండుమెంట్సు అన్నింటికి వోటుజరుగలేదు. వాటికి జరిగిన మాట నిజమే జరిగినప్పుడు మంత్రిగారు చేసిన పొరపాటు గవర్నమెంటు చేసిన పొరపాటు ఏమీలేదు. సభ్యులు సవరణ తెచ్చారు. నియమాల ప్రకారం బహుళన అభిప్రాయం ప్రకారం పరిష్కారమైనది. కాస్టింగ్ వోట్ అవసరం రాలేదు. మంత్రిగారు కాస్టింగ్ వోటు ఇవ్వలేదని వారే అంగీకరిస్తున్నారు కనుక మంత్రిగారి అభిప్రాయం తెలియలేదు.

మిస్టర్ స్పీకర్ : ఆ వోటింగు సెలక్టు కమిటీలో జరిగింది. సెలక్టు కమిటీలో జరిగిన సంగతులు ఇక్కడ ఏమీ చెప్పకండి.

శ్రీ పి. సుందరయ్య : మామూలుగా చెప్పకూడదు అనుకోండి, కాని—

మిస్టర్ స్పీకర్ : మూడవవంతు కాబినెట్ అన్నారే కాబట్టి అందరికి తెలిసినదే. సెలక్టుకమిటీలో మీరు ఏమి అనుకున్నారో, ఏమి అయినదో మీరు చెప్పకూడదు, నేను వినకూడదు.

శ్రీ పి. సుందరయ్య : మామూలుగా సెలక్టుకమిటీలో జరిగిన చర్చల విషయం ఇక్కడ తీసుకురాకూడదు అనుకోండి. అది constitutional point. సెలక్టుకమిటీ అనేది శాసనసభ క్రింద ఏర్పడి పనిచేసేది.

మిస్టర్ స్పీకర్ : అలా కాదు. అందులో చాలా చిక్కు ఉంది. అది చాలా రహస్యమైన విషయం. బడ్జెడు సీక్రెట్ అంత గొడవ ఉంది. మరెందుకు? ఇక్కడ ఏమైనా జరిగితే చెప్పండి. మూడవవంతుకు మార్చారు; ఎందుకు మార్చారు; డిసెంబరు తరువాత వచ్చేదా, పెట్టేదా—అనేది ఉంది. మిగతాది ఏమీ చెప్పడానికి లేదు.

శ్రీ పి. సుందరయ్య: బిల్లులో లోపం అని కాదు నేను అనేది, కేబినెట్ అంతా-

మిస్టర్ స్పీకర్ : కావాలంటే క్రొత్తదితీసుకురండి కాని మళ్ళీ extension ఎందుకు అంటాడు.

శ్రీ పి. సుందరయ్య : సారాంశం అంతే అనుకోండి. మూడవ వంతు అని పెట్టించి పాస్ చేసారు. మంత్రివర్గ అభిప్రాయానికి భిన్నముగా snap vote లో అది పాసై వుంటే ఇంకొక బిల్లు తెస్తామని వారే ముందుకు రావలసి ఉండె, అలా రాలేదు. కాబట్టి ప్రభుత్వ వైఖరి ఆ అమెండు మెంటుకు అనుకూలమే అనుకోవలసి ఉంది కాబట్టి ఈ extension ఇవ్వనవసరం లేదని నేనే ముందుకు రావలసి వచ్చింది.

మిస్టర్ స్పీకర్ : మొదటి బిల్లుకు మంత్రివర్గం అభిప్రాయానికి భేదం వచ్చింది. అప్పటినుంచి ఇప్పటివరకు మీలో మీకు కుదరలేదు; 30 వ నవంబరు అంటే ఏమీ లేదని అర్థం—దానిపై మంత్రిగారు ఏమయినా జవాబు చెబుతారా ?

శ్రీ కె. వి. రంగారెడ్డి : బిల్లును కూడా చాలా మార్చినది ఏమీలేదు సెలక్టుకమిటీలో కృషి జరిగింది. స్వయంగా అమెండు మెంటు తెచ్చే ప్రశ్న ఏమీ లేదు. అందుకొరకు ఆపి తరువాత చేయవలసిన అవసరంలేదు.

మిస్టర్ స్పీకర్ : 30 వ నవంబరు వరకు అనడంతో బిల్లును తెచ్చే ఉద్దేశం లేదని అర్థం అవుతోంది. అందుచేత ఈ శాసనసభలో బిల్లు రాదని అనుమానంగా ఉంది.

శ్రీ కె. వి. రంగారెడ్డి : సాధ్యమైనంత వరకు శాసనసభను పిలుస్తూనే ఉన్నాం. సభ్యులందరూ వస్తే పని జరుగుతూనే ఉంది. ఎప్పుడు పిలిచినా బిల్లు పూర్తి అయేవరకు

పని జరపాలనే పిలుస్తున్నాము. సభ్యులు రాకపోవడం వల్లనే ఆలస్యం అవుతోంది కాని ప్రభుత్వ ఆలస్యం ఏమీలేదు.

శ్రీ పి. సుందరయ్య : కాంగ్రెసు సభ్యులే సరిగా రావడంలేదు; అందుచేత క్రొత్త కమిటీని వేయండి. నేను చెప్పే దానికే మీరు వస్తున్నారు.

శ్రీ కె. వి. రంగారెడ్డి : ఒకప్పుడు కాంగ్రెసు సభ్యులవల్ల పని జరుగలేదు; ఒకప్పుడు ప్రతిపక్షసభ్యులవల్ల పనిజరుగలేదు. ఏమైతేనేమి, అనేక కారణాలవల్ల పని జరుగలేదు. గత సమావేశంలో తప్ప, అంతకుముందు సమావేశాలలో అందరు సభ్యులు ఏకగ్రీవంగా కోరడం వల్లనే వాయిదా పడ్డవి. వేరే కారణాలు లేవు. ప్రభుత్వం మాత్రం పనిని ఆపవలెనని ఏ సమావేశాన్ని వాయిదా వేయలేదు. ఇంతవరకు delay అవడానికి సభ్యులే కారణం.

మిస్టర్ స్పీకర్ : సభ్యులంటే ప్రభుత్వసభ్యులుకూడా.

శ్రీ కె. వి. రంగారెడ్డి : నవంబరుకు మేము డేట్ పెట్టామంటే ఆలోపుగానే రిపోర్టు ఇస్తామని అర్థంకాదు. సెషన్ జరిగే అవకాశం ఉంది. ఆలోగా గౌరవసభ్యులు అంగీకరిస్తే బిల్లును పూర్తిచేయవచ్చును. ఈ సమావేశంలోనే సెలక్టుకమిటీ సమావేశం ఏర్పాటు చేద్దాం అనుకున్నా సభ్యులందరూ వీలులేదు, మేము స్టడీ చేయవలసి ఉందని కోరినందువల్లనే ఏర్పాటు చేయలేదు. లేకపోతే మధ్యాహ్నం అయినా సమావేశం పెట్టి పని పూర్తిచేసేవారము. ఇపుడుకూడా అంగీకరిస్తే, ఈ సమావేశంలోనే సెలక్టుకమిటీ మీటింగు పెట్టడానికి సిద్ధంగా ఉన్నాను. ప్రభుత్వం delay చేయడం కారణంలేదు,

సెలెక్టుకమిటీలో ఇప్పుడున్న సభ్యులను మార్చి క్రొత్తవారిని వేయాలన్నారు. కారణం చెప్పలేదు. ఏ సభ్యులున్నప్పటికీ వారి ఉద్దేశ్యం ప్రకారం సవరణ తెచ్చే అధికారం వారికి ఉంటుంది, ప్రొసిజరు ప్రకారం పరిష్కారం జరుగుతుంది కనుక శ్రీ సుందరయ్యగారి amendment అంగీకరించనవసరంలేదని మనవి చేస్తున్నాను.

శ్రీ పిల్లలమఱ్ఱి వెంకటేశ్వర్లు : ఒక చిన్న ఇన్ఫర్మేషను కావాలి. నవంబరులో కూడా ఇది pass కాకపోతే యీ బిల్లు ఏమవుతుంది ? Lapse అవుతుందా ?

మిస్టర్ స్పీకర్ : బహుశా కొత్త అసెంబ్లీలో అది ఉంటుందో ఉండదో చూడాలి.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : స్పీకరుగారు ఉంటారు కనుక శక్రటరీ ఉంటారు కనుక ఆఫీసు ఉంటుంది కనుక plain గా చెబితే మంచిది.

శ్రీ కె. వి. రంగారెడ్డి : మా ఉద్దేశ్యం, దానిని చట్టంగా చేయాలనే.

*Mr. Speaker* : The question is :

"That a new Joint Select Committee be appointed on the Andhra Pradesh Tenancy Bill, 1961, and it shall present its report by 30th September, 1961, to this House.

The amendment was declared to have been negatived.

*Sri P. Sundarayya* demanded a poll.

The House divided thus :

Ayes : 40

Noes : 66

The amendment was negatived.

*Mr. Speaker* : The question is :

"That the time for the presentation of the Report of the Joint Select Committee on the Andhra Pradesh Tenancy Bill 1960 be further extended upto 30th November, 1961.

The motion was declared to have been adopted.

*Sri P. Sundarayya* demanded a poll.

The House divided thus :

Ayes : 66

Noes : 40

The motion was adopted.

## *Business of the House*

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అధ్యక్షా, III Finance Commission Memorandum లో అరవ పేజీలో ఒక wrong statement ఉంది.

మిస్టర్ స్పీకర్ : ఇప్పుడే యిచ్చారు. దానిగురించి చూద్దాం.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : ముఖ్యమైన point ఉంది.

మిస్టర్ స్పీకర్ : ఇప్పుడు అక్కరలేదు, కూర్చోండి.

(Smt. T. Lakshmikantamma in the Chair)

## *MOTION ON ADDRESS BY THE GOVERNOR*

శ్రీ నంబూరి శ్రీనివాసరావు (తాడేపల్లిగూడెం-రిజర్వుడ్) : అధ్యక్షా ! గవర్నర్ గారి ప్రసంగాన్ని అభినందిస్తూ కొన్ని విషయాలను తమద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకు రాదలిచాను. ప్రతిపక్షనాయకులైన కామ్రేడ్ సుందరయ్యగారు ప్రభుత్వాన్ని ఒక ఉష్ట్రపక్షితో పోల్చి సుదీర్ఘమైనప్రసంగాన్ని చేశారు. అయితే ఇది ఉష్ట్రపక్షి వ్యవహారంగా వుందని విషయాన్ని ప్రజలు. ప్రభుత్వంవారు ఎంతవరకు అంగీకరిస్తారో కాని వారి విమర్శనా విధానం చూస్తే మాత్రం తీతువుపిట్ట మాదిరిగా వుంది. తీతువుపిట్ట తన కాళ్ళను ఆకాశంవైపు పెట్టి ఆకాశం యొక్క భారాన్నంతా నేనే మోస్తున్నాను అనే అభిప్రాయం కలిగి వుంటుంది అలాగే మూడుకోట్ల ప్రజానీకం యొక్క ఆర్థిక, సాంఘిక, వైజ్ఞానిక-సమస్తమైన జీవితం అంతా కేవలం కమ్యూనిష్టుపార్టీ వారిపైనే ఆధారపడి వుందని, మిగతా ప్రజలు కాని, మిగతా పార్టీలు కాని వున్నట్లుగా వారికీ ప్రణాళికలు, పద్ధతులు, ప్రజాహిత జీవనం వున్నట్లుగా వారు అంగీకరించకుండా కేవలము ఉతలేత విధానంలోనే వారు ప్రసంగాన్ని కొనసాగించారు, నేను చాల విచారపడుతున్నాను. దేశంలో అనేక రాజకీయ పార్టీలవారు, రాజకీయ సిద్ధాంతాల ద్వారా సంఘాన్ని అభివృద్ధిలోకి తేవాలనుకొనేవారు, సంస్కరించాలనుకొనేవారు, విప్లవాలు తీసుకురావాలని చెప్పి ఎన్నో త్యాగాలు చేసినవారు వున్నారు. ఆధనులు అనేక రూపాలలో దేశానికి సేవ చేస్తున్నారు. వారందరి సేవను ప్రజలు హర్షిస్తున్నారని నేను మనవి చేస్తున్నాను. కాని వారి ఉపన్యాసధోరణిలో మిగిలిన వారందరూ ఏమీ చేయటంలేదనీ, దేశం అంతా అరాచకంలో నడచిపోతోందని, దానిని రక్షించటానికి వారు అవతారం ఎత్తినట్లుగా మాట్లాడటం హాస్యాస్పదంగా కన్పిస్తున్నది. ఈమధ్యనే ఆంధ్ర వారపత్రిక, బ్లిట్జ్, ప్రజామత మొదలైన పత్రికలు గత సంవత్సరం రాజకీయంగా సుడిగుండాలు, అంతఃకలహాలు వున్నప్పటికీ ఈ ప్రభుత్వం ప్రణాళికలలో కాని, ప్రభుత్వం విధానాలలో కాని చాల సక్రమంగా జరిగినవని, ఎవరో ఒకరిద్దరు మహానుభావులు లేనంతమాత్రాన దేశం గొడ్డు పోలేదని, ప్రతి యువకునికి, ప్రతి యువతికి అవకాశం యిస్తే కార్యక్రమాలలో వారి వారి చాతుర్యాన్ని చూపించటానికి అవకాశము వుందని వూహిస్తూ వ్రాశాయి. సుందరయ్యగారు బాలుర విద్యావిధానం గురించి ఎంతో విచారంగా దీనముఃగా వారొక్కరే బాలపాపలపైన ఎంతో అనురాగం కలవారుగా కరుణా సముద్రులైనట్లుగా మాట్లాడారు. ఒకవైపు ధనవంతులనుండి పన్నులు వసూలు చేయాలని చెబుతారు. ఇంకో ప్రక్క భూసంస్కరణలు కావాలంటారు. మరోవైపు డబ్బు కల్గిన వారినుండి, ఇవ్వగల్గిన

వారినుండి వసూలు చేయటం మహాపాతకం అని మాట్లాడ లేరు. ఇవి ఎలా సమన్వయం అవుతాయో నాకు అర్థంకావటంలేదు. విద్యా విధానము చూస్తుంటే పేదలకు స్కాలర్ షిప్స్ హరిజనులకు గిరిజనులకు స్త్రీలకు, బాక్‌వర్డ్ క్లాసెస్‌కు అనేక రకాలయిన ఎడ్యుకేషనల్ కన్సెషన్స్ ఇస్తున్నాము,

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : Point of order, Sir. మంత్రులెవరూ సభలో లేరు.

టెంపొరరీ చైర్మన్ : శ్రీనివాసరావుగారూ, కాసేపు కూర్చోండి, మంత్రులెవరైనా వచ్చేవరకూ.

(Sri D. Sanjeevayya entered the House)

టెంపొరరీ చైర్మన్ : ఒక మంత్రి ఇక్కడ వుండేటట్లుగా మీరు ఆదేశించాలి ముఖ్యమంత్రిగారూ.

శ్రీ డి. సంజీవయ్య : ఉపముఖ్యమంత్రిగారిని ఉండమని చెప్పి నేను బిజినెస్ ఎడ్వైయిజరి కమిటీకి వెళ్ళాను. వారు వెళ్ళారేమో !

శ్రీ నంబూరీ శ్రీనివాసరావు : ఎక్కువ ఉపమంత్రులు వుంటే ఈ ప్రమాదం కల్గి వుండేది కాదేమో ! ఇక విషయానికి వస్తాను. ప్రభుత్వం కేటాయించిన ధనంపట్ల వారి విధానంపట్ల నేను హర్షాన్ని తెల్పుతున్నాను. చిన్న చిన్న మైనర్ ప్రాజెక్టుల ద్వారా మనం ఎక్కువ ధాన్యాన్ని పండించటానికి వీలుంటుంది. అప్పుడు మొత్తం భారతదేశం అంతటకు సప్లయిచేసే స్థితిలో వుంటాము. అందుకుగాను కేంద్రప్రభుత్వం మనకు విదేశాలనుండి ధాన్యం తెప్పించే డబ్బులో కొంత పెట్టుబడి పెడితే మనంధాన్యం సప్లయి చేయగలుగుతాము. ఆ మేరకు మంత్రివర్గం ప్రయత్నం చేసింది కాని దాని ఫలితం ఏమి జరిగిందో తెలియదు. భూ సమస్యా విధానానికి సంబంధించి 1960 లో ప్రభుత్వం ఒక G. O. ఇచ్చింది. మైనర్ ఇరిగేషన్‌కు పనికివచ్చే వేస్ట్ లాండ్స్, పోరంబోకు భూములు ఎన్ని వున్నవో సేకరించి పంపకం చేయించాలనే విధముగా మన ప్రభుత్వంవారు G. O. ఇచ్చారు. ఆ భూములు ఎన్నివచ్చాయో వాటిని సత్వరం పంపకం చేస్తే ఆహార కొరత తగ్గటానికి వీలుంటుంది. 60% భూములు హరిజనులకు, వెనుకబడినవారికి ఇవ్వాలని చెప్పారు. దానిని ప్రభుత్వం note చేసుకొని వెంటనే ఇంప్లిమెంట్ చేస్తే దేశానికి ఎక్కువ ఉపయోగం కల్గుతుంది.

ఇక, పరిశ్రమల విషయంచూస్తే వాటికి చాలా తక్కువ మొత్తాన్ని కేటాయించారు. మనదేశంలో మాంగనీస్, ఐరన్ ఓర్ యింకా వివిధరకాలైన ముడిపదా

ర్థాలు సమృద్ధిగా వున్నాయని గవర్నరుగారు తమ ప్రసంగంలో చెప్పారు. వాటిని సాధించి industries ను అభివృద్ధి చేయటానికి కేటాయించిన ధనం ఏమాత్రం చాలదు. పారిశ్రామికంగా అభివృద్ధిపరుస్తే తప్ప లేకపోతే నిరుద్యోగసమస్య పరిష్కారం కాదని అన్ని పార్టీలవారు అంగీకరించిన విషయమే. అందువల్ల మూడవపంచవర్ష ప్రణాళికలో ఎంత ధనం కేటాయించటానికి అవకాశం వున్నదో అంత కేటాయించి పరిశ్రమలను అభివృద్ధి చేయాలని మనవిచేస్తున్నాను. ఇతర రాష్ట్రాలలో పోల్చిచూస్తే మనరాష్ట్రం పరిశ్రమలలో చాలా వెనుకబడివుంది. ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పటినుండి ఇంతవరకు పరిశ్రమలను సాధించలేకపోవటం సభ్యతా ప్రపంచములో మన గౌరవానికి లోటు అని భావిస్తున్నాను. ప్రభుత్వం ఈ విషయంలో శ్రద్ధతీసుకొని అవసరమైతే ముఖ్యమంత్రి, ఈ పరిశ్రమలకు సంబంధించిన మంత్రి ఢిల్లీవెళ్ళి అక్కడి మంత్రులతో భేటి చేసి యింకా ఎక్కువగా fight చేయాలని మనవిచేస్తున్నాను.

ఇక, గోదావరి, కృష్ణాజిల్లాల విషయంలో ఈనాడు మొత్తం ఆంధ్రులంతా పార్టి విభేదాలు లేకుండా ఒకే అభిప్రాయాన్ని కలిగివున్నారనే విషయాన్ని నేను పునశ్చరణ చేయవలసిన అవసరం లేదు, మన పొరుగునవున్న రాష్ట్రాలవారు ఏ కారణం చేతనో న్యాయమైన అంతర్జాతీయ సూత్రాలకు భిన్నంగా, ఒడంబడికలకు భిన్నంగా, వారు చేసే ఉపన్యాసాలు, స్టేటుమెంట్స్ చూస్తుంటే చాలా విచారంగా వుంది. దీనివల్ల వట్టి నీటిపై ఆధారపడి వ్యవసాయంచేస్తున్న మన రాష్ట్ర ప్రజలకు నీరు దక్కని పరిస్థితులు, జాతి పతనానికి దారితీసే పరిస్థితులు, జాతి నైతికశక్తి కోల్పోయే ప్రమాదం, ఆంధ్రజాతి నశించే విధానానికి దారితీయకుండా వుండటానికి యింకా ఎక్కువ శక్తులను క్రోడీకరించుకొని — అవసరం అయితే మళ్ళీ ఎసెంబ్లీలో ఒక తీర్మానం ఏకగ్రీవంగా చేసి అయినా - మనం మన కోర్కెలను నెరవేర్చుకొనటానికి గట్టిగా సాధించటానికి మనం తీవ్రంగా ప్రయత్నించాలని మనవి చేస్తున్నాను. ఈ విషయంలో మన మంత్రులు చేస్తున్న కృషికి ఇతర పార్టి నాయకులు ఇస్తున్న సహకారానికి వారికి మీద్వారా నా అభినందనలు అందచేస్తున్నాను.

ఇప్పుడు గవర్నరుగారి ప్రసంగము చూచినట్లయితే, ప్రారంభంకాక, వివర గాక, 23 items ఉన్నాయి. ఈ 23 items గురించి, ఒక్కొక్క item కు ఒక్కొక్క నిమిషం చెప్పాలన్నా కూడా 23 నిమిషాలు పడుతుంది. కాబట్టి అధ్య క్షులువారు దయచేసి మధ్యలో గంటకొట్టకుండా ఉంటారని మనవి చేసుకుంటున్నాను.

వైద్యంవిషయం గనుక చూచినట్లయితే, మన దేశంలో ప్రచండోద్వేగంగా సంతానోత్పత్తి జరుగుతున్నది. Family planning గురించి ఎన్నో నాటకాలు, ఎన్నో బ్రహ్మాండమైన సినిమాలు జరుగుతున్నప్పటికిన్నీ, సంతానంమాత్రం బ్రహ్మాండంగా పొగుతున్నది. మనం ఈ మూడవ పంచవర్ష ప్రణాళికలో రోగులకొరకు ఎన్ని ఎక్కువ

మందులు పెడుతున్నాము, ఎంతమంది nursesను provide చేస్తున్నాము? అసలు రోగాలు రాకుండా చేయడానికి, జాతిని వీర్యవంతంగా చేయడానికి విద్యావిధానంలో మార్పు రావాలి. వ్యాయామము, సాము గరిడీలు, ఆసనాలు, సూర్యనమస్కారాలు మొదలైనటువంటివి, వశిష్ట వాల్మీకి మహామునులు ఏర్పాటు చేసినటువంటి విద్యా విధానంలో ప్రజల జీవితాన్ని పునరుద్ధరణ చేసినట్లయితే, ఈ ప్రణాళికలు వేసుకొని, ఆస్పత్రులు ఎక్కువచేసుకొని అక్కడ ప్రజలకు treatment చేయవలసిన అవసరం లేకుండానే ఉంటుంది. అంతేకాదు, నాకు ఒకసారి భయం అవుతుందికూడాను; ఇప్పుడు ఉండే ఈ ఆహార విధానము, ఈ కాఫీ విధానము చూస్తూఉంటే, "A cup of coffee, a puff of cigarette మా inspiration" అని గిరీశంగారు చెప్పినట్లు ఈ రకమైనటువంటి అనాచార కార్యక్రమాలలో ప్రజానీకం దినదినానికి క్షీణిస్తూ ఉంటే, ఎంత ratioలో ఖర్చుపెడితే మార్పు వస్తుందో నాకు అర్థం కావడం లేదు. అందుచేత అధ్యక్షా: విద్యా విధానం విషయాలలోను, ఆహార విహార సందర్భాలలోను, మంచి పద్ధతులు అలవర్చేందుకు మనం ఎక్కువగా కృషి చేయవలసి యున్నది. Food Adulteration Act అనేటటువంటిది ఊరికే నామకహా పెట్టారు తప్ప ఎక్కడ చూచినా, hotels లో గాని మరెక్కడగాని కల్తీలేకుండా జరుగుతుందనే టటువంటిది లేదు. పాలలో నీళ్లు కలుపుతున్నారు. వెన్నపూసలో పిండి కలుపు తున్నారు. హోటల్సులో అంతా కల్తీ పదార్థాలే వాడుతున్నారు. ఆ హోటల్సును సక్రమంగా చూచుకొనడానికి వారికి మాటరాకుండా చేసుకొనడానికి, వారు ఏదో కొంత ఇచ్చుకొని సరిచేసుకొంటారు. ఇదంతా ఒక vicious circle గా ఉన్నది. మొత్తం జాతినే పతనం చేసేటట్లు కన్పడుతుంది. ఈమధ్య అనేక ప్రచార శకటాలు, రకరకాల ప్రచారాలు జరుగుతున్నవి. కాని, food గురించి ఈ ఆహారం standards గురించి సంఘంలో నైతిక విధానాన్ని గురించి ఎక్కువగా మనం ప్రచారం చేయవలసిన అవసరం ఉన్నది. ఇప్పుడు ఈ transition period లో అనేక రాజకీయ సంఘర్షణలు ఉండే పరిస్థితులలో, సరి అయినటువంటి ఒక standard of living తో సమాజాన్ని వికాసం చేసేటటువంటి విధానంలో పనిచేస్తే తప్ప ఈ ఆరోగ్యంమీద ఎంత ధనం కేటాయించినా, ఇంకా రోగులు ఉండనే ఉంటారు. రోగాలు అనేక కారణాల వల్ల వస్తాయి. తిండి ఎక్కువ తింటే వచ్చే రోగాలు కొన్ని, తిండిలేక బాధపడేటటువంటి పేదవారికి వచ్చేటటువంటి రోగాలు కొన్ని, ఊరికే కుర్చీలో కూర్చొని ఉంటే వచ్చే రోగాలు కొన్ని. కనుక అసలు ఈ రోగాలకు కారణాలు ఏమో యోచించి అవి గాకుండా preventive గా చేసుకునేందుకు, జాతిని బలీయంగా కార్యవంతంగా చేసేదాని కొరకు తగిన విధానమును ఏర్పరచి, వ్యాయామశిక్షణ మొదలగు వాటిని నేర్పి జాతిని ఆరోగ్యవంతంగా బలీయంగా చేస్తే అన్నివిధాలా ఉపయోగంగా ఉంటుం దని నేను మనవి చేస్తున్నాను.

తరువాత బంజరు భూములు విషయం గురించి నేను అనేకసార్లు మనవి చేసుకొన్నాను. వంద ఎకరాలు, రెండు వందల ఎకరాలు భూమి కలిగినటువంటి వారు 40,50 ఎకరాలు ఆక్రమించుకొని ఉన్నారు. వారిని బేదఖలు చేయరు కాని 1, 1 1/2 ఎకరాలు కలిగిన వారిని బేదఖలు చేస్తున్నారు. ఇంతకంటే విచారకరమైన విషయం వేరే కనుపించదు. ఇది suicidal policy అని నేను మనవి చేస్తున్నాను. ఇంకాక అన్నారు, మన విద్యార్థులంతా బయలుదేరి వస్తారు యూనివర్సిటీలనుంచి. భావిపౌరులు, వారికి, అన్ని facilities ఇవ్వవలెనని ఆ భావి పౌరులందరు ఈ డిపార్టుమెంటులలో చేరి వీటన్నింటిలో వారిని కలుషితంగా తయారు చేసేటటువంటి ప్రస్తుత విధానానికి ఎందుకు ఇంత ప్రచారము, ఎందుకు ఇంత ధనం దుర్వినియోగం చేయడమో నాకు అర్థం కావడంలేదు. ప్రతి Department లో చూచినా parallel ప్రభుత్వము ఏర్పడుతున్నదని మనవి చేస్తున్నాను. Forest Department లో guard మొదలుకొని, Chief Conservator వరకు ఇటువంటి arrangements కనపడతాయి. Prohibition లో మామూలు police constable మొదలుకొని I.G. వరకు ఈ arrangements ఉన్నాయి. Health Department లో Sanitary Inspector నుంచి Director of Public Health వరకు parallel Governments పెట్టి సంఘాన్ని నాశనం చేస్తున్నారు. ఏ ప్రభుత్వం అయితే మట్టుకు Karl Marx వాయు అమాంతం దిగివచ్చి ఇక్కడ Communism అమలు జరపాలన్నా, సాధ్యం కాదు. మానవుడిలో నైతికశక్తి పెరగకుండా, నిజాయితీ లేకుండా, కేవలం ఏదో స్వపరిపాలనకోసం ఏదో వ్యవహారాలు సాధించుకోవడము slogans చేసినంత మాత్రాన ఈ దేశము బాగుపడడానికి అవకాశం లేదని మనవి చేస్తున్నాను.

ఇక మహిళా సంక్షేమం గనుక చూచినట్లయితే, మరి మహిళలంటే మీకు తెలియనిది ఏమున్నది, అధ్యక్షా,

> అంగన నమ్మరాదు తన యంకెకు రాని మహాఖలాఢ్యు వే
> భంగుల మాయలొడ్డి చెలుపందల పెట్టు; వివేకియైన సా
> రంగ ధరుం బదంబులు కరంబులు గోయిలగా జేసె దొల్లి చి
> త్రాంగి, యనేకముల్ నుడువరాన కుయుక్తులు పన్ని
>
> భాస్కరా

అని భాస్కరుడు ఆడవాళ్లమీద యుద్ధం చేసినాడు. మొల్ల రచించినట్టి రామాయణాన్ని కళ్ళకొద్దు పెట్టుకొని మహా చక్కనిపాఠముతో చెప్పుతూ, స్త్రీలను వంటింటిలో ఉండుమని చెప్పినాడు ఒక శాసనసభ్యుడు. అంతేకాదు, ఒక ప్రకటన చూడండయ్యా చైనాలో, రష్యాలో టాంకులు విమానాలు నడుస్తున్నాయి. ఇక్కడ మాత్రం

"వడ్డించిన పాయసంబులు, దొడ్డగు శాక ప్రయుక్త తొమ్మిది కూరలు, లడ్లు ఆవడలు, పెండలు గడ్డలు, నవనీతమైన చారులు, గూరలు" మాత్రం వండాలన్నారు ఆడవాళ్ళను. ఈ రకంగా చేసినట్లయితే స్త్రీలకు ఏ పరిస్థితి ఉంటుంది? స్త్రీలకు మానసిక వికాసం కలుగవలెనంటే మనం పురాణాలలో చూస్తున్నాము. హరిశ్చంద్రుడు అరణ్యంలో వన్య మృగాలను సంహరించడానికి వెళ్లుతున్నప్పుడు ఆ చంద్రమతి "హే ప్రాణనాథా, నేను కూడా వచ్చుచున్నాను." అని చెప్పి ఆ అరణ్యములోకి వెళ్ళి ఆయనకు అలసట తీర్చి సహచరిగా ఉండినది వేట సమయంలో. అదేవిధంగా రుక్మిణీ సత్యభామలు కృష్ణునికి ఎంతో తోడ్పడినారు. ఇవన్నీ చదినికూడా ఇప్పుడు పెద్దవారు అంతా ఏ విధంగా ప్రవర్తిస్తున్నారంటే, ఎవరో భరతనాట్యం చేయాలి, మా ఆవిడమాత్రం చేయకూడదు. మా ఆవిడ మాత్రం బయటికి రాకూడదు. ఇంకొకరు ఆడితే, నేను మాత్రం కళ్ళు విప్పిచూస్తాను. నా కొడుకు మాత్రం ప్రజాసేవకుడు కాకూడదు, ఆంధ్ర యూనివర్శిటీలో Law College లో చదువుతూ ఉండవలసిందే, మిగతా కుర్రవాళ్ళు మాత్రం Students Union లో దెబ్బలు తింటూఉండాలి. మా ఆడవాళ్ళు మాత్రం సంఘంలో పనిచేయకూడదు, మా ఆడవాళ్ళు మాత్రం చదువుకొంటూ ఉండాలి, అంటారు. ఇదేమిటి విధానము ? ఇందులో principles, సిద్ధాంతాలు ఉన్నాయా ? ప్రజలు గమనిస్తున్నారు. ప్రతి పార్టీ వేషాలు కూడా గమనిస్తున్నారు. అందులో రేపు ఎన్నికల కోసం, ఇంకా బాగా గమనిస్తున్నారు. "Theory with out practice is sterile and practice without theory is blind" అన్నారు—ఎవరు ; Comrade Lenin. అటువంటి Lenin చెప్పిన సూత్రాలే ఆచరణలో ఏ విధంగా ఉన్నాయి ? రెడ్డికమ్యూనిస్టులు, మాదిగకమ్యూనిస్టులు ఏమి ఈ కులాలు, ఏమి ఈ వర్ణాలు, ఇవి పోయేవా ? ఏ రకమైన Communism వస్తుందో నాకు అర్థంకావడంలేదు. సుందరయ్యగారు అయ్యో principles అని అంటారు. బాగానేఉన్నది. Theory చాలా grand గా ఉన్నది. కాని ఎవరి theory ఎవరు సక్రమంగా చేస్తున్నారో చెప్పండి.

"పాలేఱుకు ఇవ్వవలసిన ధాన్యంబు
పిచ్చుకుంచాలతో ఇచ్చువారు
ఐదులిచ్చినట్టి 50 కుంచములకు
ఇంకొక పదిచేర్చి పద్దులు వ్రాయువారు"

కూడా కమ్యూనిస్టులు, పెదపాడు కమ్యూనిస్టులు, కమ్మకమ్యూనిస్టులు, ఈ విధంగా ఉంటే రేపుప్రొద్దున ఈ Wages Bill, ఈ సంఘ సంస్కరణలు తేవలెనంటె ఎలా సాధ్యం అవుతుంది ? అధ్యక్షా, నేను ఎవరినీకూడా ఇక్కడ ప్రత్యేకంగా నిందించాలని కాదు. సదుద్దేశాలతో ముందుకు పోవాలంటే అన్ని పార్టీలవారు చదివిన సిద్ధాంతాలను

ఆచరణలో పెట్టడానికి ప్రయత్నించాలి. ఆనందభైరవి చేతిలో పెట్టుకుంటే పైత్యం పోతుందా? శూతికాభరణం సేవించకపోతే వాతం తగ్గుతుందా, అది సేవించాలి దానికి తగినట్లు పత్యంచేయాలి. Gandhism గాని, Communism గాని, స్వతంత్రపార్టీ వారి "ism" గాని, ఏ ism అయినా ఆ సిద్ధాంతాన్ని ఆచరణలో పెట్టడానికి ప్రయత్నించి తద్వారా ముందుకు వెళ్లడానికి పూనుకొన్నట్లయితే అవకాశం కలుగుతుంది. అందుచేత మహిళల విషయంలో, వారికి అన్ని facilities ఇవ్వాలి. ఇప్పుడు మంత్రివర్గంలో ఒక మహిళ ఉన్నది. అది సంతోషదాయకమే, స్త్రీలు మంత్రులుగా ఉండవలసిందే, అన్ని స్థానాలలోకూడా వారికి అవకాశం ఇవ్వవలసిందే ఏదో భర్తలేని ఆడవాళ్ళకు కుట్టుకునేందుకు రెండు మిషన్లు ఇస్తారు. ఏదో embroidary వని నేర్పిస్తున్నాము అని అంటే దానివల్ల ఏమీ ప్రయోజనంలేదు. మహిళలకు బాగా విద్యావకాశాలు కల్పించి, వారిని విభజించి ఎవరు ఏయే పనులకు పనికివస్తారు అనే విధంగా వారిని విభజించి, ఆయా పనులకు సంబంధించినటువంటి technical colleges లో వారికి అవకాశం ఇవ్వాలని మనవిచేస్తున్నాను. పాపము పట్టాభిరామారావుగారికి ఒకప్పుడు పద్యము వ్రాసినాను. కోపము వచ్చింది వారికి పద్యాలతో తిట్టాలనుకొన్నాను కాని, ఇటీవల స్త్రీలకు కొన్ని schools పెట్టాలి, colleges పెట్టాలి అనుకొన్నప్పుడు, అసలు ఆయనకు ఆడపిల్లలు ఎక్కువ ఉన్నారేమో అని అనుమానం వచ్చింది. ఆ information నాకు తెలియదనుకోండి. అందుచేతను ఈ మహిళలకు ఇప్పుడు ఏర్పాటు చేసింది చాలదని, ఇంకా ఎక్కువ ధనాన్ని వారికొఱకు కేటాయించాలని నేను మనవిచేస్తున్నాను.

వెనకబడిన తరగతులు. హరిజనుల గురించి — సంజీవయ్యగారు ముఖ్యమంత్రి అయిన తరువాత ఒక జి. ఓ. జారీ చేశారు. సంజీవయ్యగారు నేను, బంధువులలో బావమరుదులం కాకపోయినా, కవిత్వంలో కలవక పోయినా, సాహిత్యంలో సర్దుబాటు కాకపోయినా, అందచందాలలో యిద్దరం ఒకటి కాకపోయినా, మే మిద్దరం స్నేహితులము అనుకొంటాను. కాని ఆయన నన్ను ఒక్క కమిటీలో కూడ వేయలేదు; నాకేమి జరిగింది? ఎవరైతే మహానుభావులు, ఆంధ్రజాతిని అభివృద్ధికి తీసుకురావాలని కృషిచేసిన వీరేశలింగంగారి సమాధిపైన పాలరాళ్లు పోతున్నాయని విలపించిన సుందరయ్యగారున్నారో, అలాంటి మహానుభావులంతా కలిసి యీ పేదవారికి ఏదయినా చేయాలని పెట్టిన కొన్ని ప్రొవిజన్సును అచరణలో పెట్టమని ప్రభుత్వం అజ్ఞాపించినది, అంతే. దీనిమీద ఏమి జరుగుతున్నదంటే నూటికి పదిమంది హరిజనులు ఆఫీసర్లయిపోతున్నారని పైన వుండేవారంతా వీరి కాన్ఫిడెన్షల్ రిపోర్ట్సు చెడగొట్టుటకు ఈ ఆర్డరు పనికి వస్తోంది. దాని వెనకాల ఎన్నో వ్యవహారాలు ఉన్నవి, నూటికి 70 మంది కలిగిన హరిజనులు, గిరిజనులు, మహిళలు, అంతా కలిపితే వీరు ఏమవుతారు? నేను ఒక పార్టీ పెట్టాలని చూస్తున్నాను. మహిళల పార్టీ; మామా పార్టీ—మాలమాదిగల పార్టీ. మహిళలు వంటచేయకుండ, వీరు పనులు చేయకుండ, ఊడ్పులు ఊడ్వకుండ వుంటే— యీ పెద్ద దొరలంతా

బ్రహ్మానందరెడ్డిగారు, పట్టాభిరామారావుగారు, వీరంతా ఏమి కావాలి? అంతేకాదు. ఆడవారంతా కలిసి ఒకచోట మీటింగు పెట్టకూడదు, క్రైస్తవులంతా ఒకచోట మీటింగు పెట్టుకోకూడదు, చేనేతవారు పెట్టుకోకూడదు; అయితే మన దేశంలో కులాలు వృత్తు లనుబట్టి ఏర్పాటు చేశారని శాస్త్రజ్ఞులు అంటున్నారు. మాలలు అంతా ఒకచోట కూర్చున్నారంటే అర్థం ఏమిటి? మాలనేత సాలెనేత అన్నారు. మాలవారు అంతా ఒక చోట కూర్చొని తమ నేత సంగతి చెప్పుకొనుట తప్పా? మాదిగలు అంతా కూర్చొని చెప్పులు కుట్టుకునే మాటలు చెప్పుకొనుట తప్పా? వారు కూర్చొని ప్రభుత్వం మీద ఏమైనా కుట్ర చేస్తుంటే అది ఆలోచించాలి తప్ప, వారు ఈ సభకు వెళ్ళకూడదు, ఆ సభకు వెళ్ళకూడదు అంటే మరి కమ్మవారంతా పెళ్ళిళ్ళలో ఒకచోట కలవటం లేదా? రెడ్లు అంతా కలవటము లేదా? వాయినాలు, కనగలు, యిచ్చుకునేటప్పుడు వారి కమ్యూనిటీకి యిచ్చుకుంటారు, తప్పేముంది? అది యొక పద్ధతి. ఒక జీవిత విధానంలో జీవించేవారిని కలవకూడదని నిషేధించరాదు; యీ ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను అడ్డంకొట్టే శక్తులు కొన్ని ఉన్నవి. అది హరిజనులకు అపకారము, మైనారిటీస్‌కు అపకారము, దేశానికి అపకారము, అనే విషయం గుర్తించాలని మనవి చేస్తున్నాను.

విద్యావిధానంలో, యీమధ్య సెలెక్షన్ కమిటీసును తిసివేశారు. నాకు కంటిజబ్బో, ఉబ్బో, కుంటిచెయ్యో, ఏమి ఉన్నాసరే చూడకుండా, నేను కాపీ కొట్టిగాని యింకే విధంగానైనాగాని మార్కులు తెచ్చుకుంటే అక్కడ సెలెక్షన్ చేయాలంటున్నారు. విదేశాలలోని పద్ధతి చూస్తే, కాండిడేట్ యొక్క అభిరుచులు, పర్సనాలిటీ, తెలివితేటలు, మ్యూసిక్, స్పోర్ట్సు, తదితరమైన టాలెంట్స్ కూడ చూచి మార్కులు యిస్తారు. ఇక్కడ ఎవరికి ఏమి బుద్ధిపుట్టిందో, కమ్యూనిస్టులకు జడిసి చేశారో ఏమో తెలియదుగాని అమాంతంగా ఆ కమిటీలను ఎత్తివేశారు. ఇది అన్యాయం. ఆడపిల్లలు కూడ స్పెషల్ టేలెంట్సు ఉన్నవారు, మిలిటరీ కార్యక్రమాలలో పాల్గొన్నవారు, ఉన్నారు. అటువంటి స్పెషల్ టేలెంట్సు చూచుటకు వీలు లేకుండ చేశారు. ఇది ప్రభుత్వం పునరాలోచించాలి. సభ్యులు ముఖమాటం చూపిస్తున్నారని, ఫ్రాడ్ జరుగుతోందని ప్రజాస్వామ్య పద్ధతిలో ఉన్న కమిటీలను ఎత్తివేయుట ఫాసిజమ్‌ను నెలకొల్పే పద్ధతికి దారితీయకూడదు. పెద్దలను, మేధావంతులను వేసి కమిటీలను నడపవచ్చును.

ఈ రాష్ట్రాన్ని సక్రమంగా, శాంతియుతంగా, తుపాకీ కాల్పులు లేకుండ చల్లగా నడిపించిన సంజీవయ్యగారి ప్రభుత్వం యింకా ఎక్కువకాలం సలక్షణంగా ఉండాలని, మాకు, మహిళలకు సముచిత స్థానం దొరకాలని, మాకు కావలసిన హక్కుల విషయములో ధైర్యంతో న్యాయంతో గాంధిగారి మొఖంచూచి, మార్క్సు మొఖం చూచి, రాష్ట్రములో కార్యక్రమాలు జయప్రదముగా సాగించాలని దాని వెనక ముక్కోటి ఆంధ్రులు ఉన్నారని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

*ANNOUNCEMENT*

*re: Calling off the strike by the Students' Union*

*Sri D. Sanjivayya*: I have an announcement to make, Sir.

స్టూడెంట్సు, సమ్మె సందర్భంలో జరిగిన అగ్రిమెంటు కాపీ వచ్చింది, చదువుతాను—

1. The students will call off the strike immediately.

2. They will issue a statement expressing regret and sorrow for the loss cf public property.

3. They will state in unequivocal terms that their agitation was not directed against any person or officer of the University ;

4. The Vice-Chancellor will place before the Syndicate for its consideration, the proposal to grant freeships or half-freeships to all candidates whose parents, annual income is Rs. 1800 or less.

5. The Vice Chancellor will place before the Syndicate for its consideration, the unanimous resolution of the Andhra Pradesh Regional Committee on the enhancement of the fees.

6. The award of these free-ships will be by a committee consisting of members of the staff and the President and Secretary of the Students, Union.

It is signed by all concerned.

*Discussion on Address by the Governor.*

*శ్రీ పి. రాజగోపాల నాయుడు : అధ్యక్షా! కాంగ్రెసు వారు గవర్నరుగారి ఉపన్యాసాన్ని అభినందిస్తున్నారు. ఈ అభినందన తీర్మానాన్ని మమ్ములను కూడ బల

పరచమని చెబుతున్నారు. అయితే ఎందువల్ల యీ అభినందన తీర్మానాన్ని బలపరచ వలసి యున్నదో వారు చెప్పాలి. ఈ నాడు కాంగ్రెసు పార్టీ, యీ ప్రభుత్వం–రెండూ వేరే కాదన్నట్లుగా ప్రభుత్వం వ్యవహరిస్తోంది. ఒక విషయం ఆలోచిద్దాము. భువన గిరిలో కాంగ్రెసు వారు రాజకీయ మహాసభ జరిపారు. దానికి జింకు రేకులు కావలసి వచ్చాయి. వాటిని కొనుక్కోవాలి. లేకపోతే ప్రైవేటు పర్సన్సు వద్ద బాడుగకు తెచ్చుకోవాలి. కాని కాంగ్రెసు వారు అలా చేయలేదు. Director of Controlled Commodities కు వ్రాసి, రైతులకు యితరులకు యివ్వవలసిన జింక్ షీట్సును ఎరువు తెచ్చుకొన్నారు. ఆ విధంగా చేయుటవల్ల కాంగ్రెసు వారు ఏమైనా కావాలంటే, ప్రభుత్వం, కాంగ్రెసు వారికోసమే పని చేయాలనే విషయాన్ని తద్వారా ఋజువు చేస్తున్నారు. జింక్ షీట్సు పొగాకు చేరన్సు మొదలైన వాటికి కావాలని రైతులు అప్లికేషన్సు పెట్టుకున్నా యివ్వక. కాంగ్రెసు వారు రాజకీయ మహాసభ జరుపు తున్నారు కాబట్టి 45 టన్నుల వరకు వారికి యిచ్చారు. ఈ విధంగా ఒక పార్టీకోసం అందరికీ సంబంధించిన ప్రభుత్వం ఉపయోగ పడుట చాల విచారకరమైన విషయం. అంతే కాదు అఖిల భారత కాంగ్రెసు అధ్యక్షులు ఆంధ్ర ప్రదేశ్‌లో పర్యటన చేసినప్పుడు మంత్రులందరూ వారితో పర్యటన చేశారు. మంత్రులు పర్యటన చేయకూడదని అనను. కాని ఎవరి ఖర్చుమీద ఆ పర్యటన చేశారో మంత్రులు యీ సభకు తెలుపవలసిన అవసరం ఉన్నది. గవర్నమెంటు ఖర్చుమీద వెళ్ళారా ? లేక non-official గా వెళ్ళారా అనేది వారు స్పష్టంగా తెలియజేస్తే మంచిదని అనుకుంటున్నాను. ఇది తప్పనిసరిగా ప్రజలకు తెలియజేయ వలసిన అవసరం ఉన్నది. ఇంతకు ముందుకూడ వారిలో వారు కొట్లాడుకున్నప్పుడు మంత్రులందరూ కూడ హైకమాండ్ వద్దకు వెళ్ళారు. అప్పుడు కూడ official duty మీదనే వెళ్లినట్లున్నది. ఈ విధంగా కాంగ్రెసు పార్టీయొక్క కార్యక్రమం కోసం ప్రభుత్వ డబ్బును వినియోగించటం శోచనీయమైన విషయం. కాంగ్రెసు ప్రభుత్వం, ప్రభుత్వమే కాంగ్రెసు అనేట్లుగా వ్యవహరించటం నియంతృత్వా నికి దారి తీయడంతప్ప యింకొకటి కాదు.

నేటి ప్రజా స్వామిక యుగంలో కాంగ్రెస్ ప్రభుత్వం నియంతృత్వ ధోరణి అవలంబించటం విమర్శనీయం, గర్హనీయమని చెప్పదలచు కున్నాను. గవర్నర్ గారు లా అండ్ ఆర్డర్ గురించి చెప్పారు. మన రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఎక్కడ ఉన్నదో తెలియజేయాలని కోరుతున్నాను. ఇతర రాష్ట్రాల ప్రజలకంటె, మన రాష్ట్ర ప్రజలు శాంతియుతంగా ఉంటున్నారు కాబట్టి ఇక్కడ శాంతి భద్రతలు వున్నట్లు అగుపిస్తున్నది. అంతేగాని యీ ప్రభుత్వంగాని, ఉద్యోగస్తులుగాని మన రాష్ట్రంలో శాంతిభద్రతలను మెయిన్‌టెయిన్ చేస్తున్నారని అనటం చాలా పరిహాసకరంగా ఉన్నది. ఈ మధ్య రాజభవన్ ముందు ఒక ఖ్యూన్ హత్య చేయ బడినాడు. ఆంధ్ర ప్రదేశ్ ముఖ్య పట్టణంలో, రాజభవన్‌లో ఎప్పుడూ పోలీసు కావలా ఉంటుంది, అక్కడ భద్రత

ఉంటుంది. అలాంటి ప్రదేశంలో ఒక ఫ్యాన్ హత్య జరిగినప్పుడు మన స్టేటులో లా అండ్ ఆర్డర్ ఎక్కడ ఉన్నదో తెలియజేయాలని కోరుతున్నాను. ఇంతకు ముందు ఉన్న సిటీ పోలీసు కమీషనర్ ఎందువల్ల నిర్బంధంగా రిటైర్ కావలసి వచ్చింది? దానిని మినిస్టర్ గారు తెలియజేయవలసి ఉంది. ప్రభుత్వ ఉద్యోగస్తులే లా బ్రేకర్స్‌గా ఉన్నారు. ప్రభుత్వం చేసిన రూల్సు బ్రేక్ చేయటానికి ప్రభుత్వ ఉద్యోగస్థులే ప్రయత్నం చేస్తున్నారు దానిని మంత్రులేమాత్రం కంట్రోల్ చేయటంలేదు. ఈ నాడు ప్రతి డిపార్ట్‌మెంట్‌లోను ఉద్యోగులచే లా బ్రేక్ చేయబడుతున్నది మన స్టేట్‌లో లా అండ్ ఆర్డర్ మెయిన్‌టెయిన్ కాకపోవటానికి ప్రభుత్వము ఉద్యోగస్థులే కారణము. లాను బ్రేక్ చేయటం వారినుండే ప్రజలు నేర్చుకొనే స్థితి ఏర్పడుతున్నది. కృష్ణా గోదావరి నదీ జలాల విషయంలో 1951 ఒడంబడికను మార్చటానికి మైసూరు మహారాష్ట్ర ప్రభుత్వాల వారు చాలా మొండి పట్టుదలతో ఉన్నారు. ఆ విషయంలో మన ప్రభుత్వం మొట్ట మొదటినుండి గట్టి పట్టుదల పడుతూనే వచ్చింది. అందుకు మేము ఆనందించాము. 1951 అగ్రిమెంట్‌ను తాము సుతరామూ ఒప్పుకోమని మైసూరు ప్రభుత్వం అంటున్నది. అసలు మైసూరు గవర్నమెంట్‌కు యీ రెండు నదుల వాటర్ పై ఉన్న రైట్ ఏమిటో తెలియ జేయవలసి ఉన్నది. స్టేట్స్ రిఆర్గనైజేషన్ జరగక పూర్వం ఉన్న మైసూరు స్టేటు చిత్రపటము చూస్తే ఆ స్టేటుకు కృష్ణా నదికి ఏమీ సంబంధం లేదని తెలుస్తుంది. ఫార్మర్ మైసూర్ స్టేటు తుంగభద్ర నది బేసిన్ మీదనే ఉన్నది. అటు వంటప్పుడు కృష్ణా వాటర్‌లో నుండి తన భాగం రావాలి మైసూర్ స్టేటు కోరే దానికి ఎలా వీలున్నదో మైసూర్ పి. డబ్ల్యు. డి. మంత్రిగారు తెలియజేయవలసి ఉన్నది. వారు కృష్ణా వాటర్‌లో నుండి ఏమీ కోరేదానికి అవకాశం లేదు. స్టేట్స్ రిఆర్గనైజేషన్ జరిగిన తర్వాత మైసూర్ స్టేటులో హైదరాబాద్ స్టేటులోని కొన్ని భాగాలు చేరినవి, కాబట్టి ఇదివరకు హైదరాబాదు స్టేటులో ఉన్న (ప్రస్తుతం మైసూరు స్టేటులో కలిసిన) ప్రాంతాలకు ఏ రైట్స్ ఉన్నవో ఆ రైట్సే ఇప్పుడు మైసూర్ స్టేటుకు వర్తిస్తాయి. అంతేగాని, కొత్త రైట్స్ వారికి రావనే విషయం వారు మరచి పోయినారని నేను అనుకొంటాను. వారికి చేరిన ప్రాంతాలకు సంబంధించి ప్రపోర్షనేట్‌గా ఎంత వాటర్ రావాలో, అంత వాటర్ ఇవ్వటానికి మన స్టేటు సిద్ధంగా ఉన్నది. అది న్యాయమైన విషయము కూడ. వారికి ఇంకా కొద్ది ఎక్కువ వాటర్ కావాలన్నా, రాజీమార్గాన సాధించుకో వచ్చును. కాని మైసూరు ప్రభుత్వం ఆ విధంగా ప్రవర్తించటంలేదు. తాము చెప్పిందితప్ప, ఇతరులు చెప్పింది ఏమీ అంగీకరించనని మొండి పట్టుదలతో ఉన్నది. అక్కడ ఉన్నది కాంగ్రెస్ గవర్నమెంట్. ఢిల్లీలో ఉన్నది కాంగ్రెస్ గవర్నమెంట్. ఢిల్లీలో ఉన్న కాంగ్రెస్ గవర్నమెంట్ నిద్రపోతున్నది. ఒకవైపున దేశంలో ఎమోషనల్ ఇంటిగ్రేషన్ కావాలని చెబుతూ, మరొకవైపున రెండు రాష్ట్రాల మధ్య వివాదం తలెత్తినప్పుడు ఢిల్లీ ప్రభుత్వం ఏమీ మాట్లాడ కుండా నిద్ర పోతున్నది. ఢిల్లీ ప్రభుత్వం [illegible] రాష్ట్రాల మధ్య వివాదం, విద్వేషం రెచ్చగొడుతూ, అందరూ కలిసి ఉండాలంటే

ఏ విధంగా ఉండగలరో నెహ్రూగారు చెబితే మంచిది. గుల్హాతీకమీషన్ ఎందుకు వేశారు ? 1951 అగ్రిమెంట్ కాదనటానికి కేంద్ర ప్రభుత్వానికి సాధ్యంకాదు గనుక, దొడ్డిదారిన ఇతర రాష్ట్రాలకు నీరు ఇప్పించాలనే ఆశతో గుల్హాతీ కమీషన్‌ను వేశారని ఆంధ్రులు చెబితే, అది కాదని చెప్పటానికి ఎవరికి ధైర్యము ఉన్నది ? గుల్హాతీకమీషన్ రిపోర్టు ఆంధ్రులకు వ్యతిరేకంగా ఉంటుందనే ఆందోళన యీ నాడు ప్రజలలో ఉన్నది. కమిషన్ చేయవలసిన పని ఏమిటి ? దానియొక్క టరమ్స్ ఆఫ్ రిఫెరెన్సు ఏమిటి ? ఈ రెండు నదులలో ఎంత నీరు ఉన్నదో కొత్తగా అంచనా వేయటమా ? లేక మైసూర్, మహారాష్ట్ర స్టేట్స్‌కు ఎంత వాటర్ దట్టబెట్టాలనేది ఆలోచించటమా ? గుల్హాతీకమీషన్ ఏర్పాటు చేయటం ద్వారా కేంద్ర ప్రభుత్వం మనకున్న హక్కులను రద్దుచేసి దొడ్డి మార్గాన ఇతర రాష్ట్రాలకు ఎక్కువ నీరు ఇవ్వటానికి పూనుకొన్నది అని యీ నాడు నేను ఆరోపణ చేస్తున్నాను. అది కాదంటే రుజువు చేయాలని కోరుతున్నాను.

సర్వేసెటిల్‌మెంట్ గురించి కొంత చెప్పవలసి ఉన్నది. జమిందారీ పరిపాలన నుండి విముక్తిపొంది తమ భూమి తమ చేతికివచ్చిందని యీ నాడు రైతులు సంతోష పడుతుంటే, యీ ప్రభుత్వం తిరిగి సర్వే సెటిల్‌మెంట్ జరపాలని చెప్పి, సర్వే పేరుతో ఆ రైతులకు పట్టాలు లేవని, వాళ్ళకు అసలు భూములే లేవని చెప్పటం జరుగుతున్నది. సర్వే సెటిల్‌మెంట్ విషయంలో చాలా మిస్‌టేక్స్ జరుగుతున్నవి. ప్రభుత్వం 25 మిస్టేక్స్ మాత్రమే జరిగాయని చెప్పటం సరైందికాదు, మన స్పీకర్ గారి భూమికూడ గ్రామ కంఠంలో చేర్చినట్లు, వారు రెండు సంవత్సరాలు ప్రయత్నిస్తే గాని, ఆ భూమిని వారికి మార్చటానికి వీల్లేక పోయిందని మన స్పీకర్‌గారు ఇక్కడ ఇదివరకు చెప్పటంకూడ జరిగింది. సర్వే సెటిల్‌మెంట్ విషయంలో 5 నుంచి పది పర్సెంట్ వరకు మిస్టేక్స్ ఉన్నవి. వాటిని సరిదిద్దకపోతే ఎంతో ప్రమాదం ఏర్పడే పరిస్థితి ఉన్నది. భూమిలేని వారందరికీ భూములు ఇస్తామని మంత్రిగారు చెబుతున్నారు. కాని చిత్తూరు జిల్లాలో ఆరువేల మందికి ఇంతవరకు పట్టాలివ్వలేదు, వందల సంవత్సరాల నుండి భూములు అనుభవిస్తున్న 35 వేల మంది రైతులు ప్రభుత్వం సర్వే చేయటం వల్ల పట్టాలు పోగొట్టుకొన్నారు. "మేము ఒక జి. ఒ. పాస్ చేశాము; ఇకముందు రిజిస్టర్డ్ పోస్టుద్వారా తెలియపరుస్తాము అని మంత్రిగారు తెలియజేస్తున్నారు. కాని ఆ జి. ఒ. అమలు పరచటంలేదు, ముందు జరుగుతున్న లోపాలు రెక్టిఫై చేయండని మేము ఛాలెంజ్ చేస్తే డిప్యూటీ డైరెక్టర్ గారిని చిత్తూరు జిల్లాకు పంపినారు. వారు నలగాంపల్లి వగైరా ప్రాంతాలు టూర్ చేసినారు. మేము ఉన్న మిస్టేక్స్ వారికి చూపించాము. వారు అక్కడ మిస్టేక్స్ ఉన్నట్లు అంగీకరించారు. రైతులకు తెలియని తనంవల్ల, కరణాల వల్ల, ఇతర కారణాలవల్ల యీ విధంగా అయిపోయింది. వారికి నోటీసులు ఇచ్చాము. వారు చేయకపోవటం వారితప్పు అని అంటున్నారు. నేను ఒకటి అడుగుతున్నాను. నూటికి 70 మందికి ఇవ్వలేదు. గోడమీద వ్రాయటం జరిగింది. తలుపులుమీద అంటించటం జరిగింది. అలాంటివారి గతి ఏమిటి ? వారికి అపీలు

చేసుకోవటానికి టైమ్ ఇవ్వమంటే ఇవ్వలేదు. కాబట్టి సర్వే అండ్ బౌండరీస్ యాక్టును ప్రభుత్వం అమెండ్ చేస్తేతప్ప, రైతులను రక్షించటానికి వీలులేదు. కాబట్టి ఆ చట్టానికి సవరణ తీసుకురావాలని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ఇంతకు ముందు నేను సవరణ బిల్లు తెచ్చినప్పుడు, దానిని చర్చించటానికి కూడ అంగీకరించలేదు. జమీందారీ ప్రాంతాల్లోని వేలాది రైతులు యీ నాడు పట్టాలు పోగొట్టు కొన్నారు. వారికి తిరిగి పట్టాలు వచ్చేదానికి ప్రభుత్వం తప్పని సరిగా ఆ శాసనం సవరించాలని కోరుతున్నాను. "మీరు సర్వే నెంబరు వేయకపోతే నేను మీ దరఖాస్తులు త్రోసివేస్తాను" అని మంత్రిగారు ఇక్కడే యీ సభలో చెప్పినారు, అలా త్రోసివేస్తే అది పేద రైతులను, నిరుపేదలై బంజరు భూములు కావాలనే వారిని, కరణాల దగ్గరకు పంపి డబ్బు ఇచ్చి కొనుక్కొనే టట్లు చేయటంతప్ప, మరేమీ కాదు. వారికి సర్వే నెంబరు ఏమి తెలుసును? వారు కరణంగారి దగ్గరకుపోతే డబ్బు ఇవ్వనిదే ఇవ్వరు.

కరణంగారి దగ్గరకు పోతే యివ్వరు. చుట్టుప్రక్కల ఎవరు వ్యవసాయ చేస్తు న్నారో, ఆ సరిహద్దులు వేసి application పెట్టినట్లయితే దానిని తప్పని సరిగా consider చేయాలని strict instructions రెవెన్యూ మంత్రిగారు పంపితే తప్ప లేకుండా ఉన్నట్లయితే ఒక్క సెంటు భూమికూడ పేదవాళ్ళకు దక్కేటట్లు లేదు. సర్వే నంబరు వేయనీ వేయకపోనీ, సరిహద్దులు వేసి application పెట్టేటట్లయితే వాటిని తప్పనిసరిగా అంగీకరించేటట్లు చేయాలని రెవెన్యూ మంత్రిగారిని కోరుతున్నాను,

శ్రీ కె. వి. రంగారెడ్డి : నేను ఎప్పుడో సర్వే నంబరు వేయకుంటే త్రోసివేస్తాను అన్నానని అంటున్నారు. అది పొరపాటు. నేను అనలేదు. ఏ భూమి యివ్వబడ్డదో అది ప్రతి తహసీల్ కచేరిలో రిజిష్టర్ చేయబడ్డది. సులభంగాపోయి చూసుకోవచ్చును. నంబరు వేయవచ్చునుఅని చెప్పినాను గాని త్రోసివేస్తాను, త్రోసివేయవచ్చునని చెప్పలేదు.

* శ్రీ పి. రాజగోపాలనాయుడు : అధ్యక్షా, నేనుచెప్పేస్థితిలో లేను, ఆ copy కూడా తీసుకువస్తాను. సర్వేనంబరు వేయకపోయినట్లయితేWork accumulate అవుతుంది. కాబట్టి దానిని అంగీకరించడానికి వీలులేదని చెప్పివున్నారు. వారికి చూపి స్తాను. దయచేసి మంత్రిగారు ఈ విషయం అంగీకరించాలని కోరుతున్నాను,

శ్రీ కె. వి. రంగారెడ్డి : నంబర్లు వుంటవి. నంబర్లు ఇచ్చినట్లయితే వారికి సుల భంగా దొరుకుతుందని చెప్పినాను. నంబర్లు లేకుంటే వాళ్ళకు భూమియిచ్చేఅవకాశం ఉండదు అని చెప్పినాను. త్రోసి వేస్తానని అన్నాను అని అన్నారు. అది సరైనదికాదు.

శ్రీ పి. రాజగోపాల నాయుడు : అయితేనేను సూటిగాప్రశ్న వేస్తున్నాను. సర్వే నంబర్లు వేయలేకపోయినా సరిహద్దులు వ్రాసి application పెట్టుకొనేట్లయితే వాటిని అంగీకరించేటట్లుగా అధికారులకు ఉత్తర్వులు ఇస్తారా?

శ్రీ కె. వి. రంగారెడ్డి : ఇప్పుడుకూడా యిస్తున్నాను.

శ్రీ పి. రాజగోపాలనాయుడు : ధన్యవాదాలు. పేదవాళ్ళంతా ఉద్ధరిస్తున్నాం అని చెబుతున్నారు. కాని కాంగ్రెసు, ప్రభుత్వం. మంత్రులు ఈనాడు చేస్తున్నది ఏమిటి? ఎన్నడో కరువువచ్చింది. అప్పుడు అప్పులు యిచ్చినారు వసూలు చేసినారు. 4 ఏళ్ళ క్రితం లెక్కలు అంతా finalise అయిపోతే మరల యిప్పుడు దానిమీద అప్పుడెప్పుడో వాయిదా కట్టలేదు అని penal interest వసూలు చేస్తున్నారు. ప్రతివారుకూడ 5. 10, 15 రూపాయలు వడ్డీకట్టవలసి వస్తున్నది. ఇది మంచిదేనా? ఇదేనా సోషలిజమునకు మార్గం? కరువులలో కష్టాలు పడుతూ ఉంటే తినేదానికి యిచ్చినఅప్పు కట్టేసిన నాలుగు ఏళ్ళకు వసూలు చేస్తామని మంత్రిగారు చెప్పినట్లయితే యిది సరైన పద్ధతేనా అని అడుగుతున్నాను. వారిమీద వేసిన ఈ penal interest ను exempt చేయాలని కోరుతున్నాను.

రెమిషన్ఇచ్చే విధానం ఏమాత్రంకూడ సరిగాలేకుండా ఉన్నది. కలెక్టరో. తాసిల్దారో report పంపితే దానిని నమ్ముతున్నారు, ఎన్నడైతే మేము Collector గారి report ను challenge చేస్తున్నామో దానిలెక్కలు తెప్పించి సరిచూడవలసిన బాధ్యత మంత్రిగారికి ఉన్నది. అలాగ చేయడం లేదు. మేము ఒక petition యిస్తే మంత్రిగారు దయతో దానిని కలెక్టరుగారికి పంపినారు. ఈ పిటీషనులో ఉన్న allegations నిజం అయితే వెనువెంటనే శిస్తులు stop చేసి నాకు report పంపించవలసింది రెండు వారాలలో అని వ్రాశారు. దానికి Collector గారు మేము consider చేసినాము 5 గ్రామాలకు తప్ప ఎక్కువ ఇవ్వవలసిన అవసరంలేదు అనివ్రాస్తే దానిని మరలనాకు పంపించినట్లయితే పరిశీలన ఎలాగ చేసినారు ఏమి చేసినారు అని అడుగుతున్నాను. నేను challenge చేస్తున్నాను. అక్కడ కరువువచ్చింది. మంత్రిగారుకూడ అక్కడ పర్యటన చేసివున్నారు. ఆప్రాంతంలో అసలు పంట పండలేదు. 4 అణాల లోపుగా షుమారు 70% గ్రామాలలో ఉన్నది. అయినప్పటికీ ఈ నాటికి కూడ రెమిషన్ ఇవ్వలేదు. జమాబంది అయిపోయింది కాబట్టి అవసరంలేదు అని వారు వ్రాసేటట్లయితే దానిని ఒప్పుకొంటే దానికి బాధ్యులు ఎవరు? అందువల్ల మంత్రిగారిని దానిని గురించి మరొకసారి ప్రయత్నంచేయుమని కోరుతున్నాను.

వ్యాపార పంటలమీద additional cess వేసినారు. అప్పుడే మేము ఎదిరించినాము. కాని వారు పంటపోయినట్లయితే, ధరలు పడిపోయి నట్లయితే remission ఇస్తాము అని చెప్పినారు. పోయిన సంవత్సరంలో పంటలు పోయినాయి. చట్టంలో ఒక మాట ఉన్నది. ఒక వ్యక్తి application పెట్టుకున్నట్లయితే తాసిల్దారు వచ్చి పరిశీలన చేసి పంటపోయింది అని నిర్ణయం చేసినట్లయితే తప్పనిసరిగా మేము చేస్తాము అని చెప్పి

నారు. కాని ఏమి చేసినారు? ఈనాడు బెల్లంధరలు చాల పడిపోయినాయి. నష్టం వచ్చేటట్లుగా ఉన్నది. ఖర్చులు కూడా రావడంలేదు. అయినప్పుడు Act ను అమలు పరచినారా? remission యిచ్చారా? లేదు. Act లోనే ఒక lacuna ఉన్నది. దానిని protection గా తీసుకొని prices తగ్గించినా ఏదేవో నిర్ణయం చేసేది గవర్నమెంటే కాబట్టి ధరలు పడిపోలేదు అని చెప్పడానికి గవర్నమెంటు సాహసించింది. ఈనాడు బెల్లంధరలు పడిపోయి రైతులు ఎంతో నష్టపడుతున్నారు. దానితో నిమిత్తంలేకుండా రెమిషన్ ఇచ్చే బదులుమాకుడబ్బుకావాలని additional cess వేసి మారువాడీల రకంగా, షైలాక్‌లాగా ఈ ప్రభుత్వం ప్రవర్తిస్తుంటే దీనిని ఎలాగా సహించడం? కాబట్టి దీనిని దీర్ఘంగా పరిశీలన చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. ఎన్నడైతే వ్యాపార పంటలమీద అదనపుపన్ను వేసినారో, ఆనాడు ప్రజలందరికీ ఇచ్చిన హామీని భగ్నం చేస్తున్నారు. అలాగ చేయడం మంచిదికాదని మంత్రిగారికి మరొకసారి వినయపూర్వకముగా మనవి చేస్తున్నాను.

శిస్తులవిషయం చూడాలి. గవర్నరు గారి స్పీచ్‌లో ఎక్కడ చూచినా యింతఖర్చు పెట్టబోతున్నాం అని చెప్పినారుగాని యిన్ని శిస్తులు మీదగ్గరనుంచి వసూలు చేయబోతున్నాంఅని ఒకమాటకూడా లేదు. తృతీయ ప్రణాళికలో 38 కోట్ల రూపాయలు శిస్తులవల్ల వసూలు చేయాలని ప్రభుత్వంవారే చెప్పినారు, అలా చెప్పినపుడు ఈ నాడు వేయబోతున్నాం అనే సూచన కూడ లేదు. 15 కోట్ల రూపాయలు ఎలాగ భర్తీచేయబోతున్నారో ఆమాట తెలియ జేయలేదు. మొన్ననే Finance Commission report యిచ్చినారు. మొట్టమొదట 14 కోట్ల రూపాయలు revenue account లో మిగులు వస్తుందన్నారు కాని ఇప్పుడు లెక్కచూచుకొన్నట్లయితే 3 కోట్లు మాత్రమే వస్తుంది. 11 కోట్ల రూపాయలు తగ్గిపోయిందని చెప్పారు. ఆ 11 కోట్ల రూపాయలు ఎలా భర్తీచేయబోతున్నారు. ఇందులోనే చెప్పినారు. వంశపారంపర్యపు హక్కులను తీసివేసే టట్లయితే 2 1/2 కోట్ల రూపాయలు సంవత్సరానికి ఖర్చు పెట్టవలసి వుంటుంది. 5 పండ్లకు 12 1/2 కోట్ల రూపాయలు కావలసివుంటుంది. మొత్తం లెక్కవేసినట్లయితే 76 కోట్ల రూపాయలు మాకు లోటువస్తుంది అన్నారు. ఈ 76 కోట్లరూపాయలు ఎలాగ భర్తీ చేయబోతున్నారో సూచనగానైన జనానికి ఎందువల్ల చెప్పలేదు। 1962 లో ఎన్నికలు రాబోతున్నాయి. ఇలాగ పన్నులు వేస్తున్నాం అని చెప్పేటట్లయితే రైతాంగం కాంగ్రెసుకు ఓటివ్వదనే అధైర్యంతో చెప్పుతున్నారు. ఆదాయాన్ని ఎలా రాబట్టబోతున్నారో జనాలకు చెప్పవలసిన బాధ్యత ప్రభుత్వంమీద ఉన్నదాలేదా అని ప్రశ్నిస్తున్నాను. గ్రామోద్యోగస్థులకు సంబంధించి ఒక కమిటిని వేసిఉన్నారు. వారు పరిశీలన చేస్తున్నారు. అయితే మరల ఆందోళన చెలరేగింది. గ్రామోద్యోగస్థులందరు వంశపారంపర్యపు హక్కువుండితీరాలని కోరుతూ ఉంటే అది సాధ్యంకాదు, మిగతా విషయాలు పరిశీలనచేస్తున్నాము

అంటున్నారు. ఇది ఏమిటి? వారుకోరిన కోరికను పరిశీలన చేయవలెనా, లేదా? దానిని వదలివేసి, వారిని తీసివేసిన తరువాత పెట్టబోయే గ్రామోద్యోగులకు ఎంతజీతం యివ్వాలనే విషయం పరిశీలన చేస్తాము అని చెప్పింది. వారు ఏ ఉద్దేశ్యముతో అయితే ప్రభుత్వందగ్గరకు వచ్చినారో ఆ ఉద్దేశాన్ని పరిశీలించాలి పరిశీలించి మరల ఏమిచేసినా సరేగాని అసలు పరిశీలించడానికి కూడ మేము అంగీకరించము అనేట్లయితే అది సరైనదికాదు అని మనవి చేస్తున్నాను. సహకార వ్యవసాయానికి 40 లక్షల రూపాయలు పంచవర్ష ప్రణాళికలో ఖర్చు పెట్టబోతున్నాము అన్నారు. దేనికి ఈ వ్యవసాయ సహకార సంఘాలు? 13 ఉమ్మడి వ్యవసాయసంఘాలు పెట్టినాము అన్నారు. వీటిల్లో వచ్చిన నష్టాన్ని ఎట్లాభర్తీచేయ బోతున్నారో ప్రభుత్వానికే తెలియదు. అక్కడ వచ్చేతగాదాలను ఎలాగ తీరుస్తున్నారో ప్రభుత్వానికే తెలియదు. అదంతా failure అని తెలిసిపోయింది. సాంద్రవ్యవసాయం అని పెట్టినారు. పాకేజి స్కీము నందిగామలో పెట్టినారు. West Godavari జిల్లాలో పెట్టినారు. 10, 15 బస్తాలు పండుతున్న చోట ఒక సంవత్సరం expriment లో 32 బస్తాలు పండినాయి అని. నేనుగాదు కాంగ్రెస్ పరిషత్ అధ్యక్షుడు బెండి కూర్మన్నగారు చెప్పి ఉన్నారు. డిశంబరు పాడి పంటల సంచికలో అలాగ వేసి ఉన్నది. రైతుల statements కూడా ఉన్నాయి. శంకుచక్రాపురం తీసుకున్నా, మిగతా సంఘాల విషయం తీసుకున్నా అవన్నీ సరిగా పని చేయడంలేదని మన మంత్రిగారు యిక్కడ statement యిచ్చినారు. తక్కువ కాలంలో ఎక్కువ ఉత్పత్తిని సాధించగల మార్గాన్ని వదలిపెట్టి సహకార వ్యవసాయాన్ని ఎందుకు పట్టుకున్నారో నాకు తెలియదు. ఉమ్మడి వ్యవసాయ విధానం అని ఒక ప్రక్క చెబుతూనే Collective farming పెట్టడానికి ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. భుజబల పట్టణంలో, తోకలపల్లిలో పెట్టిన సంఘాలే కాకుండా ఈ సంవత్సరంలో యింకా 30 సంఘాలు పెట్టబోతున్నాం అని చెప్పినారు. ఈ 30 సంఘాలు కూడ ప్రభుత్వ భూములలోనే పెట్టబోతున్నాము అని చెపుతున్నారు.

ఇంతకు ముందు శ్రీ నంబూరు శ్రీనివాసరావుగారు కొల్లేరు భూముల గూర్చి మాట్లాడి వుంటారు. ముఖ్య మంత్రిగారికనే చెపేవి విషయాలు దృష్టిలోకి తీసుకొన వలసినదిగా కోరుతున్నాను. సహకార వ్యవసాయ విధానము ఆచరణలో ఏ విధముగా జరుగుతున్నదో నేను మనవిజేయ దలచుకున్నాను. సమిష్టి వ్యవసాయ సంఘాలు ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తున్నా మంటున్నారు. ఇందుకు కూలీలుగా వుండి, సాగుచేసు కుంటూ రైతుగా బ్రతుకుదామని ఆశలు పెంచుకుంటున్న అనేకమంది తొలగింప బడుతున్నారు. అంతకంటే వారికి మరేమీ సహాయం జరగడం లేదు. ప్రణాళికలు వేస్తున్నామంటున్నారు. అవి భస్మాసురునివలె తయారైనవి తప్ప అంతకు మించి ఏమీ కాదు, వారికి వున్న కాస్త హక్కులు ఊడిపోతున్నాయి.

అధ్యక్షా! నేను యింక ముఖ్యమైన రెండు విషయాలు మనవిజేసి నా ఉపన్యాసము ముగిస్తాను. అందులో విద్యుచ్ఛక్తి ఒకటి. విద్యుచ్ఛక్తి పారిశ్రామిక వృద్ధికి దోహదకారి అనే విషయం నేను ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరంలేదు. అంతేగాక, వ్యవసాయాభివృద్ధికి కూడ విద్యుచ్ఛక్తి ఎంతో అవసరం. ఇంత ముఖ్యమైన దానికి ఈ సంవత్సరం ఎంత కేటాయింపు జరిగిందో పరిశీలించండి. ఈ సంవత్సరం అసలు క్రొత్తగా తీసుకోబోయే పనులేమి లేవు. ఎందుకా విధంగా జరిగింది? తృతీయ పంచవర్ష ప్రణాళిక అంటున్నారు—అందుకు మున్నూట అయిదు కోట్లు కేటాయించాము అంటున్నారు. దానికి విద్యుచ్ఛక్తి అడిగితే "లేదు" అంటున్నారు. ఎందువలన మన పరిస్థితి ఎప్పటికీ యీ విధంగానే వుంటున్నదీ? కేంద్రంతో దెబ్బలాడి అయినా ఫారిన్ ఎయిడ్ తీసుకు రావడానికి వీలు లేదా? మద్రాసు రాష్ట్రానికి అరవైకోట్లు ఎలా లభించింది? అంతేకాదు, రెండవ పంచవర్ష ప్రణాళికలో కెనడా నుండి లభించిన సహాయంలో పన్నెండు కోట్ల రూపాయిలు కేంద్రం మద్రాసు రాష్ట్రానికి యిచ్చింది. ఆ విధంగా మన రాష్ట్ర ప్రభుత్వం ఎందువలన చేయలేక పోతున్నదని నేను అడుగుతున్నాను. అంతేకాదు, మద్రాసుప్రభుత్వం ఉచితకే నిర్బంధ విద్యావిధానాన్ని అమలుజరువడమేగాక కేంద్రంపై వత్తిడి తీసుకువచ్చి, బిడ్డలకు కావలసిన ఆహార పదార్థాలను సరఫరా చేయించుకుంటున్నది. మరి ఇక్కడ పరిస్థితి ఎలా వుంది? నిర్బంధ ప్రాథమిక విద్యా విధానాన్ని అమలు జరుపుతున్నాం అంటున్నారు, అరవై మందిని ఒక క్లాసులో వేసి తీసుకువచ్చి ఒక టీచర్‌కు అప్పజెప్పుతున్నారు. వారికి సరియైన తిండి సౌకర్యం కూడ కల్పించలేక పోతున్నారు. ఈనాడు ఆంధ్ర ప్రభుత్వానికి ప్రజలు కోర్కెలు తీర్చే సామర్థ్యం లేదని చెప్పవలసి వుంది. అంతేకాదు, తనకు రావలసిన దాని కొరకైనా కేంద్ర ప్రభుత్వంతో పోరాడి తెచ్చుకునే సామర్థ్యం కూడ లేదని చెప్పవలసి వుంది. థర్డ్ ఫైనాన్స్ కమిషన్ ఏర్పాటైంది. దానికి సంబంధించి డబ్బు ఎక్కువగా రాబట్టుకొనవలసి వుంది. ఇతర రాష్ట్రాలతో సరి సమానమైన పారిశ్రామికాభివృద్ధి మన రాష్ట్రములో సాధించుకొనుటకు యింకా ఎక్కువ డబ్బు మనం కేంద్రం నుండి రాబట్టుకొనవలసి వున్నది. పారిశ్రామికాభివృద్ధికి విద్యుచ్ఛక్తి ముఖ్యమైన విషయమనే గమనించవలసిందిగా కోరుతున్నాను.

ఇంకొక ముఖ్యమైన విషయం చిత్తూరు కాలేజికి సంబంధించినది. ప్రభుత్వం అక్కడొక కాలేజీ ప్రారంభించ వలయుననుకొన్నది. అందుకు ప్రభుత్వమును అభినందించ వలసియున్నది. అందుకు లక్ష రూపాయలు కావలసియుంటుందన్నారు. రైతులు అప్పుజేసి కాలేజీ కొరకు లక్ష రూపాయిలు యిచ్చారు. తరువాత, ఒక స్పెషల్ ఆఫీసర్‌ను అపాయింట్ చేశారు. ఆయన బిల్డింగ్స్ హాండోవర్ చేసుకున్నారు. కళాశాల ప్రారంభించనున్నట్లు పత్రికలలో వచ్చింది. అది చూసి, యితర కాలేజీలలో సీట్లు వచ్చినను విద్యార్థులు కూడ యీ కాలేజీలో చేరడం కొరకు వాటిని వదులుకున్నారు.

ఇంత జరిగిన తరూవాత, యూనివర్సిటీ ఆక్టులో ఒక సంవత్సరము ముందుగా అప్లికేషన్ పెట్టుకుంటే తప్ప ఎక్కడా కాలేజీ ఏర్పాటు చేయడానికి వీలులేదని అంటున్నారు. చిన్న చిన్న బిల్సుకు సంబంధించి, అప్రధానమైన విషయాలకు సంబంధించి కూడ ఆర్డినెన్సులు ఊరకే టకటకా జారీ చేస్తుంటారు గదా, దీనికి కూడ ఆ విధంగా ఎందుకు చేయకూడదని నేను అడుగుతున్నాను. అవసరమైన ఆక్టును సవరించవచ్చును గదా. దానికి సంబంధించిన పేపర్సు ప్రస్తుత ఛాన్సిలర్ వద్దకు పోయిన వనుకుంటాను. ఈ విషయంలో ప్రభుత్వం శ్రద్ధ తీసుకుని, శాసనమునకు సంబంధించి యిబ్బందులుంటే వాటిని సవరించి, అక్కడ తప్పక కళాశాల ఏర్పాటు చేయడానికి ప్రయత్నించవలసిందిగా కోరుతూ యింతటితో విరమిస్తున్నాను.

## (Sri P. Sathyanarayana in the Chair)

*శ్రీ యస్. నారాయణప్ప : (గుత్తి-జనరల్) అధ్యక్షా! గవర్నరు యిచ్చిన ఉపన్యాసమును బలపరుస్తూ నేను కొన్ని విషయాలు యీ సందర్భములో ముచ్చటించదలచాను. గవర్నరుగారు తమ ఉపన్యాసములో మనం అన్ని రంగములలో—విద్య, వ్యవసాయం, సాంఘిక సంక్షేమం, వెనుకబడిన జాతుల అభివృద్ధి మొదలగు వాటిలో సాధించిన అభివృద్ధిని సమీక్ష చేసినారు. ద్వితీయ పంచవర్ష ప్రణాళిక ముగిసినది. తృతీయ పంచవర్ష ప్రణాళికలో మనం ప్రవేశించాము. ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో తలపెట్టిన కార్యక్రమాలను స్థూలంగా సమీక్షిస్తూ మనం అనుకున్న దానికంటె ఎక్కువే సాధించామని ఆయన సెలవిచ్చారు. అది సత్యదూరమైన విషయం కాదు. వ్యవసాయ రంగములో మనం చాలా అభివృద్ధి సాధించామని అనుకుంటున్నాము. అయితే మనం యీ సందర్భములో ఒక విషయం ముఖ్యంగా గమనించవలసి యున్నది. ఈ నాడు పంటలకు అనేక రోగాలు వస్తున్నవి. ఉదాహరణకు రాయలసీమ ప్రాంతములో వేరుసెనగ, పత్తి పంటలు ముఖ్యమైనవి. నాలుగు సంవత్సరాలుగా అక్కడ వేరుసెనగ విత్తనం వేసిన తరువాత, మొలకచ్చి పూతపట్టి, కాయ కాసేసరికి అగ్గిపురుగు, గొంగళీపురుగు పట్టి పంటను నాశనం చేస్తున్నవి. ఒక ప్రక్క వర్షాభావంచేత కొంత పంట పోవడం, రోగాల వలన కొంత పంట పోవడం జరుగుతున్నది. ఈ విషయమును దృష్టిలో పెట్టుకొని అక్కడ వ్యవసాయ కూలీలకు పనిపాటలు కల్పించడం కొరకు రోడ్డు మరమ్మతు మొదలగునవి ప్రభుత్వం ప్రారంభించినది. విత్తనాలు సప్లయి చేయడం జరుగుతున్నది. ఎరువులు సప్లయ్ చేయడం జరుగుతున్నది, కాని, రైతుకు తను పండించే పంటలో సగం పంటకూడ చేతికి రాకపోవడం జరుగుతున్నది. ఈ పంటల శాశ్వత రోగ నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకొనవలసిన అవసరమున్నదని మరొకసారి మనవి చేస్తున్నాను. అయితే ఇందుకు యిప్పుడు తలపెట్టిన చర్యలు సక్రమంగా నిర్వర్తింపబడడం లేదని కూడ చెప్పడానికి బాధాకరంగా వుందని మనవి

జేస్తున్నాను. ప్రభుత్వం యీ విషయమును గుర్తించి, యీ రోగములను నివారణకు తగు చర్యలు వెనువెంటనే తీసుకున్నట్లయితే రాయలసీమ ప్రాంతములోనే గాక, మెట్ట పైర్లు పండించే ప్రాంతములన్నింటిలో అధిక పంటలకు అవకాశ మేర్పడుతుంది, లేక పోతే అక్కడి రైతాంగానికి ముక్తి అంటూ వుండదని మీ ద్వారా ప్రభుత్వానికి మనవి జేస్తున్నాను.

విద్యా రంగములో మనమెంతో ముందుకు పోయినామని గవర్నరుగారు ప్రశంసించారు. దానికి మనం ఒప్పుకోవలసిందే. మన ప్రభుత్వం రాష్ట్రంలో 6-11 సంవత్సరాల వయస్సుగల వారికి సంబంధించి నిర్బంధ ప్రాథమిక విద్యా విధానాన్ని అమలు జరుపుతున్నది. ఇది సంతోషించదగిన విషయం. అంతటితో ప్రభుత్వం ఊరు కొనకుండ, వీలైనచోట్లను బాలి బాలికలకు మధ్యాహ్న భోజన సదుపాయం కల్పించినట్లయితే బాగుంటుంది, అటువంటి సదుపాయములు చేయకపోయినట్లయితే ఈ పథకం జయప్రదం కావడం కష్టం. అంతేగాక, యీ పథకమును అమలు జరుపుటకు ఎంతోమంది ఉపాధ్యాయులు కావలసియుంటారనే విషయం ప్రభుత్వం కూడ అంగీకరించింది. గవర్నరుగారు తమ ప్రసంగములో తెలియజేసినారు కూడ. ఈ నాడు ఉపాధ్యాయులెంతో మంది కావాలి. అందుకు ట్రెయినింగ్ స్కూల్సు సంఖ్య పెంచుకోవలసిన అవసరము ఎంతో వుంది. మనకు చాలినన్ని ట్రయినింగ్ స్కూల్సు లేవు. కర్నూలులో బి. ఇడి. ట్రెయినింగ్ కాలేజీ వుంది, రాజమండ్రిలో ఒకటి వుంది.

మనం నిర్బంధ ప్రాథమిక విద్యను జయప్రదంగా అమలు చేయాలంటే ట్రైనింగు పొందిన ఉపాధ్యాయులు చాలా అవసరం. సెకండరీ గ్రేడు, హయ్యరు గ్రేడు ట్రయినింగ్ ఇన్‌స్టిట్యూషన్లను ఎక్కువ చేయాలి. పాఠశాలలలో పిల్లలుండి ఉపాధ్యాయులు లేకపోయినా లాభం లేదు; ఉపాధ్యాయులున్నా ట్రైనింగు అయిన ఉపాధ్యాయులు లేకపోతే లాభం లేదు. అందువల్ల ట్రయినింగు ఇన్‌స్టిట్యూషనుల సంఖ్యను పెంచి యీ కొరతను తీర్చవలసినదని మనవి చేస్తున్నాను.

స్త్రీ సంక్షేమం కోసం శిశు సంక్షేమం కోసం ప్రభుత్వం చేసే కార్యక్రమాలు మెరుగుగానే ఉన్నాయి. ఇంకా ఎంతో చేయవలసినది వున్నదని ఒప్పుకోక తప్పదు. రాయలసీమలో తుంగభద్ర ఎగువ కాలవ చాలా ముఖ్యమైనది. నాగార్జునసాగర్ డామ్‌కు మూడవ ప్రణాళికలో కావలసినంత ధనాన్ని కేటాయించినా అది సంపూర్ణమైన ఫలితాన్నిచ్చే అవకాశాలు లేవని లెక్కలనుబట్టి తెలుస్తోంది. ఎగువ కాలవ ప్రారంభం అయినది కాని అది పూర్తయి దానిక్రింద రాదగిన ఆయకట్టు వ్యవసాయంలోనికి వచ్చి రైతాంగానికి సంతృప్తి కలుగచేస్తుందని ఆశించడానికి అవకాశాలు లేవు. ఎగువకాలవ పని చాల కొద్దిగా జరుగుతోంది. కరువు కాటకాలకు గురైన ఆ ప్రాంతాన్ని తిరిగి సస్య

శ్యామలం చేయాలంటే ప్రభుత్వం ఉధృతంగా తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. మూడవ ప్రణాళికలో దానికి 7 కోట్లు చాలదు. ఇంకా ఎక్కువ మొత్తాన్ని కేటాయించాలి. కార్యక్రమం రెండవ దశలోనే బలివిందల జమ్మలమడక ప్రాంతాలకు ఆ కాలవ వచ్చే ప్రయత్నం చేయాలి. ప్లానింగ్ కమిషనుతో పోట్లాడి అయినా పట్టుదలతో ఈ కార్యక్రమాన్ని జరిపించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఇక విద్యా విషయం వున్నది. పల్లెప్రాంతాల నుంచి అనేకమంది జిల్లాపరిషత్తులకు, ప్రభుత్వానికి అనేక దరఖాస్తులు పెట్టారు. ఇదుగో 5 ఎకరాలిస్తున్నాము, 5 వేల రూపాయలు యిస్తున్నాము. మధ్యాహ్న భోజన వసతికూడ ఉన్నది. ఒక మాధ్యమిక పాఠశాలకు మంజూరు యివ్వవలెను అని పిల్లల తల్లిదండ్రులు దరఖాస్తులు పెట్టారు. అనంతపురం జిల్లాలోని గడికల్లు. గోవిందవాడ, చేజాల, నింబగల్లు, గడిసెపల్లి మున్నగు ప్రాంతాలనుంచి రైతులు ముందుకువచ్చి వారి పిల్లలకు చదివించుకోడానికి ఏర్పాట్లు చేసుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వాన్ని కోరినారు. డబ్బు, స్థలం, బిల్డింగు యిచ్చినా కూడ ప్రభుత్వం నిరాకరించింది. వారి కోర్కెను మన్నించలేదు. డైరెక్టరు ఆఫ్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షను నుంచి వచ్చిన ఉత్తరాలలో అన్ని క్లాసులకు ఒకే తడవ పరీక్షలు జరపాలని వున్నది. ఆ తరువాత పిల్లల తలిదండ్రులు విజ్ఞాపనలు పంపించుకోవడం జరిగిన తరువాత యింకొక తేదీన పరీక్షలు పెట్టమన్నారు. అంతవరకు తలిదండ్రులు పాఠశాల వస్తుందని ఆశించారు. పిల్లలను వేరే పాఠశాలలకు పంపించలేదు. రెండవ పరీక్షకు కూడ వెళ్ళే అవకాశం లేక యింటివద్దనే వున్నారు. అనంతపురం చాలా వెనుకబడిన జిల్లా. హరిజనులు, వెనుకబడ్డవారు అక్కడ వున్నారు. అక్కడి ప్రజలు డబ్బు మున్నగునవి యిస్తామని చేసిన వాగ్దానాలను నెరవేర్చడానికి సిద్ధంగా వున్నారు. అందువల్ల గడికల్లు, చేజాల, గోవిందవాడ ఈ మూడు చోట్ల పాఠశాలలు ఏర్పాటు చేయించాలని విద్యా మంత్రిగారికి, ముఖ్య మంత్రిగారికి మనవి చేస్తున్నాను. ఇంతటితో విరమిస్తున్నాను.

* శ్రీ జె. ఆనందరావు : అధ్యక్షా, నిన్నటినుంచి గవర్నరుగారి ప్రసంగంపై చర్చ జరుగుతోంది. వారు అందులో నదీ జలాల సమస్య గురించిగాని, పోచంపాడు ప్రాజెక్టును గురించి గాని అంత ప్రాధాన్యత యివ్వలేదు. ఈవిషయంలో ప్రభుత్వం అనుసరించే వైఖరిని అందరూ బలపరుస్తున్నారు. అందులో ఏమీ సందేహం లేదు, అయినా, యిందులో ప్రభుత్వం నడిచే నడక తాబేలు నడక అని చెప్పక తప్పదు. మనం 1951 ఒప్పందాన్ని అనుసరించి నీరు వస్తుంది. ఎలాంటి చిక్కులు వుండవని ఆశించాము. నా నియోజకవర్గం కరీంనగర్ జిల్లాలోని మెట్టుపల్లి. ఆర్థికంగాను, వైజ్ఞానికంగానుకూడ అభివృద్ధి చెందడానికి, వ్యవసాయానికి యీ ప్రాజెక్టు చాలా అవసరం. కరీంనగర్ జిల్లాలో 3 లక్షల ఎకరాలకు పైగా వ్యవసాయం వస్తుంది. అక్కడి ప్రజలు అనేక ఆశలు పెట్టుకున్నారు. బిల్డింగ్సు, రోడ్సు కట్టాము; ప్రాజెక్టు తప్పక వస్తుందని ఆశలు పెట్టుకున్నారు, ఇది వచ్చినట్టయితే మా జిల్లాలో నా నియోజకవర్గం మొట్టమొదట

లాభపడుతుంది. 3,4 సంవత్సరాలనుండి ప్రభుత్వం ధోరణి చూస్తే అలక్ష్యం చేసినట్లు కనబడుతోంది.

3 సంవత్సరాల క్రిందట జె. వి. నరసింగరావుగారు ఇరిగేషను మంత్రిగా వున్నప్పుడు కరీంనగర్ జిల్లాలో ఒక ఇరిగేషను కాన్ఫరెన్సు ఏర్పాటు చేశారు. అందులో అధికారులు, అనధికారులు సమావేశమైనారు. ఆ సందర్భంలో పోచంపాడు ప్రాజెక్టు తప్పకుండా వస్తుందని మంత్రిగారు వాగ్దానం చేశారు. ఇది బహిరంగ రహస్యం. 100, 200 మంది ముఖ్యులువున్న సమావేశంలో మైసూరు, మహారాష్ట్రల వారు ఎలాంటి యిబ్బందులు పెట్టకుండా సంప్రదింపులు చేస్తున్నాము. వస్తుంది అని చెప్పారు. అందరం కలిసి ఒక తీర్మానం ఏకగ్రీవంగా pass చేస్తాము, దాని బలంతో మీరు పోట్లాడవచ్చునని అప్పుడు మేము చెప్పితే మంత్రిగారు అవసరం లేదని ఒప్పుకో లేదు. మేము ప్రయత్నం చేస్తున్నాం, అదే వస్తుంది. తీర్మానం అక్కరలేదని దాట వేశారు. ఎన్. శ్రీనివాసరావుగారు మాట్లాడుతూ " అంతా వారి నెత్తిమీదనే వున్నట్లు కమ్యూనిస్టులు మాట్లాడతారు; కాని మేమే అంతా చేస్తున్నాం" అన్నారు. కేవలం వారిపైననే విడిస్తే ఏ విధంగా అలక్ష్యం జరిగిందో తెలియచేస్తున్నాను. మంత్రిగారు హామీ యిచ్చినా ఆ పని జరుగలేదు.

అంతర్ రాష్ట్ర ఇరిగేషను మంత్రుల సమావేశం జరిగింది. మనకు అల్లూరి సత్యనారాయణరాజుగారు ఇరిగేషను మంత్రిగా వచ్చారు. కొంత వివాదం జరిగింది. ఆ వివాదంలో మన ఇరిగేషను మంత్రిగారు గట్టిగా ఎదుర్కొన్నారు. కమిషను ఏర్పాటు చేస్తాము, inspection చేస్తాము అంటే ఎదుర్కొని పనికిరాదని చెప్పారు. బాగా ఎదిరించారు. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం వారు మనలను ఆలోచించకుండానే మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాల ఒత్తిడికి లొంగారో, లేక సామరస్యం ఉన్నదనుకొన్నారో తెలియదు కాని కమిషను వేశారు. ఆ కమిషనుకు ఒప్పుకోనే ఒప్పుకోము అనుకున్నాము. 1951 ఒప్పందాన్ని తిరగ తోడడం న్యాయం కాదని మంత్రిగారు వాదించారు. కమిషన్ రానే వచ్చింది. దానితో సహకరించమని ఎదిరిస్తూనే పోతున్నాము. కాని కమిషను వచ్చింది. దానిపని అది చేసుకుపోతోంది. కేంద్రప్రభుత్వం కొన్ని హామీలు యిచ్చింది. వాటి దృష్ట్యా 1951 ఒప్పందాన్ని తిరగతోడే అవకాశం లేదు. కేవలం ఎక్కువ నీరు లభ్యమైతేనే యిచ్చే విషయం ఆలోచనకు వస్తుంది. దీనిని మాత్రం తిరగ తోడరనే భరోసా పెట్టుకొని తాబేలు నడక నడుస్తూ పోతున్నాము. కమిషను చేసే పనులు ప్రతిరోజూ, ప్రతి కలలో వస్తూనే వున్నాయి. మనలో అన్ని పార్టీలవారు కూడ 1951 ఒప్పందాన్ని తిరగ తోడకూడదనే ఉద్దేశంలోనే ఉన్నారు. మొదట సాంకేతిక నిపుణులు ఒక అభిప్రాయానికి వచ్చారు. ఇప్పుడు దానిని తిరగ [illegible] ప్రయత్నం చేస్తున్నారు. ఇది నిర్వివాదాంశము. కాని కేంద్ర ప్రభుత్వం

మనవైపు వున్నది, వారు దీనిని తిరగతోడడానికి అవకాశం యివ్వరని యీ తాజేలు నడక నడుస్తున్నాము.

ఈ విధంగా రోజురోజూ మహారాష్ట్ర, మైసూరు మంత్రులు శాసనసభలో స్టేటుమెంట్సు ఇస్తున్నారు. చూస్తూనే ఉన్నాము. All is well that ends well అంటూ నరసింహారావుగారు అంతా సవ్యంగానే ముగుస్తుందని ఆశిస్తున్నామని అన్నారు. ఆశించడమే కాని ఆ విధంగా జరిగే అవకాశం ఏమీ లేదు. జరుగుతూండే ఘటనలు చూస్తూంటే ఆ విధంగా ఆశించి ప్రయోజనం లేదని తెలుస్తుంది. అందువలన చివరకు ఎటువంటి పరిణామం కలుగుతుందో అనే భయాందోళన తెలంగాణా ప్రజలకు కలుగుతున్నది. ఈ విషయమై ఖచ్చితమైన మాట గవర్నరుగారు చెప్పినట్లు లేదు. మనం ఆశిస్తూవుండి చివరకు విఘ్నం అయిపోతే చావు కబురు చల్లగా చెప్పినట్లు అవుతుంది. పోచంపాడు ప్రాజెక్టు రాకపోతే నష్టపోతామని స్టేటుమెంట్లు యివ్వడమే కాని అందు కొరకు గట్టిగా ప్రయత్నం చేయడం లేదని చెప్పగలను. రీజినియల్ కమిటీలో తీర్మానం పాసుచేసి అన్ని పార్టీలవారు కలిసి ఆందోళన చేద్దామనే అభిప్రాయం వచ్చింది. కాని ఆ రకంగా అన్ని పార్టీలవారు కలిసి ప్రజలలో చైతన్యం తీసుకువద్దామంటే కాంగ్రెసు వారు అందుకు సహకరించడం లేదు. కాంగ్రెసు సంస్థ తరఫున అందరికి ఆదేశాలు వచ్చినవి. కాంగ్రెసు వారు ఇటువంటి వాటిలో చేరకూడదని ఖచ్చితమైన ఆదేశాలు వచ్చాయి. ఈ రకంగా ఆందోళన చేస్తే ఏమైనా జరిగితే ఇతర పార్టీలవారికి ఆ ప్రతిష్ఠ ఎక్కడపోతుందో ప్రజలు ఎక్కడ చైతన్యవంతులు అవుతారో అనే తహ తహ తప్ప ప్రాజెక్టు రావాలనే ప్రయత్నం కనిపించడం లేదు. ప్రజాపార్టీ వారు, కమ్యూనిస్టువారు, స్వతంత్రులు, వావిలాల గోపాలకృష్ణయ్యగారి వంటి సద్భావం గలవారు - అందరు కలిసి ఆందోళన చేద్దామన్నపుడు కాంగ్రెసువారు మాత్రం పోకూడదని అనడంలో అర్థం ఏమిటో ఆలోచించాలి. నందికొండ ప్రాజెక్టు కూడా సమష్టి కృషి వల్లనే సాధించుకున్నామనేది ఎవరికీ తెలియని విషయం కాదు. ఆనాటి చరిత్రనుచూస్తే, సంజీవరెడ్డిగారు అవునా, కాదా అనే సందేహంలోనే వుంటె అన్ని పార్టీలవారు కలిసి సాధించారని తెలుస్తుంది. అయిదారు మాసాల క్రితమే సమిష్టి ప్రయత్నం చేద్దామని అంటే, కాంగ్రెసు అధినేతగా ఉన్న సంజీవరెడ్డిగారు ఈ విషయాన్ని సుప్రీం కోర్టుకు పంపుదాము అన్నారు. కాని ప్రతి జిల్లాలోనూ పర్యటన చేసేటపుడు గత్యంతరం లేని సమయం వచ్చింది కదా అనుకుని 1951 ఒప్పందాన్ని తిరుగు తోడడానికి అవకాశం లేదని మంజూరైన పోచంపాడుప్రాజెక్టును తప్పకుండా నిర్మాణంచేయాలని బాహాటంగా ఉపన్యాసాలు దంచడం ప్రారంభించారు. ఆ మాటకు ఈ మాట కలవడం లేదు. మేమూ వర్కింగ్ కమిటీలో వున్నవాళ్ళమే, కాంగ్రెసు అలా ఏమీ నిర్ణయించలేదని మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాలు అంటున్నాయి. అంతా గందరగోళంగా ఉంది. ఎన్నికలు వస్తున్నాయి కాబట్టి ప్రజలకు అనుకూలంగా మాట్లాడాలని సంజీవరెడ్డిగారు మాట్లాడి

సట్టున్నది. అన్ని పార్టీలవారు కలిసి ఈ విషయమై ఆందోళన తీసుకురావటానికి అభ్యంతరం ఏమిటి? అఖిల పక్ష సమావేశానికి వారిని ఆహ్వానించినా రావడం లేదు. వెనుకబడ్డ తెలంగాణా అభివృద్ధికి పాటుబడాలనే అభిప్రాయమే లేదనిపిస్తుంది. Time లేదు కాబట్టి ఇంతటితో ముగిస్తూ మరొక అవకాశం ఇస్తారని ఆశిస్తున్నాను.

: టెంపరరీ చైర్మన్ సభను ఇంతటితో వాయిదా వేస్తున్నాను. రేపు ఉదయం 8–30 కు తిరిగి కలుసుకుందాము.

(The House then adjourned till Half Past Eight of the clock on Thursday 27th July 1961.)